విమానానికి ప్రమాదమా?..
వైరల్ వీడియోతో చర్చ




ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సంపుటి:01 సంచిక:31 ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు ఆదివారం 27 సెప్టెంబర్ , 2026 పేజీలు:12 వెల:10రూ/-

# 11 రాష్ట్రాల్లో హై అలర్ట్!



న్యూఢిల్లీ: దేశంలోని పలు ప్రాంతాల్లో వాతావరణం మరోసారి మారుతోంది. పలు రాష్ట్రా ల్లో వర్షాలు మరోసారి తీవ్రరూపం దాల్చనున్నాయి దక్షిణ ఛత్తీస్‌గఢ్, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ ఒడిశా అంతర్భాగంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో దేశంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ ) హెచ్చరిక జారీ చేసింది. సెప్టెంబర్ 26న ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ సహా 11 రాష్ట్రాల్లో(భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉండగా.. కొన్ని ప్రాంతాల్లో గంటకు 50--80 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కూడా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించిందిచరిత్ర పుస్తకాలు చదవండివాతావరణ శాఖ ప్రకారం, దక్షిణ ఛత్తీస్‌గఢ్‌లోని లోతట్టు ప్రాంతాలు, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ ఒడిశాలో అల్పపీడనం నెలకొని, ఉత్తర-వాయువ్య దిశగా కదులుతోంది. ఇది రాబోయే 12 గంటల పాటు తన అల్పపీడన తీవ్రతను కొనసాగించే అవకాశం ఉంది, ఆ తర్వాత బలహీనపడి అల్పపీడన ప్రాంతంగా మారుతుందని అంచనా. ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, బీహార్, జార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, సిక్కిం, హర్యానా, ఢిల్లీలలో తేలికపాటి నుండి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండి అంచనా వేసింది. ఇదిలా ఉండగా, భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా లోతట్టు ప్రాంతాలలో వరదలు సంభవించే అవకాశం ఉందని వాతావరణ శాఖహెచ్చరించింది. కొండ ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని హెచ్చరికలు ఉన్నాయి.ఈరోజు ఢిల్లీలో వాతావరణం ఎలా ఉంటుంది?వాతావరణ శాఖ ప్రకారం, ఈరోజు, సెప్టెంబర్ వివరాలు2లో..

గాంధీ పరివార్' కోసమే కాంగ్రెస్.

# రేవంత్‌పై బీజేపీ విమర్శలు

రేవంత్ వ్యాఖ్యలపై బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ విమర్శలు
కాంగ్రెస్ లక్ష్యం గాంధీ కుటుంబాన్ని అధికారంలోకి తేవడమేనని ఆరోపణ
రేవంత్ వ్యాఖ్యల వీడియోను 'ఎక్స్'లో పంచుకున్న భండారీ
ఎమర్జెన్సీ, 1984 అల్లర్ల వంటి అంశాల ప్రస్తావన
నిలంబూర్‌లో బెస్ట్ పబ్లిక్
సర్వెంట్ అవార్డు అందుకుంటూ రేవంత్ వ్యాఖ్యలు



**హైదరాబాద్** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన 'గాంధీ పరివార్-సంఘ్ పరివార్' వ్యాఖ్యలు రాజకీయంగా చర్చకు దారితీశాయి. కేరళలోని నిలంబూర్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రేవంత్ మాట్లా డుతూ.. దేశ భవిష్యత్తు కోసం జరుగుతున్న రాజకీయ పోరు ఈ రెండు పరివార్ల మధ్యేనని అన్నారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ స్పందించారు.రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోను భండారీ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పంచుకున్నారు. రేవంత్ 'గాంధీ పరివార్' కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు.

**'కాంగ్రెస్ లక్ష్యం అదే' అంటూ ఆరోపణ**

రేవంత్ వ్యాఖ్యలు కాంగ్రెస్ రాజకీయ లక్ష్యాన్ని బయటపెట్టాయని భండారీ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రధాన ఉద్దేశం గాంధీ కుటుంబాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురావడమేనని వివరాలు2లో..

# భజన్ క్లబ్బింగ్'.. అసలేంటీ కొత్త కాన్సెప్ట్?



భజనలకు ఆధునిక కచేరీ తరహా రూపమే 'భజన్ క్లబ్బింగ్'
లైవ్ మ్యూజిక్, బీట్‌లు, చప్పట్లతో కార్యక్రమం
ప్రేక్షకులు కూడా భజనల్లో భాగస్వాములయ్యే ఛాన్స్
యువతలో కొత్త ఆసక్తిని పెంచుతున్న ఈ విధానం
ఆధ్యాత్మికత, ఆధునిక సంగీతాన్ని కలిపే ప్రయత్నం

**దిల్లీ:** సాధారణంగా భజన అంటే ఓ చోట చేరి భక్తి పాటలు పాడటం.. తాళాలు వేయడం.. భక్తిలో మునిగిపోవడం. కానీ ఇప్పుడు ఇదే భజనలకు కాస్త కొత్త రూపం వచ్చింది. పాటలు అవే.. భక్తి భావం అదే.. అయితే ప్రదర్శించే విధానం మాత్రం కాస్త మోడ్రన్‌గా మారింది. 'భజన్ క్లబ్బింగ్' పేరుతో యువతను ఆకట్టుకుంటున్న ఈ ట్రెండ్ ఇప్పుడు మరోసారి చర్చలోకి వివరాలు2లో..

# కల్తీ మద్యం కాటుకు 19 మంది బలి



**నాగాలాండ్ :** నాగాలాండ్‌లో కల్తీ మద్యం అనుమానిత ఘటనలు కలకలం రేపుతున్నాయి. రెండు రోజుల్లో మద్యం సేవించిన తర్వాత 19 మంది మృతి చెందారు. మొకోక్‌చుంగ్ జిల్లాలో 8 మంది, ట్యూన్‌సాంగ్ జిల్లాలో 11 మంది మరణించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేసేందుకు అదనపు ఎస్పీ ఐ.బంగ్‌లాంగ్ చాంగ్ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. అనుమానిత కల్తీ మద్యం ఎక్కడి నుంచి వచ్చింది ? దాని సరఫరా వెనుక ఎవరున్నారు ? అనే కోణాల్లో సిట్ దర్యాప్తు చేపట్టింది. మద్యం నమూనాలను ఫోరెన్సిక్ పరీక్షల కోసం అధికారులు గువాహటికి పంపించారు. మరణాలకు అసలు కారణం ఏంటో పరీక్షల తర్వాత స్పష్టమవుతుందని పోలీసులు తెలిపారు. కొన్ని ఆధారాలు లభించాయని, అయితే దర్యాప్తు ప్రారంభ దశలో ఉండటంతో వివరాలు వెల్లడించలేమని సీనియర్ ఎస్పీ వెసుప్రా కెజో అన్నారు. మరణాల నేపథ్యంలో .... పోలీసులు పలు ప్రాంతాల్లో తనిఖీలు చేసి 19 మందిని అరెస్టు చేశారు. దాదాపు 3 వేల మద్యం బాటిళ్లను సీజ్ చేశారు. గుర్తుతెలియని, లేబుల్ లేని లేదా అనుమానిత అక్రమ మద్యాన్ని తాగవద్దని ప్రజలను పోలీసులు హెచ్చరించారు. మద్యం తాగిన తర్వాత తల తిరగడం, చూపు మసకబారడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలని సూచించారు. నాగాలాండ్‌లో 1990 నుంచి మద్య నిషేధ చట్టం అమల్లో ఉంది

పిక్సెల్స్ నుంచి పైపుల వరకు..

# చంద్రబాబు లక్ష్యం ఇదే

ది ప్రింట్ వ్యవస్థాపకుడు
శేఖర్ గుప్తా పోస్టుపై స్పందించిన చంద్రబాబు
పిక్సెల్స్ నుంచి పైపుల వైపు
తన పాలన పయనం సాగిందన్న సీఎం
అభివృద్ధి ఫలాలు సామాన్యుడికి
చేరాలన్నదే తన నమ్మకమని వెల్లడి
సమస్యల పరిష్కారం, జీవనోపాధి
కల్పనే ప్రధాన ఉద్దేశమని స్పష్టీకరణ
దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న చివరి ఆయకట్టు
రైతులకు నీరందించడమే లక్ష్యం



విజయ్‌పై స్టాలిన్ ఫైర్.. '

# నటన ఇంకా ఆపలేదు'

సీఎం విజయ్‌పై మాజీ సీఎం స్టాలిన్ తీవ్ర విమర్శలు
ప్రజల ముందు విజయ్ నటన ఇంకా కొనసాగుతోందని ఎద్దేవా
డీఎంకే పథకాలకే పేర్లు మార్చి అమలు చేస్తున్నారని ఆరోపణ
సీఎం పదవికి తగిన హుందాతనం చూపాలని హితవు



**తమిళనాడు:** ముఖ్యమంత్రి, టీవీకే అధినేత విజయ్‌పై మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కే. స్టాలిన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సినిమాలకు స్వస్తి పలికినప్పటికీ, ప్రజల ముందు విజయ్ ఇంకా నటిస్తూనే ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఈ మేరకు శనివారం 'ఎక్స్' వేదికగా ఆయన ఒక పోస్ట్ చేశారమధురాంతకం అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారంలో విజయ్ నటనను తాను ప్రత్యక్షంగా చూశానని స్టాలిన్ పేర్కొన్నారు. డీఎంకేను ఒక దుష్టశక్తిగా, టీవీకేను పవిత్ర శక్తిగా విజయ్ అభివర్ణించడం హాస్యాస్పదమని విమర్శించారు. విజయ్ ప్రభుత్వ హయాంలో పరిపాలన పూర్తిగా విఫలమైందని, రాష్ట్రంలో విద్యుత్ కోతలు, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, పాల కొరత, శాంతిభద్రతల క్షీణత వంటి సమస్యలు పెరిగిపోయాయని ఆరోపించారు. గత డీఎంకే ప్రభుత్వ పథకాలకే పేర్లు మార్చి టీవీకే ప్రభుత్వం అమలు చేస్తోందని ఆయన మండిపడ్డారు.జెమ్ గ్రానైట్స్ ఛైర్మన్ ఆర్. వీరమణికి సంబంధించిన పోక్సో కేసులో డీఎంకేపై విజయ్ చేస్తున్న ఆరోపణలు కేవలం నిరాధారమని స్టాలిన్ కొట్టిపారేశారు. ఈ విషయంపై వివరాలు2లో..

# నెక్స్ట్ టార్గెట్‌పై కాంగ్రెస్ ఫోకస్.. ఇదేనా వ్యూహం?



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్‌లో కీలక రాజకీయ కదలికలకు రంగం సిద్ధమవుతోంది. ఈనెల 29న న్యూఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరగనుంది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేఅధ్యక్షతన జరిగే ఈ భేటీలో చీఫ్ ఎలక్షన్ కమిషనం జ్ఞానేశ్ కుమార్‌కు సంబంధించిన అంశం ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. ప్రత్యేకంగా ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన పై కాంగ్రెస్ ఇప్పటికే తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో జ్ఞానేశ్ కుమార్‌పై తదుపరి కార్యాచరణ ఏంటి? పార్లమెంట్‌లో ఆయన తొలగింపును కోరుతూ మరోసారి తీర్మానం దిశగా వెళ్లాలా? అనే అంశాలపై జఔజలో పార్టీ నేతలు చర్చించే అవకాశం ఉంది. ప్రతిపక్షాలు ఇప్పటికే రెండు సభల్లో కోసం తాజా నోటీసు దిశగా కసరత్తు చేస్తున్నట్లు నివేదికలు చెబుతున్నాయి.ఈ సమావేశానికి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ముఖ్య నేతలు హాజరయ్యే అవకాశం ఉంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖు వంటి నేతల పాల్గొనడం ప్రాధాన్యం సంతరించుకోనుంది. అదే సమయంలో ×చీణ×ూ కూటమి పార్టీలతో సమన్వయంపైనా జఔజలో చర్చ జరిగే అవకాశం ఉంది. జ్ఞానేశ్ కుమార్ అంశంపై ప్రతిపక్ష పార్టీలను ఒకే వేదికపైకి తీసుకురావడం, పార్లమెంట్‌లో తదుపరి వ్యూహాన్ని రూపొందించడం వివరాలు2లో..

## కాంగోలో ఆకాశం నుంచి ఒక్కసారిగా కుప్పకూలిన విమానం.. 14 మంది మృతి

కాంగో: డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో ఘోర విమాన ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. కిక్విట్ నుంచి రాజధాని కిన్షాసాకు తిరుగు ప్రయాణమైన విమానం కేంజ్ ప్రాంతంలో ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో విమానంలో ఉన్న 14 మంది ప్రాణాలు కోల్పోయినట్లు కాంగో సైన్యం వెల్లడించింది. ఈ ప్రమాదంలో కాంగో సైనిక న్యాయ వ్యవస్థకు చెందిన ఇద్దరు కీలక అధికారులు కూడా మృతి చెందారు. సైనిక న్యాయస్థానం అధిపతి లెఫ్టినెంట్ జనరల్ ముటోంబో కటలాయి టియెండె, సాయుధ దళాల ఆడిటర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ బకుమి లికులియా మృతుల్లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. కిక్విట్ నుంచి కిన్షాసా వెళ్తున్న సమయంలో విమానంలో సాంకేతిక సమస్య తలెత్తినట్లు ప్రాథమిక సమాచారం. అనంతరం కేంజ్ ప్రాంతంలో విమానం కూలిపోయింది. అయితే ప్రమాదానికి దారితీసిన ఖచ్చితమైన కారణం ఇంకా నిర్ధారణ కాలేదు. ఘటనపై దర్యాప్తు ప్రారంభమైందని కాంగోల సైన్యం తెలిపింది. మరోవైపు ఈ ప్రమాదం జరిగిన సమయంలో తూర్పు కాంగోలో భద్రతా పరిస్థితులు ఉద్రిక్తంగా ఉన్నాయి. పలు సాయుధ తిరుగుబాటు గ్రూపులతో కాంగో సైన్యం పోరాడుతోంది. అందులో రువాండా మద్దతు ఉందని కాంగో ఆరోపిస్తున్న వీ23 గ్రూప్ కూడా ఉంది. ఈ నేపథ్యంలో సైనిక అధికారుల మృతితో ప్రమాదం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

# పిక్సెల్స్ నుంచి పైపుల వరకు.. చంద్రబాబు లక్ష్యం ఇదే

ప్రముఖ ఆంగ్ల మీడియా సంస్థ 'ది ప్రింట్' వ్యవస్థాపకుడు శేఖర్ గుప్తా పెట్టిన ఓ సోషల్ మీడియా పోస్టుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. తన పాలనా విధానం, ప్రాధాన్యతలపై జరుగుతున్న విశ్లేషణపై ఆయన తన అభిప్రాయాలను స్పష్టంగా పంచుకున్నారు. 'పిక్సెల్స్ నుంచి పైపుల వైపు' సాగుతున్న తన ప్రయాణం వెనుక ఉన్న ఉద్దేశాన్ని వివరిస్తూ, అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ చేరాలన్నదే తన స్థిరమైన నమ్మకమని పునరుద్ఘాటించారు'ది ప్రింట్ మీడియాలో వచ్చిన ఒక కథనాన్ని శేఖర్ గుప్తా ప్రస్తావిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. చంద్రబాబు తన 'సీఈఓ-సీఎం' ఇమేజ్‌ను మార్చుకుని, గ్రామీణ ప్రాంతాల్లో టీడీపీకి ఆదరణ పెంచుకునేందుకు 'పిక్సెల్స్' (టెక్నాలజీ) నుంచి 'పైపుల' (సాగునీటి) వైపు ఎలా పయనిస్తున్నారనే విశ్లేషణ ఆ కథనంలో ఉంది. ఈ పోస్టుపై స్పందించిన చంద్రబాబు, తన రాజకీయ ప్రస్థానం వెనుక ఉన్న మూల సిద్ధాంతాన్ని తెలియజేశారుఈ సందర్భంగా చంద్రబాబు స్పందిస్తూ, "నా ప్రజా జీవితం ఒకే ఒక్క నమ్మకం చుట్టూ



ముడిపడి ఉంది. అభివృద్ధి ఫలాలు కచ్చితంగా ప్రజల దైనందిన జీవితాలను మెరుగుపరచాలి. 1990లలో మారుతున్న ఆర్థిక వ్యవస్థకు అనుగుణంగా టెక్నాలజీ పర్యావరణ వ్యవస్థను నిర్మించడం, కొత్త అవకాశాలు సృష్టించడం నా ముందున్న కర్తవ్యం. కానీ, ఈ రోజు నా ప్రాధాన్యత మరింత మౌలికమైనది. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న మన రైతులకు, ముఖ్యంగా చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించడమే నా ముందున్న అతిపెద్ద లక్ష్యం" అని వివరించారు"అది పిక్సెల్స్ అయినా, పైపులైనా.. రెండింటి ఉద్దేశం ఒక్కటే. ప్రజల సమస్యలను పరిష్కరించడం, వారి జీవనోపాధిని బలోపేతం చేయడం, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి కుటుంబానికి మెరుగైన భవిష్యత్తును నిర్మించడం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ప్రయాణాన్ని కథనంలో చక్కగా వివరించినందుకు శేఖర్ గుప్తాకు, 'ది ప్రింట్' మీడియాకు ఆయన ధన్యవాదాలు తెలిపారుగతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు 'హైటెక్ సీఎం'గా, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి పెద్దపీట వేసిన నేతగా గుర్తింపు పొందారు. అయితే, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో వ్యవసాయ రంగం, సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి సారించడం ద్వారా గ్రామీణ ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తన పాలనా ప్రాధాన్యతలు కాలానికి అనుగుణంగా మారతాయే తప్ప, ప్రజలకు సేవ చేయాలనే అసలు లక్ష్యం మాత్రం మారదని చంద్రబాబు తన స్పందన ద్వారా స్పష్టం చేశారు.

# 11 రాష్ట్రాల్లో హై అలర్ట్!

మొదటి పేజీ తరువాయి

26న, రాజధాని ఢిల్లీలో ఆకాశం మేఘావృతమై ఉంటుంది. చాలా చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. మెరుపులు కూడా సంభవించే అవకాశం ఉంది. ఐఎండి ప్రకారం, గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం కూడా ఉంది. సెప్టెంబర్ 27న ఉరుములతో కూడిన వర్ష హెచ్చరిక జారీ చేయబడింది. సెప్టెంబర్ 28న కూడా ఢిల్లీలో వర్షం కొనసాగుతుందిభారీ/అతి భారీ వర్షాల ప్రభావం ఉన్న ప్రధాన రాష్ట్రాలిఉత్తరప్రదేశ్ -- అతి భారీ వర్షాల హెచ్చరికఉత్తరాఖండ్ -- అతి భారీ వర్షాల హెచ్చరికమధ్యప్రదేశ్ -- భారీ వర్షాలుఛత్తీస్‌గఢ్ -- భారీ వర్షాలుబీహార్ -- భారీ వర్షాలుఝార్ఖండ్ -- వర్షాల అవకాశంఒడిశా -- భారీ వర్షాల అవకాశంపశ్చిమ బెంగాల్ -- ముఖ్యంగా సబ్-హిమాలయన్ ప్రాంతాల్లో భారీ వర్షాలుసిక్కిం -- భారీ వర్షాల అవకాశహర్యానా -- భారీ వర్షాలుఢిల్లీ -- భారీ వర్షాల హెచ్చరిక

# భజన్ క్లబ్బింగ్'.. అసలేంటీ కొత్త కాన్సెప్ట్?

మొదటి పేజీ తరువాయి

వచ్చింది. కారణం.. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ అంతటివాడు పాల్గొనడమేఅసలు 'భజన్ క్లబ్బింగ్' అంటే?'భజన్ క్లబ్బింగ్'లో సంప్రదాయ భజనలను కచేరీ తరహాలో ప్రదర్శిస్తారు. భక్తి పాటలకు ఆధునిక సంగీత వాయిద్యాలు, బీట్‌లు, రిథమ్ జోడిస్తారు. గాయకులతో పాటు ప్రేక్షకులూ పాటలు పాడొచ్చు. చప్పట్లు కొడుతూ తాళానికి అనుగుణంగా కదలొచ్చు. కొన్ని కార్యక్రమాల్లో నృత్యం చేస్తూ కూడా భజనల్లో పాల్గొంటారుఅంటే.. సంప్రదాయ భక్తి సంగీతాన్ని నేటి కచేరీ వాతావరణానికి దగ్గరగా తీసుకురావడమే ఈ విధానం. భజనల పవిత్రతను కాపాడుతూనే వాటిని కొత్త తరానికి పరిచయం చేయడం దీని ప్రత్యేకతగా చెప్పొచ్చు.సంప్రదాయ భజనలకు దీనికి తేడా ఏంటసాధారణ భజనల్లో ప్రశాంతంగా కూర్చొని లేదా ఒకే చోట చేరి భక్తి పాటలు పాడటం ఎక్కువగా కనిపిస్తుంది. భజన్ క్లబ్బింగ్‌లో మాత్రం వాతావరణం మరింత ఉత్సాహంగా ఉంటుంది. లైవ్ మ్యూజిక్, ఆధునిక బీట్‌లు, చప్పట్లు, పాటతో పాటు ప్రేక్షకుల భాగస్వామ్యం ఉంటాయి. అందుకే ఇది సాధారణ భజన కార్యక్రమానికి, మ్యూజిక్ కాన్సర్ట్‌కు మధ్య ఉన్న ఓ కొత్త తరహా అనుభూతిలా కనిపిస్తుంది. మోదీ ఎలా పాల్గొన్నారుఢిల్లీలోని దీన్ దయాళ్ ఉపాధ్యాయ పార్క్‌లో శుక్రవారం భజన్ క్లబ్బింగ్ కార్యక్రమం జరిగింది. పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ 110వ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రధాని మోదీ కార్యక్రమానికి హాజరై ప్రేక్షకుల మధ్య కూర్చున్నారు. భజనలు జరుగుతున్న సమయంలో చప్పట్లు కొడుతూ పాల్గొన్నారు. చేతిలో చిన్న వాయిద్యాన్ని (కంజర) వాయిస్తూ కనిపించారు.జనవరిలోనే ప్రస్తావించిన 'భజన్ క్లబ్బింగ్' గురించి మోదీ ఈ ఏడాది జనవరిలో 'మన్ కీ బాత్'లోనూ ప్రస్తావించారు. జెన్-జీ యువత ఈ విధానాన్ని స్వీకరిస్తోందని, ఆధ్యాత్మికతతో ఆధునికత కలిసిన రూపంగా ఇది కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు. భజనల పవిత్రతను కాపాడుతూ కొత్త విధానంలో వాటిని అందిస్తున్నారని చెప్పారు.యువతకు ఎందుకు నచ్చుతోందిభజనలు వినడానికి తప్పనిసరిగా సంప్రదాయ కార్యక్రమానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా.. లైవ్ మ్యూజిక్, రిథమ్, సామూహిక భాగస్వామ్యంతో అనుభవించే అవకాశం ఈ విధానంలో ఉంటుంది. అందుకే సంప్రదాయ భక్తి సంగీతాన్ని ఆధునిక సంగీత వాతావరణంతో కలపాలనుకునే కార్యక్రమంగా 'భజన్ క్లబ్బింగ్' గుర్తింపు పొందుతోంది.

## ఖైరతాబాద్ లో పోటీ చేస్తాం.. నా ఫాంహౌస్ కబ్జా భూమి కాదు: కవిత



ఖైరతాబాద్ :అసెంబ్లీ ఉప ఎన్నిక బరిలో తాము నిలవబోతున్నట్లు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ తరఫున అధికారికంగా అభ్యర్థిని బరిలోకి దింపనున్నట్లు ఆమె ప్రకటించారు. ఇదే సమయంలో ఫిరాయింపు రాజకీయాలపై మండిపడిన ఆమె... ఒక పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచి, వేరే పార్టీలోకి వెళ్లి ఎంపీగా పోటీ చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని దానం నాగేందర్ తీరును పరోక్షంగా తప్పుబట్టారు. ఇక కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటర్ల జాబితా సవరణపై స్పందిస్తూ... కేవలం క్లరికల్ తప్పుల పేరుతో ఓట్లు తొలగిస్తున్నారనే విమర్శలున్నాయని, బీజేపీని ప్రసన్నం చేసుకునేలా ఈ కుట్ర జరుగుతోందన్న చర్చ ప్రజల్లో నడుస్తోందని ఆమె ఆరోపించారు.ఆదిలాబాద్ రిమ్స్‌లో వరుసగా చిన్నారుల ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలు గాడితప్పుతున్నాయని, ప్రభుత్వం వాటిని తక్షణమే చక్కదిద్దాలని డిమాండ్ చేశారు. నిమ్స్, నీలోఫర్ వంటి పెద్ద ఆసుపత్రులలో మంత్రులు స్వయంగా ఫోన్ చేసినా బెడ్లు దొరకని దుస్థితి నెలకొందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 11 రకాల ఆరోగ్య పథకాలకు కనీస బడ్జెట్ కేటాయించలేదని, ఆరోగ్యశ్రీ బకాయిలను కూడా ఇప్పటివరకు విడుదల చేయలేదని దుయ్యబట్టారుప్రభుత్వ ఆసుపత్రులను మంత్రులు పట్టించుకోవడం మానేశారని విమర్శించిన కవిత... జిల్లాల కలెక్టర్లు క్రమం తప్పకుండా హాస్టళ్లు, ప్రభుత్వ ఆసుపత్రులను తనిఖీ చేయాలని సూచించారు. తాము కూడా తెలంగాణ రక్షణ సేన తరఫున ప్రతి జిల్లాలోనూ ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి పరిస్థితులను మదింపు చేస్తామన్నారు. రాష్ట్రంలో ఇన్ని పసిమొగ్గలు రాలిపోతుంటే... తెలంగాణను సింగపూర్, డల్లాస్ చేస్తామని సీఎం, మంత్రులు ఎలా గొప్పలు చెప్పుకుంటారని నిలదీశారు. ఐటీడీఏకు కేంద్రం నుంచి వచ్చిన నిధుల్లో ఏకంగా 70 శాతం నిధులను ఖర్చు చేయకుండా వృథా చేశారని ఆరోపించారు. కోఠి ఆసుపత్రిలో మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తామన్న ప్రతిపాదనను గత బీఆర్ఎస్ హయాంలోనే అడ్డుకున్నారని గుర్తుచేశారుతన ఫామ్‌హౌస్‌పై వస్తున్న ఆరోపణలను కవిత పూర్తిగా ఖండించారు. తనది ఎలాంటి కబ్జా భూమి కాదని, ఇనాం లేదా అసైన్డ్ భూమి అంతకంటే కానేకాదని స్పష్టం చేశారు. తన ఫామ్‌హౌస్ ఎఫ్‌టీఎల్ పరిధిలో కూడా లేదని స్పష్టం చేస్తూ... తన ఆస్తులకు సంబంధించిన ప్రతి వివరమూ ఎన్నికల అఫిడవిట్లోనే స్పష్టంగా పేర్కొన్నట్లు వెల్లడించారు. ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనపై, ఇతర ప్రతిపక్ష నేతలపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుల ఫామ్‌హౌస్‌లకు వెళ్లిన పెద్దలు అప్పట్లో ఎందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె ప్రశ్నించారు.

## విజయ్‌పై స్టాలిన్ ఫైర్.. 'నటన ఇంకా ఆపలేదు'

మొదటి పేజీ తరువాయి

తాను ఇప్పటికే అసెంబ్లీలో స్పష్టమైన వివరణ ఇచ్చానని గుర్తుచేశారు. దర్యాప్తు దశలో ఉన్న అంశాలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవద్దని మద్రాస్ హైకోర్టు ఆదేశించినప్పటికీ, ఎన్నికల ప్రచారంలో విజయ్ పదేపదే ఈ అంశాన్ని ప్రస్తావించడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రజల ముందు నటించడం మాని, ముఖ్యమంత్రి పదవికి ఉండాల్సిన రాజకీయ హుందాతనాన్ని ప్రదర్శించాలని విజయ్‌కు స్టాలిన్ హితవు పలికారు.

# నెక్స్ట్ టార్గెట్‌పై కాంగ్రెస్ ఫోకస్.. ఇదేనా వ్యూహం?

మొదటి పేజీ తరువాయి

వంటి అంశాలు కూడా భేటీలో ప్రస్తావనకు రావచ్చని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.అయితే జజజను తొలగించే ప్రక్రియ సాధారణ రాజకీయ తీర్మానంతో పూర్తయ్యేది కాదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324(5) ప్రకారం, సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించే విధానానికి సమానమైన పార్లమెంటరీ ప్రక్రియ అవసరం. రెండు సభల్లోనూ రాజ్యాంగపరమైన ప్రత్యేక మెజారిటీతో తీర్మానం ఆమోదం పొందాల్సి ఉంటుంది. ఇప్పటికే 2026 మార్చిలో జ్ఞానేశ్ కుమార్(జజుజ +ఖఙఅవంప్త ఖబఖిఖీ) తొలగింపునకు సంబంధించిన నోటీసును లోక్‌సభ స్పీకర్ అంగీకరించలేదు. ఇప్పుడు మరోసారి ఈ అంశం రాజకీయంగా తెరపైకి రావడంతో సెప్టెంబర్ 29 జఔజ సమావేశంపై ఆసక్తి నెలకొంది. సెప్టెంబర్ 29 భేటీలో కాంగ్రెస్ ఎలాంటి వ్యూహాన్ని ఖరారు చేస్తుంది? ×ఢిణ×ఙ కూటమి పార్టీలతో కలిసి పార్లమెంట్‌లో తదుపరి అడుగు ఎలా ఉండబోతోంది? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## జోరు పెంచిన ప్రశాంత్ కిశోర్.. ఢిల్లీలో రేపు అత్యంత కీలక సమావేశం




ఢిల్లీ:ఎన్నికల వ్యూహకర్తగా సుపరిచితులైన ప్రశాంత్ కిశోర్... ఇప్పుడు రాజకీయ నాయకుడిగా తన ప్రయాణాన్ని మరింత ముందుకు తీసుకెళ్తున్నారు. 'జన్ సూరజ్ పార్టీ' (జేఎస్పీ) అధినేత అయిన ఆయన, ఇప్పుడు జాతీయ రాజధాని ఢిల్లీపై కన్నేశారు. పార్టీని అక్కడ కూడా విస్తరించాలనే ఉద్దేశంతో రేపు ఢిల్లీ వేదికగా ఓ కీలక సమావేశానికి ఏర్పాట్లు చేశారు. ఈ భేటీలోనే ఢిల్లీ వ్యవహారాలను చక్కదిద్దేందుకు ఒక ప్రత్యేక స్టీరింగ్ కమిటీని కూడా ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.2024లో జేఎస్పీని ప్రారంభించిన ప్రశాంత్ కిశోర్... 2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు సాధించలేకపోయారు. ఆ ఎన్నికల్లో పార్టీ ఎలాంటి స్థానాలను గెలుచుకోలేకపోయింది. అయితే, ఈ ఏడాది ఆగస్టులో జరిగిన బంకిపూర్ ఉప ఎన్నికలో ఆయన స్వయంగా విజయం సాధించి సత్తా చాటారు. ఈ జోష్‌తోనే ఇప్పుడు ఢిల్లీ రాజకీయాల్లోనూ తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని చూస్తున్నారుముఖ్యంగా ఢిల్లీలో నివసిస్తున్న పూర్వాంచల్ ప్రాంత ప్రజలపై జేఎస్పీ ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు సమాచారం. బీహార్‌కు చెందిన వలసదారుల్లో ఈ వర్గం ప్రజలు రేపు జరిగే సమావేశానికి పెద్ద ఎత్తున తరలిరానున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఢిల్లీ ఓటర్లు బీజేపీ, ఆప్ తీరుతో విసిగిపోయారని, ప్రత్యామ్నాయ వేదిక కోసం చూస్తున్నందున తమ పార్టీని ఆదరిస్తారన్న నమ్మకంతో జేఎస్పీ నేతలు ఉన్నారుఢిల్లీ బాధ్యతల కోసం ఏర్పాటు చేయబోయే ఈ స్టీరింగ్ కమిటీలో పలువురు ప్రముఖులు ఉండే అవకాశం ఉంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం... న్యాయవాది తథాగత్ హర్షవర్ధన్, దేశబంధు కాలేజీ ప్రొఫెసర్ శంతను కుమార్, హిమాచల్ ప్రదేశ్ మాజీ ఏడీజీపీ సింగ్ ఈ కమిటీలో కీలక బాధ్యతలు నిర్వర్తించనున్నారు. వీరితో పాటు జేఎస్పీ నేతలు కున్వార్ చంద్రేశ్, అబూ అద్నాన్ ఫరూఖీ, ప్రియాంక సింగ్ తదితరులు కూడా ఇందులో సభ్యులుగా ఉండనున్నట్లు తెలుస్తోంది.

## టూరిజంలో దూసుకెళుతున్న భారత్.. ఏకంగా రూ. 2.76 లక్షల కోట్ల ఆదాయం

భారత పర్యాటక రంగం గణనీయమైన వృద్ధిని నమోదు చేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థకు కీలక చోదకశక్తిగా మారుతోంది. సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం జరగనున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2025 సంవత్సరంలో దేశీయ పర్యాటకుల సంఖ్య ఏకంగా 428.55 కోట్లకు చేరుకోగా, విదేశీ పర్యాటకుల సంఖ్య 2.53 కోట్లకు పెరిగింది. దీని ద్వారా దేశానికి రూ. 2,76,831 కోట్ల విదేశీ మారక ద్రవ్యం లభించింది.2023-24 ఆర్థిక సంవత్సరంలో పర్యాటక రంగం దేశ జీడీపీకి 5.22% వాటాను అందించడంతో పాటు, ప్రత్యక్షంగా, పరోక్షంగా 8.46 కోట్ల మందికి ఉపాధి అవకాశాలను కల్పించిందని ప్రభుత్వ నివేదిక వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా కూడా పర్యాటక రంగం 2024లో గ్లోబల్ జీడీపీలో 10% వాటాను (10.9 ట్రిలియన్ డాలర్లు) కలిగి ఉండటం గమనార్హంఈ ఏడాది 'డిజిటల్ ఎజెండా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' థీమ్‌తో పర్యాటక దినోత్సవం జరగనుండగా, ఆ దిశగా భారత్ ఇప్పటికే కీలక అడుగులు వేస్తోంది. ఈ-వీసా, 'ఇన్‌క్రెడిబుల్ ఇండియా' డిజిటల్ ప్లాట్‌ఫామ్, నిధి (బీ×ణు×ం) వంటి కార్యక్రమాలతో డిజిటల్ టూరిజం వ్యవస్థను బలోపేతం చేస్తోంది. ముఖ్యంగా 2014లో 43 దేశాలతో ప్రారంభమైన ఈ-వీసా సౌకర్యం ఇప్పుడు 172 దేశాల పౌరులకు అందుబాటులోకి వచ్చింది. దేశంలోని 37 విమానాశ్రయాలు, 38 ఓడరేవులు సహా మొత్తం 88



అంతర్జాతీయ పోర్టుల ద్వారా ప్రవేశానికి అనుమతి ఇస్తున్నారు. ప్రస్తుతం భారత్ జారీ చేస్తున్న మొత్తం వీసాలలో 78% ఈ-వీసాలే ఉండటం, 95% దరఖాస్తులను 72 గంటల్లోనే ప్రాసెస్ చేస్తుండటంతో విదేశీ పర్యాటకులకు ప్రయాణం సులభతరమైంది.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత 'ఇన్‌క్రెడిబుల్ ఇండియా' ప్లాట్‌ఫామ్ ద్వారా పర్యాటకులకు వర్చువల్ అనుభూతిని అందిస్తున్నారు. దీని సహాయంతో రియల్-టైమ్ వాతావరణ సమాచారం, నగరాల విశేషాలు, ఇతర ప్రయాణ సేవలను వ్యక్తిగతంగా అందించడం సాధ్యమవుతోంది.వీటితో పాటు స్వదేశ్ దర్శన్ 2.0, ప్రసాద్, క్రూయిజ్ టూరిజం వంటి పథకాల ద్వారా కొత్త పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తూ స్థానికులకు జీవనోపాధి అవకాశాలను మెరుగుపరుస్తున్నారు. దేశంలో పర్యాటక రంగం ఆర్థిక ప్రభావాన్ని 'టూరిజం శాటిలైట్ అకౌంట్' (టీఎస్ఏ) ద్వారా అధికారికంగా లెక్కిస్తున్నారు.

# ఇంధన నిర్వహణ అద్భుతం.. అదానీ సెంటర్‌పై లోకేశ్ ట్వీట్

ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన అహ్మదాబాద్ పర్యటనలో భాగంగా అదానీ గ్రూప్‌కు చెందిన అత్యాధునిక ఎనర్జీ మానిటరింగ్ సెంటర్‌ను సందర్శించారు. ఈ పర్యటనకు సంబంధించిన విశేషాలను ఆయన సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా పంచుకున్నారుఅదానీ గ్రూప్ తమ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఒకే ప్లాట్‌ఫామ్ ద్వారా రియల్ టైమ్ పద్ధతిలో పర్యవేక్షిస్తున్న తీరును లోకేశ్ పరిశీలించారు. ఈ విధానం వల్ల మెరుగైన పనితీరును సాధించవచ్చని, సత్వర నిర్ణయాలు తీసుకోవడానికి వీలవుతుందని, అలాగే సాంకేతిక అంతరాయాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు"భారీ ఇంధన మౌలిక సదుపాయాల నిర్వహణలో సాంకేతికతను, డేటాను వినియోగిస్తున్న విధానం ఎంతో ఆసక్తికరంగా ఉంది. అహ్మదాబాద్ పర్యటనలో ఈ సెంటర్‌ను సందర్శించడం మంచి అనుభవం" అని లోకేశ్ తెలిపారు. ఈ సందర్భంగా తనకు ఆతిథ్యం ఇచ్చిన మిత్రుడు కరణ్ అదానీకి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.



# సీనియర్ జర్నలిస్ట్ అమరేందర్ రావును పరామర్శించిన నిమ్స్ డైరెక్టర్ రాహుల్ దేవరాజ్



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 26**

:రాష్ట్రార్ టీవీ హిందీ న్యూస్ ఛానల్ సౌత్ ఇండియా ఇన్‌చార్జ్‌గా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ బి. అమరేందర్ రావును నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాహుల్ దేవరాజ్ పరామర్శించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న అమరేందర్ రావు ప్రస్తుతం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న అమరేందర్ రావును డాక్టర్ రాహుల్ దేవరాజ్ స్వయంగా కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం అందుతున్న వైద్య చికిత్స, ఆరోగ్య పరిస్థితి తదితర అంశాలపై వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నిమ్స్‌లో అత్యాధునిక వైద్య సదుపాయాలు, మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ రాహుల్ దేవరాజ్ తెలిపారు. రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు నిమ్స్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. అమరేందర్ రావుకు చికిత్స సమయంలో ఎలాంటి ఇబ్బంది ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని డాక్టర్ రాహుల్ దేవరాజ్ ఆయనకు సూచించారు. అవసరమైన వైద్య సహకారం అందించేందుకు ఆసుపత్రి యంత్రాంగం సిద్ధంగా ఉంటుందని డాక్టర్ భరోసా ఇచ్చారు. తన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు స్వయంగా వచ్చి పరామర్శించిన నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాహుల్ దేవరాజ్‌కు సీనియర్ జర్నలిస్ట్ అమరేందర్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

# చింతలబస్తిలో ఉచిత వైద్య శిబిరం




**ఖైరతాబాద్, సెప్టెంబర్ 26 :**

చింతలబస్తిలోని డాక్టర్ బిఆర్. అంబేద్కర్ సెంటినరీ కమ్యూనిటీ హాలులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.
హైద్రాబాద్ , ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 26.జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్, రెయిన్ బో హోమ్స్ కమ్యూనిటీ కేర్, ఆశ్రయ్ స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో కిమ్స్ హాస్పిటల్ నుండి జనరల్ ఫిజీషియన్, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్, గైనకాలజి డాక్టర్లు 150 మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షించి, ఆరోగ్య సలహాలను, మందులు అందజేశారు. డాక్టర్ శివకుమార్ లాల్, డాక్టర్ శీలం జయ ప్రజలకు దంత పరీక్షలు నిర్వహించారు. ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ ఎం.శ్రీనివాస్ మోకాలు నొప్పులు, నడుము నొప్పులు ఉన్నవారికి ఎక్సర్ సైజులను చూపించారు.
ఈ శిబిరంలో జనహిత సేవా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నరసింహమూర్తి, వెంకట్, బస్తీ కమిటీ సలహాదారుడు కే. యాదగిరి, కార్యదర్శి అజయ్ కృష్ణ, రెయిన్ బో హోమ్స్ నగర మేనేజర్ క్రాంతి కిరణ్, ఆశ్రయ్ సంస్థ డైరెక్టర్ నవీన్ రాజ్, కో ఆర్డినేటర్ సుధాకర్, సిబ్బంది పద్మ, ఉమారాణి, సీత, సంధ్య, లత, క్యాంప్ కో ఆర్డినేటర్లు నర్సింగ్ రావు, విక్రమ్ పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్**

హాలియా: నాగార్జునసాగర్ నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి ఆదివారం పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. సెప్టెంబర్ 27న హాలియా, నిడమనూరు మండల పరిధిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు హాజరుకానున్నట్లు పర్యటన వివరాలు వెల్లడించాయి.
ఉదయం 10 గంటలకు హాలియాలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో పాల్గొంటారు. అనంతరం 11 గంటలకు గుంటిపల్లిలోనూతనవెలుగుకార్యాలయాన్నిప్రారంభించనున్నారు.
ఉదయం 11.30 గంటలకు గుంటిపల్లిలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద నిర్మించిన రహదారి ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటలకు జంగాలవారిగూడెంలో నూతన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించనున్నారు.
అనంతరంమధ్యాహ్నం12.30 గంటలకు జంగాలవారిగూడెంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.



నాగార్జునసాగర్ నియోజకవర్గం నుంచి కుందూరు జయవీర్ రెడ్డి శాసనసభ్యుడిగా కొనసాగుతున్నట్లు ఎన్నికల సంఘం, ప్రజాప్రతినిధుల రికార్డులు ధృవీకరిస్తున్నాయి.
పర్యటనలో భాగంగా ప్రజలకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు స్థానికంగా చేపట్టిన పనులను పరిశీలించనున్నట్లు సమాచారం.

# చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్**

హాలియా: హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా గౌని రాజా రమేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యం, ఆత్మగౌరవం, పోరాట స్ఫూర్తి సమాజానికి ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు.
చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొంగరాల యేసురాజు, చేరుపల్లి ముత్యాలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశం గర్వించదగ్గ జాతిరత్నం మన్మోహన్ సింగ్





**మన్మోహన్ సింగ్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ముఖ్యమంత్రిగా నాకు గర్వకారణం -సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 26:**

భారత దేశం గర్వించదగ్గ జాతిరత్నం మన్మోహన్ సింగ్ అని, వారి స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న సంకల్పంతో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా పదవులకు ఆయన వన్నె తెచ్చారని కొనియాడారు.
1991 లో పీవీ హయాంలో ఆర్థిక మంత్రిగా దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి కోలుకునేలా చేశారు. లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ విధానాలు తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అనిగుర్తు చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన సంస్థలు హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నుంచి సేవలు అందిస్తున్నాయని సిఎం వివరించారు. అలాంటి ఈ ప్రాంతంలో మన్మోహన్ సింగ్ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం సముచితం అని భావించాం అని సీఎం తెలిపారు.
హైదరాబాద్ సంస్థానాన్ని భారత్ లో కలిపి స్వాతంత్ర్యం అందించిన ఘనత తొలి ప్రధాని నెహ్రూ, వల్లభాయ్ పటేల్ ది అని పేర్కొన్నారు
దశాబ్దాల తెలంగాణ కలను సాకారం చేసిన ఘనత సోనియా గాంధీ, ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ది అని చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేస్తూ ఆయన చేసిన సంతకాన్ని ఇక్కడ పొందుపరిచాం అని సీఎం వివరించారు. వారు ఎన్నో సరళీకృత విధానాలు తీసుకొచ్చారని, విద్యా హక్కు చట్టం, జాతీయ ఉపాధి హామీ చట్టం, భూసేకరణ, పునరావాస చట్టం 2013 తీసుకొచ్చిన ఘనత సోనియా, మన్మోహన్ సింగ్ లు దక్కుతుందన్నారు.
భూమిలేని పేదలకు కూడా నష్టపరిహారం ఇవ్వాలని పునరావాస చట్టం ద్వారా హక్కు కల్పించారు. ఆయన జ్ఞాపకం ఢిల్లీలో ఉండేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం దురదృష్టం అని సీఎం అన్నారు
కొన్ని సమయాల్లో రాజకీయాలకి అతీతంగా నిర్ణయం తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి మా ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మన్మోహన్ సింగ్ కు భారత రత్న ఇవ్వాలని సీఎం డిమాండ్ చేశారు. ఆయన పేరుతో ఢిల్లీలో ఒక విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. మన్మోహన్ సింగ్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ముఖ్యమంత్రిగా నాకు గర్వకారణం అన్నారు.

# నవంబర్ రెండోవారంలో కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ

## 2027 వర్షాకాలానికి ముందే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పనులు పూర్తి

**అక్టోబర్ 5న సీడబ్ల్యూసీ సాంకేతిక పర్యవేక్షణ కమిటీ ముందుకు డిజైన్లు**
**భద్రత, నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు**
**జాతీయ సాంకేతిక సంస్థల సూచనల మేరకే పనులు**
**- మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 26:**

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల సమగ్ర పునరుద్ధరణ పనులను నవంబర్ రెండోవారంలో ప్రారంభించి, 2027 వర్షాకాలానికి ముందే పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. మూడు బ్యారేజీల భద్రతను పటిష్టం చేయడంతోపాటు వాటి నిర్వహణ సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించేందుకు అవసరమైన డిజైన్లను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసిందని తెలిపారు. హైదరాబాద్ బేగంపేట లోకి కుందన్ బాగ్ లో ఉన్న తన అధికారిక క్యాంపు కార్యాలయంలో శనివారం నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో బ్యారేజీల పునరుద్ధరణ ప్రతిపాదనలపై మంత్రి సమీక్ష నిర్వహించారు.
ప్రాజెక్టు డిజైనర్ రూపొందించిన పునరుద్ధరణ ప్రణాళికలో గ్రౌటింగ్ ద్వారా పునాదులను బలోపేతం చేయడం, స్టిల్లింగ్ బేసిన్లను పొడిగించడం, కొత్తగా కట్–ఆఫ్ వాల్స్ నిర్మించడం వంటి కీలక పనులు ఉన్నాయని మంత్రి తెలిపారు. వరద ప్రవాహ వేగాన్ని నియంత్రించే ఏర్పాట్లలో ఉన్న లోపాలను సరిచేయడంతోపాటు పునాదుల స్థిరత్వాన్ని పెంచడం, పునాదుల కింద నీటి చొరబాటును అరికట్టడం ఈ పనుల ప్రధాన ఉద్దేశమని వివరించారు. జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్ఏ)తోపాటు ఇతర నిపుణుల కమిటీలు వ్యక్తం చేసిన అభ్యంతరాలు, సూచనలను పరిగణనలోకి తీసుకొని పునరుద్ధరణ ప్రణాళికను రూపొందించినట్లు మంత్రి వెల్లడించారు.
"బ్యారేజీల నిర్మాణ భద్రత, పునరుద్ధరణ పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. శాస్త్రీయ అధ్యయనాలు, జాతీయ స్థాయి సాంకేతిక సంస్థల సిఫార్సుల ఆధారంగానే ప్రతి పని జరుగుతుంది" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతిపాదిత డిజైన్లను పుణేలోని కేంద్ర జల, విద్యుత్ పరిశోధనా కేంద్రం (సీడబ్ల్యూపీఆర్ఎస్)లో కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ నమూనాల ద్వారా పరీక్షిస్తున్నట్లు తెలిపారు. వివిధ స్థాయిల్లో వరద ప్రవాహం ఉన్నప్పుడు బ్యారేజీల వద్ద నీటి ప్రవాహ తీరు ఎలా ఉంటుందో, ప్రతిపాదించిన చర్యలు ఎంత సమర్థంగా పనిచేస్తాయో ఈ పరీక్షల ద్వారా నిర్ధారిస్తారని చెప్పారు. ఖరారు చేసిన డిజైన్లను అక్టోబర్ 5న న్యూఢిల్లీలో కేంద్ర జల సంఘం ఆధ్వర్యంలోని సాంకేతిక పర్యవేక్షణ కమిటీ ముందు ఉంచనున్నట్లు మంత్రి వెల్లడించారు.
కమిటీ నిపుణులు వాటిని పరిశీలించి అవసరమైన సూచనలు, సిఫార్సులు చేస్తారని తెలిపారు.
సాంకేతిక అనుమతులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లను ఏకకాలంలో పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పునరుద్ధరణ పనులకు సంబంధించిన సమగ్ర వ్యయ అంచనాలను నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ సిద్ధం చేస్తోందని చెప్పారు. ప్రభుత్వ అనుమతి కోసం అవసరమైన కాంట్రాక్టు విధానాన్ని కూడా ఖరారు చేస్తున్నట్లు తెలిపారు.డిజైన్లకు అనుమతి లభించిన వెంటనే టెండర్లను పిలిచి, పనులను అప్పగించేలా మొత్తం ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. పనుల అమలులో కఠినమైన నాణ్యతా ప్రమాణాలు, స్వతంత్ర పరీక్షలు, స్పష్టమైన కాలపరిమితులు ఉండాలని ఆదేశించారు. నిర్ణీత గడువులో పనులు పూర్తయ్యేలా ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా, సాంకేతికంగా పటిష్టమైన, దీర్ఘకాలం మన్నే విధానాలతో మూడు బ్యారేజీలను పునరుద్ధరించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.
"పునరుద్ధరణ పనులు పూర్తయి, జాతీయ సాంకేతిక సంస్థల నుంచి అవసరమైన భద్రతా అనుమతులు వచ్చిన తర్వాతే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను తిరిగి నిర్వహణలోకి తీసుకొస్తాం" అని మంత్రి తేల్చిచెప్పారు.
డిజైన్ల పరిశీలన నుంచి టెండర్లు, పనుల అమలు, తుది భద్రతా ధ్రువీకరణ వరకు ప్రతి దశను పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు. ఎన్‌డీఎస్ఏ ఆదేశాలను పూర్తిస్థాయిలో పాటిస్తూ, ప్రతి దశను నిపుణుల పరిశీలనకు లోబడి నిర్వహించాలని అధికారులకు సూచించారు.
ఈ సమీక్షలో నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు, కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ కార్యక్రమంతో సంబంధం ఉన్న ఇంజినీర్లు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిది చేతగానీ.. ఫెయిల్యూర్ సర్కార్ -టీఆర్ఎస్ చీఫ్ కవిత

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 26:**

ప్రభుత్వం పట్టిలేని తనంతో ఏటా 4 వేల మంది పసిపిల్లలు చనిపోతున్నారని, పరిపాలన చేతకాకపోతే పక్కకు తప్పుకోవాలని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం బంజారాహిల్స్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అఫిడవిట్ లో ఉన్న దానికన్నా రూపాయి ఎక్కువ ఉన్న తిరిగి ఇచ్చేస్తా అని కవిత చెప్పారు. ఆదిలాబాద్ లోని రిమ్స్ లో జరిగిన ఘటనపై బాధపడని వారుండరన్నారు. కేవలం ఈ ప్రభుత్వం పట్టిలేని తనం కారణంగానే పిల్లలు మాడిమసయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యం, విద్య విషయంలో ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. 2020-21 లో 6 వేలు, 2022-23 లో 4,933, 2024-25 లో 3,853 మంది పసిపిల్లలు చనిపోయారని తెలిపారు. ఏ జిల్లాలో చూసిన సరే దాదాపు 2 వందల వరకు పిల్లలు చనిపోయిన దుస్థితి నెలకొందన్నారు. గతేడాది 1046 మంది పిల్లలు చనిపోయారని ఆరోపించారు.
వైద్యానికి 10 శాతం బడ్జెట్ ఇస్తామని చెప్పి 5 శాతం మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం 22 రూపాయలు ఖర్చు చేస్తే అందులో రూపాయి మాత్రమే వైద్యానికి ఇస్తున్నారని చెప్పారు. కేటాయించిన బడ్జెట్ లోనే 3 వేల కోట్లు వాడలేదు. కానీ ఆ తర్వాత మళ్లీ 1900 కోట్లు కేటాయించారని వివరించారు. ఆరోగ్యశ్రీ



కి సంబంధించి 5 వందల కోట్లు బకాయిలు అలాగే పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు.
నిమ్స్ లో ముఖ్యమంత్రి చెబితే గానీ బెడ్ దొరికే పరిస్థితి లేదన్నారు. నీలోఫర్ హాస్పిటల్ లో 2 వందల శాతం బెడ్ ఆక్యుపెన్సీ ఉంటోంది. డాక్టర్లు, వైద్య సిబ్బంది శక్తికి మించి పనిచేస్తున్నారు. కలెక్టర్లు ఎందుకు ప్రభుత్వ హాస్పిటల్స్, హాస్టళ్లను విజిట్ చేయటం లేదని ప్రశ్నించారు. ఇంత మంది పిల్లలు చనిపోతే కనీసం మానవత్వం లేదా? అని మండిపడ్డారు. ఆరోగ్యశ్రీకి 7 వందల కోట్లు కేటాయిస్తే 140 కోట్లు మాత్రమే ఖర్చుచేశారని చెప్పారు.
రిమ్స్ ఘటన జరగటంతో హెల్త్ మినిస్టర్ ఆదిలాబాద్ వెళ్లారు.. కానీ గత మూడేళ్లలో ఎప్పుడు ఆయన ఆదిలాబాద్ జిల్లా కే వెళ్లలేదు. రిమ్స్ హాస్పిటల్ లో చాలా దారుణంగా పరిస్థితులు ఉన్నాయని చెప్పారు.
ఆడపిల్లల ఆరోగ్యం కూడా క్షీణిస్తోంది. శానిటరీ ప్యాడ్స్ పడేసేందుకు కూడా జాగ లేని పరిస్థితి ఉందని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో చాలా స్కూళ్లలో బాత్ రూమ్ లు కూడా లేని పరిస్థితి ఉందన్నారు. ఐటీడీఏలో 3 వందల కోట్లు ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వం వాడుకోవటం లేదన్నారు. రేవంత్ రెడ్డిది చేతగానీ, ఫెయిల్యూర్ సర్కార్
అని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ ఫామ్ హౌస్ లపై వేసిన సిట్ ద్వారా కూడా ఏం చర్యలు ఉండవు. ఇంటర్నల్ గా అండర్ స్టాండింగ్స్ ఉంటాయన్నారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ తరపున కచ్చితంగా పోటీ చేస్తామని తేల్చి చెప్పారు. ఎస్ఐఆర్ విషయంలో చాలా కన్ ఫ్యూజ్ ఉంది. రీ ఎడిట్ ఆప్షన్ లేదన్నారు. చిన్న క్లరికల్ మిస్టేక్స్ తో చాలా ఓట్లు తీసేస్తున్నారు. ఇది రాజ్యాంగం ఇచ్చిన హక్కును హరించటమే అని కవిత అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన స్థలం తీసుకున్న ప్రైవేట్ హాస్పిటల్స్ 25 శాతం వైద్యం ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. సాగునీరు, తాగునీరు విషయంలో చాలా ఇష్యూస్ ఉన్నాయి. త్వరలోనే వాటిపై కార్యాచరణ ప్రకటిస్తాం
ముఖ్యమంత్రి సిరిసిల్లకు వెళ్లి నెరేళ్ల బాధితులకు ఏం న్యాయం చేస్తారో చెప్పాలి?
ఇప్పటి వరకు వారిపై దాడి చేసి పోలీసులను శిక్షించలేదు. ఎస్సీ కమిషన్ నివేదిక రాలేదు. వీటిపై చెప్పకుండా ముఖ్యమంత్రి సిరిసిల్లలో సభ పెడితే అది పాలిటిక్స్ తప్ప ప్రజలకు ఉపయోగపడేది కాదని కవిత వ్యాఖ్యానించారు.

# పింక్ పవర్ రన్ 3.0'కి హైదరాబాద్ సిద్ధం

## నెక్లెస్‌రోడ్డుపై ఆదివారం పరుగుల సందడి

**నాలుగు విభాగాల్లో పరుగు.. విజేతలకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**

మహిళల్లో రొమ్ము క్యాన్సర్ (బ్రెస్ట్ క్యాన్సర్)పై అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రారంభమైన పింక్ పవర్ రన్ మూడో ఎడిషన్‌కు హైదరాబాద్ సిద్ధమైంది. ఎంఈఐఎల్, సుధా రెడ్డి ఫౌండేషన్లు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక పరుగులో పాల్గొనేందుకు ఇప్పటికే దాదాపు 35 వేల మందికిపైగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఆదివారం ఉదయం 5 గంటల నుంచి నెక్లెస్‌రోడ్డులోని హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ వేదికగా పరుగులు ప్రారంభం కానున్నాయి.

**నాలుగు విభాగాల్లో పరుగు**

పింక్ పవర్ రన్ 3.0లో 3 కి.మీ., 5 కి.మీ., 10 కి.మీ., 21 కి.మీ. విభాగాల్లో పరుగులు నిర్వహించనున్నారు. హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్, ప్రసాద్ ఐమ్యాక్స్ థియేటర్ సమీపం నుంచి ప్రారంభమయ్యే పరుగు.. నెక్లెస్‌రోడ్డులో కొనసాగి తిరిగి అదే ప్రాంగణంలో ముగుస్తుంది. వివిధ విభాగాల్లో విజేతలకు కార్యక్రమానికి హాజరయ్యే ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నారు. వివిధ విభాగాల్లో విజేతలకు మొత్తం రూ.75 లక్షల నగదు బహుమతులను అందజేయనున్నారు.

**ఏటా పెరుగుతున్న ఆదరణ**

పింక్ పవర్ రన్ తొలిసారి 2024లో గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో నిర్వహించారు. రెండో సీజన్‌ను 2025లో నెక్లెస్‌రోడ్డులో నిర్వహించారు. ఏటా ఈ పరుగులో పాల్గొనే వారి సంఖ్య పెరుగుతూ వస్తోంది. మూడో సీజన్‌కు ఇప్పటికే 35 వేల మందికిపైగా నమోదు చేసుకోవడం కార్యక్రమానికి లభిస్తున్న ఆదరణకు నిదర్శనంగా నిలుస్తోంది.

**ప్రముఖుల సందడి**

ఈ కార్యక్రమానికి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), అమెరికా కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్, తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్, మాజీ మిస్ వరల్డ్ థాయ్‌లాండ్ ఒపల్ సుచాత, భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్, ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్. థమన్, ప్రముఖ సినీ హీరో సిద్దు జొన్నలగడ్డ తదితరులు హాజరుకానున్నారు. ఎస్. థమన్ ప్రత్యక్ష సంగీత ప్రదర్శన ఇవ్వనున్నారు.
మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) మేనేజింగ్ డైరెక్టర్ పి.వి. కృష్ణారెడ్డి, ఎంఈఐఎల్ ఫౌండేషన్, సుధా రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సుధా రెడ్డి పి. కార్యక్రమంలో పాల్గొననున్నారు.

**ఆరోగ్యం.. అవగాహన.. సాధికారత**

మహిళల ఆరోగ్యంపై, ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన పెంచడం, ఫిట్‌నెస్‌ను ప్రోత్సహించడం, ముందస్తు ఆరోగ్య సంరక్షణ ప్రాధాన్యాన్ని చాటిచెప్పడం లక్ష్యంగా పింక్ పవర్ రన్ నిర్వహిస్తున్నారు. వేలాది మంది ఒకే వేదికపై కలిసి పరుగెత్తడం ద్వారా ఆరోగ్యం, సామాజిక బాధ్యత, మహిళా సాధికారతకు సంబంధించిన సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
ఆదివారం ,సెప్టెంబర్,27, 2026
www.trinetnews.com

## ..."స్వేచ్ఛ" ... మంచిదా చెడ్డదా.....పార్ట్ ..1



**ట్రైనెట్ న్యూస్ శశిమోహన కాంతి కిరణం**

అసలు స్వేచ్ఛ అంటే ఏంటి? ఇష్టానుసారంగా బ్రతకటమా. అదుపాజ్ఞలు లేకపోవడమా . ఏంటి.?

స్వేచ్ఛ అంటే మానసిక లేదా సామాజిక బంధనాల నుండి విముక్తి పొందటం. స్వేచ్ఛ ఉండాలి కానీ అది ఎదుట వారి వ్యక్తిగత అభిప్రాయాలకు మరియు గౌరవానికి భంగం కలిగించనంతవరకు మంచిదే. మితిమీరిన స్వేచ్ఛ నాశనానికి దారి తీస్తుంది. ముఖ్యంగా స్వేచ్ఛ దుర్వినియోగం చేయబడితే అది ముఖ్యంగా తల్లిదండ్రుల తప్పిదమే.

కొన్నిచోట్ల స్వేచ్ఛ అవసరం. భగవంతుడు మనిషిని సృష్టించాడు. అందులో ఆడ మగ అన్న భేదం లేదని చెప్పడానికే బ్రహ్మ నాలుక మీద, విష్ణువు హృదయంలోనూ, శివుడు అర్ధభాగంలోనూ భార్యను నిలిపి స్త్రీ యొక్క ప్రాధాన్యత తెలియజేశారు. కనుక మనిషి పుట్టిన ప్రతి ఒక్కరికి కూడా స్వేచ్ఛ అన్నది అవసరం. ప్రముఖ తత్వవేత్త రూసో "మానవుడు స్వతంత్రుడిగా జన్మించాడు .కానీ ప్రతి చోట బంధనాలలో ఉన్నాడు."అన్నారు. స్వేచ్ఛ అన్నది మానవునికి చాలా అవసరం. అది బుద్ధి వికాసానికి కూడా దోహదపడుతుంది. అనునిత్యం చక్రాలలో బిగిస్తే మనిషి ఆలోచన కూడా కొంతవరకే పరిమితం అయిపోతుంది. తన ఆలోచనలను పూర్తిగా అమలు చేయలేడు. చాలామందిలో సృజనాత్మకత ఉంటుంది. దానిని స్వేచ్ఛగా వెలిగి తీసినప్పుడే పరిణతి చెంది, కొత్త పుంతలు తొక్కుతుంది. ప్రతి మనిషికి కొన్ని విషయాలలో ప్రోత్సాహం కూడా చాలా అవసరం. ముఖ్యంగా కళా ప్రపంచంలో ఉన్నవారికి.విద్యార్థులను కూడా చూడండి ప్రతి విద్యార్థి ప్రతి అంశాన్ని, ప్రతి సబ్జెక్టును ఇష్టపడరు. ఒక్కొక్కరికి ఒక్కొక్క విషయం మీద ఇష్టం ఉంటుంది. అందులో వారు నిష్ణాతులు కావాలి అనుకుంటారు. కానీ నువ్వు అది చదవొద్దు ఇదే చదవాలి అని ఆంక్షలు పెడితే వారికి అసలు చదువు మీద ఇంట్రెస్ట్ పోతుంది. దానివల్ల వారి బుద్ధి వికసించకపోగా ఆ తీసుకున్న సబ్జెక్టు మీద ఇంట్రెస్ట్ లేక సరైన మార్కులు సంపాదించలేరు. ఈ విషయం ముఖ్యంగా తల్లిదండ్రులు గమనించుకోవాలి . అతని స్వేచ్ఛను బంధించి వేస్తారు ఇష్టమైన దానిని చదువుకోనీయరు. ఇష్టం లేని విషయం మీద వారికి ప్రావీణ్యత ఉండదు. ఇష్టం ఉన్నప్పుడు అతను ఆ పనిని సంపూర్ణంగా విజయవంతంగా పూర్తి చేస్తాడు.

ఉద్యోగ విషయాలలో కూడా అంతే. ఉద్యోగం ఇష్టం లేకున్నా బ్రతుకుతెరువు కోసం కొన్నిచోట్ల సర్దుకుపోక తప్పదు. కానీ ఈ జీవిత పోరాటంలో గెలవాలి అంటే,అవకాశం ఉన్నంతవరకు సర్దుకొని తీసుకున్న అంశం మీద పట్టు సాధించి నిష్ణాతులు కావాలి.

నేటి ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు తమకు నచ్చిన నాయకుడిని స్వేచ్ఛగా ఎన్నుకునే అవకాశం ఉంది. ఓటు హక్కు వినియోగించుకోవడంల కూడా

అతనికి పూర్తి స్వేచ్ఛ ఉంది. ఎన్నుకునే స్వేచ్ఛ లేకపోతే సమాజం నియంతృత్వంలోకి వెళ్ళిపోతుంది. అంతేకాదు ప్రశ్నించే స్వేచ్ఛ కూడా కావాలి. అది ఉన్నచోటే నాయకుడు కూడా బాధ్యతాయుతంగా పనిచేస్తాడు.

ఇక మామూలు జీవనంలో మానసిక ఆనందం ఆత్మగౌరవం లాంటి వాటి మధ్య బతికే వ్యక్తి సరైన స్వేచ్ఛ లేకపోతే మానసిక ఒత్తిడికి గురి అవుతాడు. అదే స్వేచ్ఛ ఉన్న వ్యక్తి తన జీవితాన్ని నిర్ణయాలను తల్లి తీసుకుంటూ ఆత్మగౌరవంతో బతుకుతాడు. ఈ విధంగా స్వేచ్ఛ ఆలోచన విధానాన్ని విస్తృతం చేసుకోవడానికి, వివక్ష లేని సమాజాన్ని నిర్మించడానికి, సమాజాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి చాలా అవసరం.

శుభోదయం....... శశిబాల

9/26/2026] Ventesham Trinet News: End

## భారీ వర్షాల నేపథ్యంలో మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల చొప్పున ఉచిత బియ్యం

**సీఎం చంద్రబాబు నాయుడు**



అమరావతి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 26: భారీ వర్షాల కారణంగా సముద్రంలో వేటకు వెళ్లని మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల చొప్పున ఉచిత బియ్యం పంపిణీ చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. గత ఐదు రోజులుగా వేటకు వెళ్లలేక పోతున్న మత్స్యకారులకు ఈ బియ్యం అందించాలని ఆయన స్పష్టం చేశారు. శనివారం రాజధాని అమరావతిలో భారీ వర్షాలు, ఉత్తరాంధ్ర వరద పరిస్థితిపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్రలో నదులు, రిజర్వాయర్లలో పెరిగిన నీటి ప్రవాహాలపై అధికారులను అడిగి ఆరా తీశారు. ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఈ సందర్భంగా అధికారులు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలోని 29 రిజర్వాయర్లలో నీటి మట్టాలు పెరిగాయని సంతోషం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 23 నుంచి 26వ తేదీ వరకు రిజర్వాయర్లలో 21 టీఎంసీల మేర నీటి నిల్వలు పెరిగాయని చెప్పారు. ఉత్తరాంధ్రలో 11 ప్రాజెక్టుల్లో 5 టీఎంసీల మేర నీటి ప్రవాహ మట్టాలు పెరిగాయని తెలిపారు.

9 జిల్లాల్లోని 18 రిజర్వాయర్లలో 16 టీఎంసీల మేర నీటి మట్టాలు పెరిగాయని ఏపీ సీఎం పేర్కొన్నారు. పెరిగిన నీటి నిల్వలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సూచించారు. రిజర్వాయర్లు నింపడంతో పాటు చిన్న, మధ్య తరహా నీటి వనరులను కూడా నింపాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సూచించారు. నీటి భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.కృష్ణా, గోదావరి, నాగావళి, వంశధార బేసిన్లలో నీటి ప్రవాహాలు పెరిగాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. వంశధారలో గొట్టా బ్యారేజీకి 7,214 నుంచి 47,100 క్యూసెక్కులకు ఇన్ ఫ్లో పెరిగిందని అన్నారు. నాగావళిలో నారాయణపురం ఆనకట్టకు 2,100 నుంచి 49,800 క్యూసెక్కులకు నీటి ప్రవాహం పెరిగిందని తెలిపారు. మడ్డు వలస ప్రాజెక్టుకు 18 వేల క్యూసెక్కుల మేర ప్రవాహం పెరిగిందని అన్నారు. మడ్డువలసలో నీటి నిల్వ 1.61 నుంచి 2.79 టీఎంసీలకు పెరిగిందని ఆయన అన్నారు. అలాగే తోటపల్లి బ్యారేజీకి 2,484 నుంచి 23,250 క్యూసెక్కులకు పెరిగిన నీటి ప్రవాహమని చెప్పుకొచ్చారు. డొంకరాయి రిజర్వాయర్‌లో11.67 నుంచి 15.78 టీఎంసీలకు పెరిగిన నీటి నిల్వ అని తెలిపారు. సీలేరు గుంటవాడ రిజర్వాయర్‌లో 1.52 నుంచి 3.90 టీఎంసీలకు నీటి నిల్వలు పెరిగాయన్నారు. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద 1.20 లక్షల నుంచి 3.50 లక్షల క్యూసెక్కులకు నీటి ప్రవాహం పెరిగిందని చెప్పారు. ప్రకాశం బ్యారేజీకి 8,187 నుంచి 40,521 క్యూసెక్కులకు పెరిగిందని ఇన్‌ఫ్లోలో చెప్పారు.మన్నేరు ప్రవాహం 3,210 నుంచి 9 వేల క్యూసెక్కులకు పెరిగిందని సీఎం చంద్రబాబు తెలిపారు. స్థానికంగా వచ్చే వరద నీటిని పూర్తిస్థాయిలో నిల్వ చేసుకునేలా చర్యలు చేపట్టాలని వివరించారు. పులిచింతల – ప్రకాశం బ్యారేజీ మధ్య కొత్త బ్యారేజీ నిర్మాణ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రకాశం బ్యారేజీ దిగువన మరో బ్యారేజీ నిర్మాణ ప్రతిపాదనపైనా దృష్టి కేంద్రీకరించాలని వారికి స్పష్టం చేశారు. ఈ రెండు బ్యారేజీల నిర్మాణ ప్రతిపాదనలను కేంద్రానికి పంపాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. హిర మండలం లిఫ్ట్ ప్రాజెక్టుకు విద్యుత్ సౌకర్యం కల్పించే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని వారిని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## నిబద్ధతతో పోరాడిన ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ -సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 26:**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం దశాబ్దాల పాటు నిబద్ధతతో పోరాడిన ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తిని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పురస్కరించుకొని ఆయన సేవలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమానికి తన ఇల్లు, ఆస్తులను సైతం అంకితం చేసిన బాపూజీ... ప్రజా హక్కులు, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేశారని ముఖ్యమంత్రి చెప్పారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా జీవితాంతం పనిచేసిన ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. తెలంగాణ కోసం బాపూజీ చేసిన త్యాగాలు, చూపిన మార్గం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని సీఎం రేవంత్ రెడ్డి



అన్నారు. ఆయన సేవలు శాశ్వతంగా గుర్తుండిపోయేలా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నామని అన్నారు.

## భారీ డిమాండ్ కారణంగానే రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల బుకింగ్‌లో పోటీ ఆన్‌లైన్ బుకింగ్ వ్యవస్థ పటిష్టంగా పనిచేస్తోంది

**-సోషియల్ మీడియాలో అసత్య ప్రచారాన్ని నమ్మవద్దు**
**-భక్తులకు టీటీడీ విజ్ఞప్తి**

**తిరుమల, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 26:**

శ్రీవారి రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల ఆన్‌లైన్ బుకింగ్‌పై భక్తుల్లో వ్యక్తమవుతున్న సందేహాలకు టీటీడీ వివరణ ఇచ్చింది.

టీటీడీ ఆన్‌లైన్ బుకింగ్ వ్యవస్థలను అధిక సంఖ్యలో భక్తులు ఒకేసారి వచ్చే డిమాండ్‌ను నిర్వహించేలా గూగుల్ క్లౌడ్ ప్లాట్‌ఫారం (జీసీపీ ), లోడ్ బ్యాలెన్సింగ్ , ఆటో స్కేలింగ్ , డిస్ట్రిబ్యూటెడ్ అప్లికేషన్ ఆర్కిటెక్చర్ , హారిజాంటల్ స్కేలింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహిస్తున్నట్లు తెలిపింది. అధిక డిమాండ్ సమయంలో వివిధ అప్లికేషన్ , ఏపీఐ, గేట్వే తదితర సేవలను అనేక రెప్లికస్ ద్వారా నిర్వహిస్తూ వ్యవస్థ పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొంది. టికెట్ల విడుదల సమయంలో ప్రత్యేక టెక్నికల్ వార్ -రూమ్ ఏర్పాటు చేసి, అప్లికేషన్ పెర్ఫార్మన్స్ , ఇన్ఫ్రాస్ట్రక్చర్ హెల్త్ , ట్రాన్సాక్షన్స్ , సెక్యూరిటీ తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించే విధంగా సాంకేతిక బృందాలు పనిచేస్తున్నాయని తెలిపింది.

**కోటాతో పోలిస్తే దాదాపు 9 రెట్లు అధిక డిమాండ్**

అధిక డిమాండ్ ఉన్న బుకింగ్ సమయంలో సుమారు 6 లక్షల మంది యూజర్లు టికెట్ల కోసం ప్రయత్నిస్తుండగా, ఒక్కో యూజర్ సగటున నలుగురు కుటుంబ సభ్యుల కోసం ప్రయత్నిస్తే సుమారు 24 లక్షల టికెట్లకు డిమాండ్ ఏర్పడే అవకాశం ఉందని టీటీడీ తెలిపింది. అయితే అందుబాటులో ఉన్న కోటా సుమారు 2.69 లక్షల టికెట్లు మాత్రమే. అంటే అందుబాటులో ఉన్న కోటాతో పోలిస్తే డిమాండ్ దాదాపు 9 రెట్లు అధికంగా ఉంటుందని పేర్కొంది. ఈ కారణంగా వేలాది మంది ఒకే సమయంలో ఒకే స్లాట్ కోసం ప్రయత్నించడంతో టికెట్లు అత్యంత తక్కువ సమయంలోనే పూర్తవుతాయని వివరించింది.

**వర్చువల్ క్యూ సాంకేతిక ట్రాఫిక్ నియంత్రణ విధానం**

ఒకేసారి భారీ సంఖ్యలో అభ్యర్థనలు వచ్చినప్పుడు బ్యాకెండ్ సిస్టంపై అధిక భారం పడకుండా, మొత్తం వ్యవస్థ స్థిరత్వాన్ని కాపాడేందుకు వర్చ్యువల్ క్యూ ఉపయోగిస్తున్నట్లు టీటీడీ తెలిపింది. వర్చ్యువల్ క్యూ భక్తులకు టికెట్లు నిరాకరించేందుకు ఉద్దేశించినది కాదని, అధిక ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే సాంకేతిక విధానమని స్పష్టం చేసింది. అలాగే 'స్లాట్ అన్వైలబుల్ ' వంటి సందేశాలు అధిక డిమాండ్ కారణంగా అందుబాటులో ఉన్న టికెట్లు తక్కువ సమయంలో పూర్తవడం వల్ల కూడా రావచ్చని, దీనిని మాత్రమే ఆధారంగా చేసుకుని సాంకేతిక వైఫల్యంగా నిర్ధారించడం సరికాదని పేర్కొంది.

పేమెంట్ సమస్యలు వివిధ వ్యవస్థలపై ఆధారపడి ఉంటాయి

ఆన్‌లైన్ చెల్లింపుల ప్రక్రియ టీటీడీ అప్లికేషన్‌తో పాటు పేమెంట్ గేట్వేస్ , బ్యాంకింగ్ నెట్వర్క్స్ , యూపీఐ నెట్వర్క్ వంటి బాహ్య వ్యవస్థలపై కూడా ఆధారపడి ఉంటుందని టీటీడీ తెలిపింది. అందువల్ల ఏదైనా ట్రాన్సక్షన్ విఫలమైనప్పుడు సమస్య ఏ దశలో ఏర్పడిందో పరిశీలించాల్సి ఉంటుందని వివరించింది.

## మోటకొండూరులో సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు

**యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు26 ట్రైనెట్ న్యూస్:**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 25 సంవత్సరాలుగా ప్రభుత్వ అధినేతగా,13 సంవత్సరాలు గుజరాత్ ముఖ్యమంత్రిగా 12 సంవత్సరాలు భారతదేశ ప్రధానమంత్రిగా విజయవంతంగా పరిపాలన సాగిస్తున్న సందర్భంలో శనివారం రోజు భారతీయ జనతా యువమోర్చా మండల అధ్యక్షులు భూమండ్ల సతీష్ ఆధ్వర్యంలో సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోటకొండూర్ ఎమ్మార్వో రాజేంద్రప్రసాద్, ఎస్సై కుమారస్వామి యాదవ్, ఆర్ఐ రామారావు,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దయ్యాల కుమారస్వామి, బిజెపి



మండల అధ్యక్షులు యెల్లెంలా శ్రీధర్ రెడ్డి, జిల్లా నాయకులు, మండల పదాధికారులు, సీనియర్ నాయకులు,మాజీ మండల పదాధికారులు,బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీతారాంపురం గ్రామ పంచాయతీలో చాకలి ఐలమ్మ జయంతి



**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు26/ట్రైనెట్ న్యూస్:**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాంపురం గ్రామ పంచాయతీ ఆవరణలో శనివారం రోజు చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడిన వీర వనిత స్ఫూర్తిని కొనియాడుతూ వీరనారీ చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా చిత్రపటానికి ఘనంగా పూలమాలతో నివాళులర్పించడం జరిగింది. కార్యక్రమంలో వికలాంగుల హెల్పింగ్ సొసైటీ ఫౌండర్ అండ్ అధ్యక్షుడు సింగారం రమేష్ మాట్లాడుతూ గడీల పాలనకు – దొరల అహంకారానికి వ్యతిరేకంగా పోరాడిన ధీరవనిత చాకలి అయిలమ్మ స్ఫూర్తిని నేటితరం యువత అందిపుచ్చుకోవాలని కోరారు. నేటి యువత పోరాట స్ఫూర్తిని కోల్పోతూ మత్తు పానీయాలకు ,వ్యసనాలకు బానిసలు అవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి యువత చైతన్యం కలిగి పోరాట స్ఫూర్తిని నింపుకొని దేశం కోసం, దేశ సమగ్రత కోసం పాటుపడాలని తెలియజేశారు.గ్రామ సర్పంచి కాళీ పద్మ వెంకన్న మాట్లాడుతూ ప్రతి మహిళ కూడా వీరనారి సాకలి ఐలమ్మ స్ఫూర్తిని కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మల్లెపాక నరేష్, వార్డ్ మెంబర్లు శ్రీను, మోహన్, శేఖర్, సుమతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ,అంగన్వాడీ టీచర్ వాణిశ్రీ,ఆశ వర్కర్ లావణ్య, కవిత, కృష్ణయ్య, శ్రీశైలం, సోమయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులే లక్ష్యంగా టీడబ్ల్యూయూ కూటమి కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న టీడబ్ల్యూయూ బాణం గుర్తుకు ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,**

సెప్టెంబర్ 26: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రతను పరిరక్షించడం ప్రధాన లక్ష్యంగా తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ (టీడబ్ల్యూయూ) కూటమి ముందుకు సాగుతోందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, ఆర్టీసీ ఎన్నికల ఇన్చార్జి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న టీడబ్ల్యూయూ బాణం గుర్తుకు ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. తమ కూటమికి కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉందని, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్కుమార్ గౌడ్ మద్దతు లేఖ ఇచ్చారని పేర్కొన్నారు. హైదరాబాద్, బషీర్ బాగ్ లోని దేశోద్ధారక భవన్ లో శనివారం టీడబ్ల్యూయూ అధ్యక్షుడు మొగుళ్ల రాజిరెడ్డి, తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయూ) వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఈ. అశ్వత్థామరెడ్డితో కలిసి బొంతు రామ్మోహన్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పదేళ్లుగా పెండింగ్ లో ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి గుర్తింపు సంఘం ఎన్నికలు తొలి మెట్టు అన్నారు. ప్రమోషన్లు, పీఆర్సీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర అంశాలు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశంపై ఎన్నికైన గుర్తింపు సంఘంతో చర్చించి ముందుకు వెళ్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని గుర్తుచేశారు. మొగుళ్ల రాజిరెడ్డి మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వం ముందు 32 ప్రధాన డిమాండ్లను ఉంచగా, వాటిలో 29 డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. 25వ పీఆర్సీ అమలు, మెరుగైన వేతనాలు, రిటైర్డ్ ఉద్యోగుల ప్రయోజనాల




పరిరక్షణకు కృషి చేస్తామని చెప్పారు. కార్మికుల సంక్షేమమే కూటమి ప్రధాన అజెండా అని స్పష్టం చేశారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీడబ్ల్యూయూకు బాణం గుర్తు కేటాయించారని వెల్లడించారు. అన్ని డిపోలు, రీజియన్లలో పర్యటించి కార్మికుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ ఎన్నికల్లో టీడబ్ల్యూయూకి తెలంగాణ జన సమితి, సీఐటీయూ అనుబంధ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్, ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ సంపూర్ణ మద్దతు ప్రకటించాయని తెలిపారు.అశ్వత్థామ రెడ్డి మాట్లాడుతూ, సాంకేతిక కారణాల వల్ల టీఎంయూ ఎన్నికల బరిలో లేకపోవడంతో టీడబ్ల్యూయూ, ఎస్డబ్లూఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. గతంలో బాణం గుర్తుపై పోటీ చేసి విజయం సాధించిన విషయాన్ని గుర్తుచేశారు. ఉద్యోగ భద్రత, పెన్షన్, వైద్యం, కుటుంబ భద్రతతో పాటు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, పెండింగ్ సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ఎన్నికైన గుర్తింపు సంఘం చురుకైన పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. సుమారు పదేళ్ల తర్వాత ప్రజాస్వామ్య పద్ధతిలో ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ ఎన్నికలు కీలకమని పేర్కొన్నారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేసే టీడబ్ల్యూయూ కూటమికి ఉద్యోగులందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో టీజేఈయూ

జనరల్ సెక్రటరీ రాఘవేంద్ర రాజు, ట్రేడ్ యూనియన్ నాయకులు చల్ల నరసింహారెడ్డి,టీఎంయూ

అధ్యక్షులు శంకర్, కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, అంజిరెడ్డి, రామవతారం, పాప రాజు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల పద్మశాలి గణేష్ భక్త భజనామండలి ఆధ్వర్యంలో 75 వ వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్నా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:

జగిత్యాల పట్టణ మార్కెట్ వెనక పద్మశాలి గణేష్ భక్త భజన మండలి ఆధ్వర్యం లో 75వ వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి,పట్టణంలో వివిధ ప్రాంతాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం పట్టణ కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్ లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల లో విభిన్న రూపంలో కొలువుదీరిన విఘ్నేశ్వరులను దర్శించుకున్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్





త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:

జగిత్యాల పట్టణంలోని 40వ వార్డు అంగడి బజార్‌లో శ్రీ చైతన్య యువసేన యూత్ ఆధ్వర్యంలో గత 47 సంవత్సరాలుగా గణపతి నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం విభిన్న రూపాల్లో గణనాథుడిని ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విభిన్న రూపంలోని విఘ్నేశ్వరుడిని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 47 ఏళ్లుగా గణపతి ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా కొనసాగిస్తూ వస్తున్న చైతన్య యువసేన సభ్యులను అభినందించారు. యువత భక్తితో పాటు సేవా కార్యక్రమాల్లోనూ ముందుండాలని, గణపతి ఆశీస్సులతో అంగడి బజార్, మార్కెట్ వెనుక ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చైతన్య యువసేన సభ్యులు ఆడవాల సాయి మణి, అదువాల వరుణ్, దేవరకొండ మణిసాయి, మరియు స్థానిక యువత, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రామ్ నగర్ రాజీవ్ యూత్ వినాయకుని లడ్డువేలంలో రాయికల్ పారిశ్రామిక వేత్త పాలడుగు సుభాష్ రెడ్డి హైమావతి 23,116 రూపాయలకు కైవసం

త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:

కరీంనగర్ రాంనగర్ లోని రాజీవ్ యూత్ వారి వినాయకుని వద్ద లడ్డు వేలంలో జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ పారిశ్రామికవేత్త పాలడుగు సుభాష్ రెడ్డి హైమావతి ? 23,116 రూపాయల వేలంలో వినాయకుని లడ్డూ ప్రసాదం దక్కించుకున్నారు ఈ సందర్భంగా పాలడుగు సుభాష్ రెడ్డి మాట్లాడుతూ అన్ని దేవుళ్ళ కన్నా ముందు కొలిచేది విఘ్నేశ్వరున్ని ఆయన దీవెనలు నాకు ఎల్లప్పుడూ ఉంటాయని అందుకే ఈసారి లడ్డూ వేలంలో పాల్గొని గణేశు లడ్డును కైవసం చేసుకున్నాను అని సంతోషంగా తెలిపారు అవసరమైతే ఎక్కువ రూపాయలు వేలంలో ఉన్న నేను తీసుకువటానికి సిద్ధంగా ఉన్నానని తీసుకోవడం జరిగింది

మా పాలడుగు కుటుంబ సభ్యులకు వినాయకుని అనుగ్రహం



ఉంటుందని అలాగే ఉండాలని కోరుకున్నాను అని పారిశ్రామికవేత్త పాలడుగు సుభాష్ రెడ్డి అన్నారు

## రాయికల్ పట్టణ ఆరో వార్డులో పోషక దినోత్సవాని కి హాజరైన కౌన్సిలర్ వేముల మౌనిక రాము



త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:

ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంగన్వాడి కేంద్రాలు ద్వారా పోషకాహారము చిన్నపిల్లలకు చదువుతూ వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆరో వార్డు కౌన్సిలర్ వేముల మౌనిక రాము అన్నారు జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ ఆరో వార్డులో ఎనిమిదవ అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం వేడుకల సందర్భంగా షెడ్యూల్ ప్రకారం ఆరో వార్డులో జరిగింది కౌన్సిలర్ వేముల మౌనిక రాము కార్యక్రమానికి హాజరయ్యారు ఈ సందర్భంగా వేముల మౌనిక రాము మాట్లాడుతూ నవజాత శిశు సంరక్షణ పుట్టిన వెంటనే బిడ్డ కంగారుగా పద్ధతిలో పాలు పట్టడం మరియు ఎత్తుకునేటప్పుడు ముందుగా చేతులు సబ్బుతోటి కడుక్కొని బిడ్డని ఎత్తుకోవాలని బిడ్డ ఏడ్చిన ప్రతిసారి తల్లిపాలు పట్టించి ఒకవేళ ఎక్కువసేపు పడుకున్నట్టయితే పాదాలను తట్టి లేపి మరి పాల్పట్టాలని తెలియజేశారు రెండు సంవత్సరాల ఆరు నెలలు నిండిన పిల్లల్ని అంగన్వాడి కేంద్రానికి పంపాలని వారి కావాల్సిన ఆటపాటలను నేర్పిస్తము

పుస్తకాలు భూమ్మల ఆటతో వారికి విద్యను అభ్యసిస్తారని బాల్యదశ లో అన్ని నేర్పిస్తానని పిల్లలకు గుడ్డు టచ్ బ్యాడ్ టచ్ గురించి కూడా తెలియపరిచినారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పద్మ,ఉమాదేవి, రమాదేవి, ఆయమ్మ సుభద్ర తల్లులు పిల్లలు హాజరైనారు

## రాయికల్లో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రజక సంఘ సభ్యులు

త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:

మన హక్కుల కోసం పోరాడితే పోయేది ఏమీ లేదు అని దానికి ఆడ మగ అని లేకుండా పోరాట చేసి మన హక్కులు సాధించుకోవాలి అని జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి రజక సంఘ సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోజు ఐలమ్మ తిరుగ పడకుంటే మన వెట్టి చాకిరి అలాగే ఉంటుండేదని భూస్వాముల దోపిడీ,దొరల అరాచకాలను,ఏదురోడ్డి నిజాం నిరంకుశ పాలన రజాకారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా భూమి బుక్తి కి వెట్టి చాకిరి విముక్తి కోసం ఐలమ్మ సాగించిన పోరాటాన్ని ఈ సందర్భంగా అందరు సుమరించుకున్నారు



ఈ కార్యక్రమంలో రజక సంఘ సభ్యులు దరి,గంగాధర్, రమేష్, నాగరాజు, వెంకటేష్, రాజు లు ఉన్నారు

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శం: జిల్లా ఎస్పీ డా. శబరీష్. పి, ఐపీఎస్

త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:

మహబూబాబాద్ (సెప్టెంబర్ 26)జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ వీరవనిత, రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్. పి, ఐపీఎస్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సామాజిక అన్యాయాన్ని, పెత్తందారీ దోపిడీని ఎదిరిస్తూ చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యం, ఆత్మగౌరవం, పోరాట పటిమ తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు.

ప్రతికూల పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయకుండా తన హక్కుల కోసం పోరాడిన ఆమె



స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. మహిళా చైతన్యం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం ఎంతో గొప్పదని ఎస్పీ అన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని స్మరించుకోవడం మాత్రమే కాకుండా, సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలవడం ద్వారా ఆ ఆశయాలను ఆచరణలో కొనసాగించాలని సూచించారు.



చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె త్యాగాన్ని, ధైర్యాన్ని స్మరించుకుంటూ ప్రజాసేవలో మరింత అంకితభావంతో పనిచేయడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అని ఎస్పీ డా. శబరీష్. పి, ఐపీఎస్ అన్నారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొని చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించారు.

## హేమన్య పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పౌష్టికాహారం పంపిణీ.

త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:

లయన్ పల్లమాల ప్రభాకర్ - శ్రీమతి రమాదేవి ల కుమార్తె హేమన్య పుట్టినరోజు సందర్భంగా గూడూరు ప్రభుత్వ ఆసుపత్రి డెలివరీ వార్డులో బాలింతలకు పౌష్టికాహారం, వారి పిల్లలకు దుస్తులు, ఇతర సామాగ్రిని పంపిణీ చేశారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ గూడూరు వైజేపీ, టౌన్ ఒ వెస్ట్ క్లబ్స్ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్ సభ్యులందరూ చిన్నారి హేమన్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ, తన కుమార్తె పుట్టినరోజు సందర్భంగా ఆసుపత్రిలో తల్లీబిడ్డలకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.



ఈ కార్యక్రమంలో వైస్ గవర్నర్ ఎం.జె.ఎఫ్ లయన్ ఆర్.వి.రావు, వైజేపీ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ పి. గోపినాథ్ రెడ్డి, సెక్రటరీ లయన్ లేడీ ఐ. కావేరి, టౌన్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ పి. ప్రసాద్, వెస్ట్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ ఇంతియాజ్, సెక్రటరీ లయన్ బి. శివ, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ టీం అడ్వైజర్ ఎం.జె.ఎఫ్ లయన్ పి.



మురళి నాయుడు, యూత్ క్యాంపెయిన్ అండ్ ఎక్స్ఛేంజ్ ఎం. శ్రీనివాస్ యాదవ్, పాస్ట్ ప్రెసిడెంట్లు లయన్ ఎస్.ఎల్.ఎన్ స్వామి, లయన్ బి. సుధాకర్, లయన్ డి. నరేంద్ర రెడ్డి, లయన్ షఫీ, లయన్ బి. హరి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కీసరలో ఘనంగా ద్వజస్తంభ స్వర్ణ తోరణం పూజ...

త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:

కీసరలోశ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ధ్వజస్తంభ స్వర్ణ తోరణం ((తొడుగు)) పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దాతలు పన్నాల సుధాకర్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు మరియు తిరుక్కోవల్ భాస్కర స్వామి గురూజీ దాతల సహకారంతో పూజా కార్యక్రమం నిర్వహించారు.

దేవాలయ చైర్మన్ రాయల శ్రావణ్ కుమార్ గుప్తా, ప్రధాన కార్యదర్శి ఆనబోయిన జంగయ్య, కోశాధికారి జూపల్లి రవీందర్, శీలం శ్రీనివాస్ మరియు కమిటీ సభ్యులు పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లిమాజీ చైర్మన్ నాయకపు వెంకటేష్, మాజీ ఎంపిటిసి బెలిదే రమేష్ గుప్తా, గుర్రం మల్లా రెడ్డి, మచ్చుని జంగయ్య యాదవ్, రామిడి ప్రభాకర్ రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, ముద్దం వెంకట్



యాదవ్, శీలం మల్లేష్, బండారు శ్రీనివాస్ రెడ్డి, కన్నెబోయిన రమేష్ ముదిరాజ్, రాగుల రమేష్, చినింగని సుధాకర్, జూపల్లి చెద్రయ్య,పండుగ రాజలింగం, మెట్టు పరమేష్ యాదవ్, బోడుసు రమేష్ యాదవ్, చినింగని బాలరాజ్, మెట్టు సతీష్, నందాలాల్, చినింగని భూపాల్, మోరుగు యాదగిరి, మిట్టపల్లి రాజు, కర్రె గణేష్, జూపల్లి అశోక్, బలిజోని బావి అంజిరెడ్డి, రామిడి శంకర్ రెడ్డి, సొళ్ళు రమేష్, బెలిదే రాజు గుప్తా, జగన్ చారి, తుడుం లక్ష్మణ్, పన్నాల బాల్ రెడ్డీ



(చిన్న)మరియు

గ్రామ పురోహితులు ప్రభాకర్ పంతులు మరియు బబ్లూ పంతులు కౌశిక్ పంతులు పాల్గొన్నారు.

## కనకాపూర్,అవర్గా గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:

మండలంలోని కనకాపూర్,అవర్గా గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలువేసిఘననివాళులుఅర్పించారు .కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ ముధోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని, ధైర్యసాహసాలను స్మరించుకున్నారు. అనంతరం టీఆర్ఎస్ మండల అధ్యక్షులు కరిపే శ్యాంసుందర్,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కుల పెద్దలు, గ్రామస్తులు చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించారు. సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని లోలం శ్యాంసుందర్ పేర్కొన్నారు. ఇట్టి



కార్యక్రమంలో సర్పంచ్ భుజంగ్ రావు,మాజీ ఎంపీపీ సాగర్,మాజీ వైస్ ఎంపీపీ సాయన్న,మాజీ ఎంపిటిసి సాయ రెడ్డి,మాజీ సర్పంచ్ దిగంబర్, మాజీ ఉప సర్పంచ్ సంతోష్,BRSనాయకులు సంజీవ్ అనిల్,గజ్జరం భోజన్న ప్రవీణ్, దేవేందర్,అనిల్,బాబన్న ,మారుతి,రజక కుల సంఘం పెద్దలు పాల్గొన్నారు

## హలో కార్మిక – చలో కోటి ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా SPS అధ్యక్షులు సిద్దెల తిరుమలరావు

త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లో జరిగిన కార్మికుల సదస్సు నందు పాల్గొని జిల్లా అధ్యక్షులుసిద్దేలతిరుమలరావు మాట్లాడుతూ......

రాష్ట్ర అధ్యక్షులు కుర్రి సైదయ్య & రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి చిన్న బోస్క నరేష్ గార్ల ఆదేశాల మేరకు..... ఈనెల 28వ తారీకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పటల్ నందు పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ల కార్మికులు మహా ధర్నా హైదరాబాద్ ఐవీజు ఆఫీస్ కి రావాలి అని ఇచ్చిన పిలుపుమేరకు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి అత్యధికంగా కార్మికులు కొత్తగూడెం



GGH & వీజన హాస్పిటల్ , భద్రాచలం GGH , మణుగూరు , పాలవంచ , ఇల్లందు , అశ్వరావుపేట , బూర్గంపాడు ప్రాంతాలలో ఉన్నటువంటి కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు 50 , 30 బెడ్స్ హాస్పిటల్ నందు పనిచేస్తున్న శానిటేషన్ పేషన్ టికెట్ సెక్యూరిటీ సూపర్వైజర్లు అత్యధిక గా పాల్గొని తెలంగాణ రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అగ్ర భాగాన నిలపాలి అని రాష్ట్ర కమిటీ సహాయ కార్యదర్శి ఉబ్బ రమణ , రాష్ట్ర కమిటీ సభ్యులు ఈదునూరి అనిల్ గార్ల సహకారంతో

జిల్లా నుండి జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రావణ్, జిల్లా ఉపాధ్యక్షులు , జిల్లా కోశాధికారి జిల్లా కమిటీ సభ్యులతో పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని కోరడం జరిగింది.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి రెండో విడతలో జగిత్యాల నియోజకవర్గానికి 2,000 ఇళ్లు మంజూరు.. --ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతలో జగిత్యాల నియోజకవర్గానికి 2,000 ఇళ్లు మంజూరైన నేపథ్యంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ అధికారులకు సూచించారు.జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలతో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రెండో విడతలో మంజూరైన ఇళ్లకు అర్హులైన లబ్ధిదారులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.
బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు కేటాయించిన కోటా ప్రకారం అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని తెలిపారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.
అలాగే మొదటి విడతలో జగిత్యాల నియోజకవర్గానికి మంజూరైన 3,500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని



సమీక్షించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసేలా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. హౌసింగ్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కమిషనర్ సత్య ప్రణవ్, ఎంపిడిఓ లు రమాదేవి, చిరంజీవి,వాసవి, భీమేష్,నీరజ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనలో మళ్లీ భూమికోసం చాకలి ఐలమ్మ లాగా పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**
చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జగిత్యాల రూరల్ మండలం మొరపల్లి గ్రామంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక సంఘ నాయకులు మహిళలు గ్రామస్తులు బిఆర్ఎస్ నాయకులతో కలిసి పూలదండ వేసి నివాళులు అర్పించిన జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...
చాకలి ఐలమ్మ ను ఒక రజక సామాజిక వర్గమే కాకుండా ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని బహుజనుల ఆత్మగౌరవానికి అణగారిన వర్గాలకు హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకురాలు అని అన్నారు.నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం పోరాడిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు.
చాకలి ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని కేసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాలని



అన్నారు.
బట్టలకు పట్టిన మురికినే కాకుండా సమాజానికి పట్టిన మురికిని తొలగించే విధంగా చేసినటువంటి నాయకురాలు యొక్క వారసులు రజకులు అని అన్నారు. రజకుల సంక్షేమం కోసం కేసీఆర్ దోబిగాట్లు కావచ్చు 250 యూనిట్ ల ఉచిత కరెంటు అందించారని గుర్తు చేశారు.
ఆనాడు చాకలి ఐలమ్మ భూమి కోసం పోరాటం చేస్తే ఈనాడు బకాసురుడిలాగా రేవంత్ రెడ్డి పేద ప్రజల భూములు లాక్కుంటున్నాడని అన్నారు.
మన భూమి మీద మనకు హక్కులు లేకుండానే మనకు తెలియకుండానే 22ఏ నిషేధిత జాబితాలో చేర్చారు అని అన్నారు.
తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనలో మళ్లీ భూమికోసం చాకలి ఐలమ్మ లాగా పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు.
తెలంగాణ రాష్ట్రానికి సబ్బండ వర్గాలకు కేసీఆర్ గారే శ్రీరామరక్ష అని అన్నారు.
ఈ కార్యక్రమంలో జగిత్యాల పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి ఉప సర్పంచ్ గంగరాజం వార్డ్ సభ్యులు రోజా విజయ్ నాయకులు లింగారెడ్డి గంగారావు గంగారెడ్డి అబ్దుల్ అర్షిత్ రావు రామ్మోహన్ రెడ్డి రజక సంఘం నాయకులు లింగన్న ప్రశాంత్ నారాయణ గంగన్న తిరుపతి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్ ఘన్‌పూర్కు జనసేన పార్టీ కోఆర్డినేటర్‌గా బెక్కం జనార్ధన్



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**
హన్మకొండ ఉమ్మడి వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా జనసేన పార్టీ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా జగిత్యాల నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి బెక్కం జనార్ధన్ నియమితులయ్యారు.
ఈ సందర్భంగా జనసేన నాయకులు, కార్యకర్తలు ఆయనకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం ఆయనకున్న అనుభవం, పట్టుదల, నాయకత్వ లక్షణాలతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. పట్టభద్రుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేయడంతో పాటు నియోజకవర్గంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. "బాధ్యత పెరిగింది.. పోరాటం మరింత పదునెక్కింది" అంటూ జనసేన శ్రేణులు పేర్కొన్నారు.

## ఆలూరు మండలంలో ఘనంగా అంగన్వాడీల పోషణ మహోత్సవాలు.

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**
భారతీయ జనతా జాతీయ పార్టీ ఆదేశాల మేరకు సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా కర్నూలు జిల్లా ఆలూరు మండల కేంద్రంతో పాటు మనే కుర్తి , హులే బీడు , అంగస్కల్ గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి అంగన్వాడీల మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.
బీజేపీ ఆలూరు మండల అధ్యక్షులు కురువ బొగ్గురుబసవరాజు, బిజెపి మోర్చా నాయకురాలు, వడ్డే సంఘం జిల్లా కార్పొరేషన్ అధ్యక్షురాలు శ్రీమతి శ్రావణి, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పోషకాహారం, దాని నాణ్యత, పంపిణీ విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.



ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది, లబ్ధిదారులను కలిసి పోషకాహారం సక్రమంగా అందుతున్నదా?నాణ్యతప్రమాణాలుపాటిస్తున్నారా? అంగన్వాడీ కేంద్రాల్లో ఏవైనా సమస్యలు ఉన్నాయా? అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.
అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు,బాలింతలకుఅందుతున్న పోషకాహారం, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరుతున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నాయకులు తెలిపారు.
ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సక్రమంగా చేరేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొనసాగిస్తామనివారు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు గ్రామ మహిళలు బాల బాలికలు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో కష్టపడి విధులు నిర్వర్తించిన అదికారులు,సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**
జగిత్యాల జిల్లాలో ఈ నెల 14వ తేదీన ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమిష్టి కృషితో నిమజ్జనాన్ని ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ తెలిపారు. జిల్లాలో 3500 పైగా గణేష్ మండపాల నుండి విగ్రహాలు శాంతియుత వాతావరణంలో నిమజ్జనం చేయబడ్డాయిని నిమజ్జన ప్రాంతాల్లో పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్, అగ్నిమాపక, ఆరోగ్యశాఖలు సిబ్బంది సహకారంతో సమన్వయంగా పనిచేయడం వల్ల ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదని ఎస్పీ అన్నారు. గడిచిన 11 రోజులపాటు 24 గంటలు పని చేసిన పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది యొక్క కృషి వల్లనే గణేష్ ఉత్సవాలను విజయవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకున్నామని దీనికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. అదేవిధంగా నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణలో ట్రాన్స్‌జెండర్స్, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సక్రమంగా విధులు నిర్వర్తించి తమ వంతు పాత్ర పూర్తి చేసినందుకు అభినందనలు తెలియజేశారు.జిల్లా ప్రజలు, మండపాల నిర్వాహకుల సహకారం వల్ల గణేష్ ఉత్సవాలు,నిమజ్జనం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ సాఫీగా ముగిసిందని ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, మండపాల నిర్వాహకులకు ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోవు రోజుల్లో జరిగే పండుగలను ఇదే స్ఫూర్తితో జరుపుకోవాలని కోరారు.

## కర్నూలు విమానాశ్రయంలో పైలట్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు.

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**
ఆలూరు/ కర్నూలు
కర్నూలు ఎయిర్ పోర్టులో పైలెట్ శిక్షణా కేంద్రం కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓర్వకల్ విమానాశ్రయంలో రాష్ట్రంలోనే తొలి పైలెట్ శిక్షణ కేంద్రంగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా ఈ శిక్షణ కేంద్రం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, టీజీ భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజు మరియు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ పైలెట్ శిక్షణ కేంద్రాన్ని మైసూర్ కు చెందిన ఓరియంట్ ఫ్లైట్స్ ఏవియేషన్ అకాడమీ నిర్మించగా దీనికోసం ప్రభుత్వం 1.25 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. ఇక్కడ విమాన శిక్షణకు అవసరమైన భవనాలు ఇతర ఏర్పాట్లు చేశారు. శిక్షణ కేంద్రంలో మెయింటెనెన్స్, రిపైర్స్, ఓవర్ హాల్టింగ్స్ కేంద్రాలు కూడా నిర్మించారు. శిక్షణ



విమానాలు రాకపోగాలకు వీలుగా ఉండే విధంగా ఎయిర్పోర్ట్ రన్ వే నుండి శిక్షణ కేంద్రం వరకు టాక్సీ వే అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ శిక్షణ కేంద్రంలో సిమ్యులేటర్ల సహాయంతో విద్యార్థులకు అధునాతన శిక్షణ ఇవ్వనున్నారు అని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలియజేశారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే పైలెట్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం ఏవియేషన్ రంగంలో కీలకమైలురాయిగా మారే అవకాశం ఉంది అని ఆయన అన్నారు. పైలెట్లుగా శిక్షణ తీసుకోవాలనే విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు విదేశాలకు వెళ్లే అవసరం లేకుండా సొంత రాష్ట్రంలోనే శిక్షణ కేంద్రం ఏర్పాటు అయింది ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవియేషన్ అధికారులు, ఓర్వకల్లు విమానాశ్రయం అధికారులు ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## బిలోలి గ్రామపంచాయతీ వినూత్న కార్యక్రమం.. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణకు శ్రీకారం

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**
లోకేశ్వరం మండలం గ్రామం బిలోలి పర్యావరణ నుంచి నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం గ్రామం బిలోలి గ్రామపంచాయతీ వినూత్న ఉపక్రమించింది ప్లాస్టిక్ వద్దు పరిశుభ్రత ముద్దు నినాదంతో శనివారం గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించడమే లక్ష్యంగా ఎంపీ ఓ సల్మాన్ రాజ్ సర్పంచ్ టీ నివేదిత రాజశేఖర్ రావు సెక్రెటరీ బి ప్రత్యూష ఉపసర్పంచ్ కడారి రాజశేఖర్ గ్రామస్తులు



పాల్గొన్నారు

## కేసముద్రం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**
మహబూబాబాద్ (సెప్టెంబర్ 26)జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ కేసముద్రం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి స్టేషన్ పరిసరాలు, పరిశుభ్రత, సిబ్బంది విధుల నిర్వహణ, కేసుల దర్యాప్తు మరియు ప్రజలకు అందుతున్న పోలీస్ సేవలను పరిశీలించారు.
ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఎస్పీ పోలీస్ స్టేషన్‌ను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, క్రమబద్ధంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.
అనంతరం ఎస్ఐ క్రాంతి కిరణ్‌తో స్టేషన్ సిబ్బంది విధుల కేటాయింపు, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసులు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.
పోలీస్ సిబ్బందితో నేరుగా మాట్లాడిన ఎస్పీ వారి రోజువారీ విధులు, గ్రామాల సందర్శనలు, బీట్ విధులు, వీపీ ఓ (విలేజ్ పోలీస్ ఆఫీసర్ ) విధుల నిర్వహణ, గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు, రాత్రి గస్తీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి సిబ్బంది తమ పరిధిలోని గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ స్థానిక సమస్యలు, నేర ప్రవృత్తులు మరియు అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం సేకరించాలని సూచించారు.
వీపీ ఓ లు తమకు కేటాయించిన గ్రామాల్లో నిరంతరం అందుబాటులో ఉంటూ, గ్రామస్థులతో సమన్వయం పెంచుకోవాలని, గ్రామంలో జరిగే ముఖ్యమైనపరిణామాలు, నేరాలకు సంబంధించిన సమాచారం మరియు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ఎస్పీ ఆదేశించారు.





రాత్రి గస్తీని మరింత పటిష్టం చేసి, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. డయల్ 112కు వచ్చే అత్యవసర కాల్స్‌పై సిబ్బంది తక్షణమే స్పందించి, బాధితులకు వేగంగా పోలీస్ సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించాలని, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమరవాణా, విక్రయం మరియు వినియోగంపై నిఘా పెంచి, చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. యువతను మాదకద్రవ్యాలకు దూరంగాఉంచేందుకు గ్రామస్థాయిలో నిరంతరం అవగాహనకార్యక్రమాలునిర్వహించాలని తెలిపారు.
పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో భాగంగా మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రజలను కలిసే సమయాన్ని తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ సూచించారు. ఈ సమయంలో ప్రజల సమస్యలను ఓపికగా విని, ఫిర్యాదులపై సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
అదేవిధంగా రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, అతివేగం మరియు ట్రాఫిక్ నిబంధనలపై గ్రామాలు, విద్యాసంస్థలు మరియు ప్రజల్లో నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు.
మహిళలు, బాలల భద్రత, సైబర్ నేరాల నివారణ, ట్రాఫిక్ నియమాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, పోలీస్--ప్రజల మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేయాలని ఎస్పీ సూచించారు.
ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా పోలీసులకు తెలియజేసే విధంగా నమ్మకమైన వాతావరణాన్ని కల్పించాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై సత్వర స్పందన అందిస్తూ బాధితులకు మర్యాదపూర్వకంగా, బాధ్యతాయుతంగా సేవలు అందించాలని సిబ్బందికి ఆదేశించారు.
నేరాల నియంత్రణతో పాటు ప్రజల భద్రతకు నిరంతరం అప్రమత్తంగా ఉండి, విధుల్లో క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పనితీరును ప్రదర్శించాలని ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ సిబ్బందికి సూచించారు.

## జగిత్యాల జిల్లా జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు సీనియర్ జర్నలిస్ట్ గాజుల నాగరాజు తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు

**మిత్రుల ఆర్థిక సహాయానికి ఎదురుచూస్తున్న జర్నలిస్ట్ గాజుల నాగరాజు కరీంనగర్ చల్మెడ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**
గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు...
గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడ్డాడు... జగిత్యాల చికిత్స పొందుతూ పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీ తరలించారు... జర్నలిస్ట్ కోసం ఉమ్మడి జిల్లా మొన్నటి వరకు జర్నలిస్ట్ ల బస్ పాస్... రినివెల్ స్టాంపింగ్... రైల్వే పాస్ తను స్వయంగా తీసుకెళ్లి రెనివెల్ చేయించి జర్నలిస్ట్ ల ఇంటికీ వెళ్ళి స్వయంగా అందించేవారు...
ప్రస్తుతం వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉంది... జగిత్యాల ప్రెస్ క్లబ్ నుండి కొంత డబ్బు ఆర్థిక సాయం చేసిన హాస్పిటల్ ఖర్చులకు సరిపోవడం లేదు. తన భార్య ఇద్దరు ఆడపిల్లలు ఎవరిని సహాయం కొరకు అడగలేని దీన పరిస్థితి



లో ఉన్నారు.వారిని చూసే నాధుడు లేక రోజు వేల రూపాయలు ఖర్చు భరించలేక మానసిక వేదనకు గురవుతున్నారు.
దయచేసి జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లాలోని మిత్రులకు తమకు తోచినంత ఉడత భక్తిగా ఆర్థిక సహాయం చేసి తమ తోటి జర్నలిస్ట్ మిత్రుడు గాజుల నాగరాజు కుటుంబానికి అండగా నిలుద్దాం..

# జగిత్యాలలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:

తెలంగాణ మహిళా చైతన్యానికి ప్రతీక, సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ గారి జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మునిసిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ లు నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ కేవలం ఒక వ్యక్తి కాదని, అణచివేతపై పెల్లుబికిన తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. తన హక్కుల కోసం ధైర్యంగా తిరగబడి, వ్యతిరేకంగా పోరాడి, రైతులు, పేదలు, మహిళల హక్కుల కోసం నిలిచిన వీరనారి ఐలమ్మ అని కొనియాడారు.

రైతులు, పేదలు, మహిళల సాధికారతే లక్ష్యంగా



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రస్థానంలో చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మనకు మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సిర్పల్లి తండా-3 గ్రామస్తుల సమస్యలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణరావు పటేల్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:

కుబీర్ మండలం ఫకీర్ నాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని సిర్పల్లి తండా-3 గ్రామంలో మాజీ శాసనసభ్యులు, ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి భోస్లే నారాయణరావు పటేల్ శనివారం రోజున పర్యటించారు. గ్రామస్తులతో ముఖాముఖి సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ క్రాంతి లాల్ మరియు వార్డు సభ్యులతో కలిసి తండాలో పర్యటించి మౌలిక వసతుల పరిస్థితిని పరిశీలించారు. గ్రామంలో నెలకొన్న రోడ్ల సమస్య, తాగునీటి కొరత, వీధి దీపాలు, డ్రైనేజీ, అంగన్‌వాడీ భవనం, పాఠశాల భవన సమస్యలు, సంక్షేమ పథకాల అమలు తీరుపై గ్రామస్తులతో చర్చించారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణరావు పటేల్ మాట్లాడుతూ తండాల



అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తండాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్తులు తెలిపిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.



గ్రామస్తులు తమ సమస్యలను మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి వినతిపత్రం అందజేశారు. తండాకు బీటీ రోడ్డు, తాగునీటి సౌకర్యం కల్పించాలని, నూతన గ్రామపంచాయతీ భవనం మంజూరు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ క్రాంతి లాల్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్ మార్చాలని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన గడ్డం రాంబాబు యాదవ్



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:

రాబోయే మున్సిపల్ ఎన్నికలలో ఎనిమిదో వార్డుకు సంబంధించిన పోలింగ్ బూత్ మార్చాలని వార్డుకు చెందిన గడ్డం రాంబాబు యాదవ్ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**

పట్టణ పరిధిలోని గతంలోని ఏడవ వార్డు ప్రస్తుత డీలిమిటేషన్ లో భాగంగా ఎనిమిదో వార్డుగా మార్పు చెందిందని .



ఎనిమిదో వార్డుకు చెందిన పోలింగ్ కేంద్రాన్ని తొర్రగుంటపాలెం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నట్లు అభ్యంతరాలు ఉన్నవారు శనివారం సాయంత్రం కల్లా అభ్యంతరాలు తెలియజేయాలని నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని.

ఈ విషయాన్ని పురస్కరించుకొని తొర్రగుంటపాలెం ప్రభుత్వ పాఠశాలలో 8, 9,10 వార్డు లకు సంబంధించి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని. అందువల్ల అక్కడ 3000 మంది వరకు ఓటర్లు వచ్చే అవకాశం ఉన్నందుని. ఓటర్లు తికమక పడే అవకాశం ఉందని.

ఎనిమిదో వార్డు ప్రజలకు తొర్రగుంటపాలెం ప్రభుత్వ పాఠశాల దూరంగా ఉండటమే కాకుండా మహిళలు వృద్ధులకు అసౌకర్యంగా ఉంటుందని. ఎన్నికల అధికారులు ఎనిమిదో వార్డు ఓటర్లకు అందుబాటులో ఉన్న మున్సిపల్ పార్కు 40 సెంట్లు స్థలం లో ఏర్పాటుచేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని. గతంలో ఆ ప్రాంతంలో ఉన్న బూస్టర్ రూమ్ లో ఎన్నికలు జరిగాయని మున్సిపల్ కమిషనర్ కు తెలియజేశానని అన్నారు.

దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ అభ్యంతరాలపై పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని తెలియజేశారు.

# డీఎస్సీపై సీబీఐ విచారణకు సిద్ధం...అయితే ఒక్క షరతు - సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:

అత్యంత పకడ్బందీగా జరిగిన డీఎస్సీపై సీబీఐ విచారణ అంటూ వైసీపీ రాద్ధాంతం చేస్తోంది

సీబీఐపై అంత నమ్మకం ఉంటే మా నుంచి ఒక్క షరతు 2012కు ముందు జగన్ రెడ్డి తన తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ.43 వేల కోట్ల అక్రమాస్తులు కూడా గట్టారని సీబీఐ కేసులు నమోదు చేసింది

ఆ రోజు సీబీఐ కరెక్ట్ కాదంటూ జగన్మోహన్ రెడ్డి కోర్టులో కౌంటర్ దాఖలు చేశారు

బెయిల్ తెచ్చుకుని అప్పటి నుంచి ఇప్పటిదాకా కోర్టులో కేసులు నడుపుతూనే ఉన్నారు

దాదాపు 15 సంవత్సరాలుగా కేసులు నడుస్తూనే ఉన్నాయి...అయినా సీబీఐపై నమ్మకం లేదు

బాబాయ్ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డి దగ్గర నుంచి చాలా మందిని ముద్దాయిల్ని చేశారు..

ఆ కేసులో కూడా సీబీఐ కరెక్ట్ కాదంటూ అందరూ బెయిళ్లు తెచ్చుకుని కోర్టులో కౌంటర్లు దాఖలు చేస్తున్నారు వైసీపీకి నిజంగా సీబీఐపై నమ్మకముంటే మొదట రూ.43 వేల కోట్లు కట్టేయండి

బాబాయి హత్య కేసులో సీబీఐ ముద్దాయిలుగా తేల్చినవారందరినీ కోర్టుకు సరెండర్ చేయండి

సీబీఐ కోర్టుకు తెలిపిన వాస్తవాలను అంగీకరించి, కౌంటర్లను వెనక్కి తీసుకోవాలి ఈ రెండు జరిగిన వెంటనే నేను మా నాయకుడు, సీఎం చంద్రబాబు నాయుడిని ఒప్పించి డీఎస్సీపై సీబీఐ విచారణ వేయిస్తాం

డీఎస్సీ అత్యంత పకడ్బందీగా జరిగింది. సీబీఐ విచారణ జరిపించడానికి మా ప్రభుత్వానికి భయం లేదు..మా లోకేష్ బాబుకీ భయం లేదు 16372 ఉపాధ్యాయ పోస్టుల్లో కానీ, స్పోర్ట్స్ కోటాలో కానీ ఎక్కడా అక్రమాలకు ఆస్కారమే ఇవ్వలేదు

ఐదేళ్ల తర్వాత నిర్వహించిన డీఎస్సీలో 16372 మంది ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందడం చూసి వైసీపీ నేతలు కడుపు మంటతో రగిలిపోతున్నారు డీఎస్సీ పై సీబీఐ విచారణ జరిపి క్లీన్ చిట్ ఇచ్చినా, చివర్లో మాకు నమ్మకం లేదు...విచారణ బాగా జరగలేదని అంటారు

వైసీపీకి నిజంగా నమ్మకం ఉంటే అక్రమాస్తుల కేసుతో పాటు బాబాయి హత్య కేసు విచారణల్లో సీబీఐ తేల్చిన అంశాలను వాస్తవాలు అని ఒప్పుకోవాలి

# సుబ్రహ్మణ్యస్వామి కొండను తవ్వేస్తే చూస్తూ ఊరుకోం!



ఆలయ భూముల పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకోవాలి: మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:

శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన విజ్ఞానగిరి (కుమారస్వామి తిప్ప)పై ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారి కొండను అక్రమంగా తవ్వుతూ ఆక్రమణకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పవిత్రమైన ఆలయ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

శనివారం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సంఘటనా స్థలాన్ని నేరుగా సందర్శించి, బ్రేకర్ యంత్రాలతో కొండను తవ్వుతున్నట్లు పేర్కొంటున్న ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం దేవస్థానం ఈవోకు వినతిపత్రం సమర్పించి, ఆలయ ఆస్తుల పరిరక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

ఈ సందర్భంగా బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, “వేల సంవత్సరాల చరిత్ర కలిగిన



సుబ్రహ్మణ్యస్వామి కొండను సైతం వదలకుండా ఆక్రమణలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు రావడం అత్యంత ఆందోళనకరం. తవ్వకాలకు సంబంధించిన దృశ్యాలు బయటకు వచ్చినప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం బాధాకరం” అని అన్నారు.

ఆలయ సిబ్బంది అక్రమ నిర్మాణాలను అడ్డుకున్నప్పటికీ, తవ్వకాలకు ఉపయోగించిన యంత్రాలను స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఎందుకు ఆలస్యం జరుగుతోందని ఆయన ప్రశ్నించారు. గతంలో ఎంతో శ్రమించి ఆరు ఇళ్లను ఖాళీ చేయించి వినాయకుడి మండపం, పిల్లర్ నిర్మాణాలు చేపట్టిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఇప్పుడు ఎలాంటి అనుమతులు లేకుండా ఆలయ పరిధిలో నిర్మాణాలు, తవ్వకాలు జరుగుతున్నట్లయితే వాటిని వెంటనే నిలిపివేయాలని కోరారు.

“ఆలయ భూములు, పవిత్ర క్షేత్రాల పరిరక్షణ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించకూడదు. అక్రమ తవ్వకాలకు ఉపయోగించిన ట్రాక్టర్లు, యంత్రాలను సీజ్ చేసి, బాధ్యులపై కేసులు నమోదు



చేయాలి” అని ఆయన డిమాండ్ చేశారు.

అలాగే సనాతన ధర్మ పరిరక్షణపై మాట్లాడే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శ్రీకాళహస్తిలోని ఆలయ భూముల పరిరక్షణ అంశంపై దృష్టి సారించాలని బియ్యపు మధుసూదన్ రెడ్డి కోరారు. “శ్రీకాళహస్తి వైపు ఒకసారి చూడండి.. పవిత్ర ఆలయ ఆస్తులను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలి” అని అన్నారు.

అధికారులు తక్షణమే స్పందించి ఆలయ ఆస్తులను పరిరక్షించకపోతే జిల్లా నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన, ధర్నా చేపడతామని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉత్తరాజీ శరవణ కుమార్, కంఠా ఉదయ్ కుమార్, మున్నా రాయల్, బుల్లెట్ జై శ్యామ్ రాయల్, శ్రీవారి సురేష్, తిరుమల చౌదరి, పీఎం చంద్ర, ముని కృష్ణారెడ్డి, సుమతమ్మ, కొట్టే శరవణ, జీవీకే రెడ్డి, గాదిపాకుల కిరణ్, మనీ, గుణ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ పాస్టర్ల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలి: జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్యవేదిక





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కోటగడ్డ గ్రామంలోని పాస్టర్ ఏలీయాజరు (సాంబశివరావు )రివైవ్ చర్చిలో ‘జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్యవేదిక‘ ఆధ్వర్యంలో ఆదివాసీ సేవకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బయ్యారం, గార్ల, ఇల్లందు, కారేపల్లి, గంగారం, కొత్తగూడ, గూడూరు, కేసముద్రం మరియు ములకలపల్లి తదితర ప్రాంతాలకు చెందిన ఆదివాసీ సేవకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు రెవ. కె. నిరీక్షణ రావు మాట్లాడుతూ.. ఆదివాసీ ప్రాంతాల్లో పరిచర్య చేస్తున్న సేవకులకు ఎదురవుతున్న సువార్త పరిచర్య సమస్యల పరిష్కారానికి జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్యవేదిక ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. సేవకులు ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు.

రానున్న రోజుల్లో దేశంలో శాంతి సమాధానాలు నెలకొల్పడంతో పాటు, దేశ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ ప్రార్థన చేయాలని పిలుపునిచ్చారు. క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. మన మనుగడ, జాతి అభివృద్ధి మరియు సమాజ శ్రేయస్సు కోసం ఐక్యంగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు దైవప్రసాద్ గారు సెక్రటరీ ఎలీషా, సలహాదారులు రాజారత్నం, యూత్ ప్రెసిడెంట్ నతానియేలు, ఇల్లందు నియోజకవర్గ ప్రెసిడెంట్ సురేష్, జనరల్ సెక్రటరీ పాల్ రాజు, మహబూబాబాద్ నియోజకవర్గ ప్రెసిడెంట్ ఆనందరావు, ములుగు నియోజకవర్గ ప్రెసిడెంట్ యోహాను, జోన్ బాబు, శాంతయ్య, యోసేపు, జోసెఫ్, కుమార్, ఆంధ్రయ్య లతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన సంఘ కాపరులు, సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:

హాలియా: నాగార్జునసాగర్ నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి ఆదివారం పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. సెప్టెంబర్ 27న హాలియా, నిడమనూరు మండల పరిధిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు హాజరుకానున్నట్లు పర్యటన వివరాలు వెల్లడించాయి. ఉదయం 10 గంటలకు హాలియాలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో పాల్గొంటారు. అనంతరం 11 గంటలకు గుంటిపల్లిలో నూతన వెలుగు కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. ఉదయం 11.30 గంటలకు గుంటిపల్లిలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద నిర్మించిన రహదారి ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటలకు జంగాలవారిగూడెంలో నూతన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించనున్నారు.

అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు జంగాలవారిగూడెంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.

నాగార్జునసాగర్ నియోజకవర్గం నుంచి కుందూరు జయవీర్ రెడ్డి శాసనసభ్యుడిగా కొనసాగుతున్నట్లు ఎన్నికల సంఘం, ప్రజాప్రతినిధుల రికార్డులు



ధృవీకరిస్తున్నాయి.

పర్యటనలో భాగంగా ప్రజలకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు స్థానికంగా చేపట్టిన పనులను పరిశీలించనున్నట్లు సమాచారం.

# చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:



హాలియా: హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా గౌని రాజా రమేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యం, ఆత్మగౌరవం, పోరాట స్ఫూర్తి సమాజానికి ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొంగరాల యేసురాజు, చేరుపల్లి ముత్యాలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్నినో పరిస్తితులలో పంట మార్పిడి ద్వారా కూరగాయల సాగు



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**

బయ్యారం మండలం నామాల పాడు గ్రామం లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ఆదేశాల ప్రకారం మిషన్ వైవిధ్యం కార్యక్రమం ద్వారా పంట మార్పిడి ప్రోత్సాహం: మన జిల్లా డిమాండ్ ప్రకారం పదివేల ఎకరాలలో కూరగాయలు సాగు చేయాల్సి వుంది. కానీ సాగు రెండు వేల ఎకరాలలో సాగు అవుతుంది. సాగు పెంచాలి ఆర్థికంగా ఎదగాలని జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రామ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు.

కూరగాయల సాగుతో లక్షల రూపాయల ఆదాయం గ్రామీణ యువతకు మరియు స్వయం సహాయక సంఘాలకు స్వయం ఉపాధి ప్రభుత్వం ద్వారా పలు రాయితీలు. శనివారం రోజున బయ్యారం మండలం, నామాలపాడు గ్రామంలో వాంకుడోతు దోసిలాల్ సాగు చేస్తున్న కూరగాయల క్షేత్రాన్ని సందర్శించి పలు మేలైన యాజమాన్య పద్దతులు తెలియజేయడం జరిగింది. కాకర సాగుని తాత్కాలిక పందిరి పై సాగు చేస్తూ ఎకరానికి వానాకాలం మరియు యాసంగి సీజన్ లలో 2 లక్షలకు పైగా ఆదాయాన్ని పొందుతున్నారు. ఈ రైతు వరి, మొక్క జొన్న, పత్తి, మిరప పంటలకు ప్రత్యామ్నాయంగా కాకర, చిక్కుడు సాగు చేస్తున్నారు. బయ్యారం మండలం లోని రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. కూరగాయల సాగులో ఎత్తు మడులు, పందిరి సాగు, సేంద్రీయ పద్దతులు, పంట కుంట వంటి మేలైన పద్దతులు పాటిస్తూ సాగు చేస్తున్నారు.

నిత్యం రోగనిరోధక శక్తికి, ఆరోగ్యంగా ఉండటానికి పోషకాలు అందించే టమాట, పచ్చి మిరప, వంగ, బెండ, బీర, సొర, కాకర, దొండ, పొట్ల, మునగ, చిక్కుడు, గోరు చిక్కుడు, దోస, క్యారెట్, బీట్ రూట్, ముల్లంగి, కాబేజీ, కాలీఫ్లవర్, ఆకు కూరలు, కంద, చేమ, ఉల్లి, తదితర కూరగాయలు సాగు చేయాలి. రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన & పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న, మండల వ్యవసాయ అధికారి కె.రాజు, బయ్యారం, రైతులు దోసిలాల్, వెంకటేష్ తదితరులతో పాటు, వ్యవసాయ విస్తరణ అధికారులు, పి. రమేష్, జి.నాగరాజు, బి. రెడ్యా, పి. అఖిల్, యం. డి. ఫయాజ్ పాల్గొన్నారు.

# దొరతనం పై ఎలుగెత్తిన పొలికేక చాకలి ఐలమ్మ.

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**

నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల కేంద్రం లో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 131వ, జయంతి ఉత్సవాలు ఘనంగా పెద్ద కొత్తపల్లి విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక తహసిల్దార్ శ్రీనివాసులు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ భగవేని నరసింహులు హాజరయ్యారు. ముందుగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, జన్మదినం సందర్భంగా విగ్రహ కమిటీ సభ్యులు, ముఖ్య అతిథులు కలిసి కేక్ కట్ చేశారు.

కార్యక్రమములో ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఐలమ్మ జీవిత విశేషాలను, ఆమె తెగువ, పోరాట పటిమను నేటి తరాల వారు అలవర్చుకోవాలని, ఆ స్ఫూర్తితో నేటి మహిళలుచైతన్యవంతులు కావాలని ఆకాంక్షించారు.





ఆనాడు రజాకారులను, దేశ్ముఖ్ దొరల దాష్టికానికి, ఆగడాలకు ఎదురొడ్డి నిలిచిన దీరవనిత ఐలమ్మ అని కొనియాడారు. భూమికోసం, భుక్తి కోసం , వెట్టి చాకిరి విముక్తి కోసం సంఘాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి బీజాలు వేసిన ఐలమ్మ భూపోరాటం చారిత్రాత్మకమైనదని వక్తలు కొనియాడారు.



కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు అల్పాహారం, పండ్లు పంపిణీ చేశారు. తరువాత కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులను ఐలమ్మ విగ్రహ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ చైర్మన్ లింగస్వామి, అలీ అక్బర్, ఇంద్రకంటి పెద్ద బాలస్వామి, సాయిలు, శ్రీనివాసులు, ఆంజనేయులు, ఉమాశంకర్, అలివేల ,రాధ, మణెమ్మ, మశమ్మ, ఇంద్రకంటి చిన్న బాలస్వామి పాల్గొని ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ జిల్లా పాలకవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన తమ్మెర విశ్వేశ్వరరావు, రేగూరి వెంకన్న.

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**

కమిటీ 15 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు శనివారం అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్ ప్రకటించడం జరిగింది. శనివారం పాలకవర్గ ప్రమాణ స్వీకారం లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించి పాలకవర్గ సభ్యులందరికీ ప్రమాణస్వీకారం చేయించి నూతన కమిటీ నీ ఎన్నుకోవడం జరిగింది.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ జిల్లా చైర్మన్గా ఎం వెంకట్ రెడ్డి , వైస్ చైర్మన్గా డాక్టర్ నెహ్రు నాయక్ , కోశాధికారిగా గొర్రె వెంకన్న గౌడ్ మరియు రాష్ట్ర రాష్ట్ర కమిటీకి రావుల రవిచందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది.

ఈ కమిటీలో తొర్రూరు డివిజన్ కి తమ్మెర విశ్వేశ్వరరావు, రేగూరి వెంకన్న జరిగింది.

ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అందరూ కూడా ఏకగ్రీవంగా ఎన్నిక కావటానికి సహకరించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు



తెలియజేయడం జరిగింది.

# చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**

తెలంగాణ సాయుధ పోరాట వీరనారి, ధీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను కురవి మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ముఖ్య అతిథిగా హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ.. పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన చాకలి ఐలమ్మ స్ఫూర్తి చిరస్మరణీయమని అన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ సభ్యులు గొల్లపల్లి రజనీకాంత్ గారు,మండల ఉపాధ్యక్షులు దొంగల జనార్దన్ రెడ్డి, అయ్యగారిపల్లి సర్పంచ్ జక్కుల మాధవినాగన్న, జిల్లా రజక సంఘం అధ్యక్షులు చెన్నూరు వెంకన్నతో పాటు సర్పంచులు, గ్రామ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేట బైపాస్ రోడ్డులో దీపావళి దుకాణాలు అధికారుల సంయుక్త తనిఖీలు: వాస్తవాలు వెలుగుచూసేనా?

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**

చిలకలూరిపేట బైపాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన దీపావళి బాణసంచా దుకాణాలపై జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ, ఫైర్ సేఫ్టీ, లేబర్ మరియు పోలీసు శాఖల అధికారుల బృందం సంయుక్త తనిఖీలు (జాయింట్ ఇన్స్పెక్షన్) చేపట్టింది. అయితే, ఈ తనిఖీల తీరుపై ప్రజల్లో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ తనిఖీల్లో దుకాణదారులు చేస్తున్న భద్రతా లోపాలు, నిబంధనల ఉల్లంఘనల వంటి వాస్తవాలు నిజంగానే బయటపడతాయా? లేక ప్రతి ఏడాదీ జరిగే నామమాత్రపు (యధావిధిగా) తనిఖీల్లాగే మిగిలిపోతాయా? అన్నది తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇటీవలి కాలంలో బొప్పిడి గుడి పక్కన కె ఎస్ ఎస్ ఫైర్ వర్క్ దుకాణం ఘోర అగ్ని





ప్రమాదం ఒకరు మృతి చెందటం దృష్ట్యా స్థానికుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. అధికారులు కేవలం తూతూమంత్రంగా తనిఖీలు చేసి వదిలేస్తే. ఫైర్ సేఫ్టీ ప్రమాణాలను కచ్చితంగా అమలు చేసి, నిబంధనలు పాటించని వారిపై రాజీలేని చర్యలు తీసుకుంటేనే పెను ప్రమాదాలను నివారించగలం.

# చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి జిల్లా రెవెన్యు అధికారి టి .ఏ .వి నాగలక్ష్మి

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**



తెలంగాణ ప్రభుత్వం మరియు కమీషనర్ బి.సి వెల్ఫేర్ ఇచ్చిన సూచనలు మేరకు జిల్లా కలెక్టర్,మహబూబాబాద్ అనుమతితో శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యు అధికారి టి .ఏ .వి నాగలక్ష్మిముఖ్య అతిదిగా పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటంకు పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్బంగా అధికారి మాట్లాడుతూ, తెలంగాణ లో చాకలి ఐలమ్మ చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, ఆమే చూపిన ధైర్య సాహసాలను మరియు స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని, చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సి హెచ్ .సాయిశ్రీజ మరియు వసతి గృహ సంక్షేమ అధికారులు,జిల్లా అధికారులు,ఐ డి ఓ సి కార్యాలయ సిబ్బంది మరియు జిల్లాలోని రజక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# డెంగ్యూ నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రవి రాథోడ్





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**

కొత్తగూడ మండలం గుంజేడు గ్రామంలో సిరబోయిన విక్రాంత్, తండ్రి శ్రీధర్ కి ఈ నెల 21న డెంగ్యూ పాజిటివ్ నిర్ధారణ అయిన నేపథ్యంలో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ శనివారం బాధితుని నివాసాన్ని సందర్శించారు.

ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వరుణ్ తేజ్ మరియు వైద్య సిబ్బందితో కలిసి బాధితుని ఇంటి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఇంటి చుట్టుపక్కల నిల్వ ఉన్న నీటిలో దోమల లార్వా పెరుగుదలను గుర్తించి, వాటిని తొలగించే చర్యలు చేపట్టారు. అలాగే ఇంటిలో మరియు పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ మందును పిచికారీ చేయించారు. చుట్టుపక్కల ఉన్న ఇళ్లలో కూడా దోమల నివారణ మందును స్ప్రే చేయించారు.

ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా మరియు సామూహికంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

కొత్తగూడ మండలంలోని ప్రతి గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి, జ్వరం ఉన్నవారిని గుర్తించి అవసరమైన పరీక్షలు మరియు వైద్య సేవలు అందించాలని మండల వైద్యాధికారి డాక్టర్ వరుణ్ తేజ్ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశించారు.

అదేవిధంగా జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు డెంగ్యూ, మలేరియా మరియు ఇతర సీజనల్ జ్వరాల నివారణలో భాగంగా తమ పరిధిలోని గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి, జ్వర బాధితులను గుర్తించి, అవసరమైన పరీక్షలు మరియు చికిత్స అందించాలని ఆదేశించారు.

ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, ఇళ్లలో మరియు చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, జ్వరం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రవి రాథోడ్ సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి, వైద్య సిబ్బంది మరియు ఇతర ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**





నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం ఎస్పీ కార్యాలయంలో శనివారం చాకలి ఐలమ్మ 131 వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ సంగ్రాం సింగ్ జి పాటిల్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల నిధులు స్పర్శ్ పై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**

కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఈ రోజు కోరుట్ల మండలంలోనిప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు స్పర్శ్ విద్య నిధుల వినియోగంపై రాష్ట్రరిసోర్స్ పర్సన్ మార్గం రాజేంద్రప్రసాద్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం మాట్లాడుతూ విద్యాశాఖ పాఠశాల వారి నిధుల విడుదల చేసినందున వాటి వినియెగంలో ప్రభుత్వ నియమాళిని అనుసరించి ఖర్చు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులువి. గంగాధర్,బి. ఆనందరావు,జోష్ణ,భారీప్రధానోపాధ్యాయులు,సి. ఆర్. పిలు పి. గంగాధర్, దేవేందర్, జ్యోతి,మన్వితలు పాల్గొన్నారు.

# కొల్లాపూర్లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు.



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణంలో శనివారం చాకలి ఐలమ్మ 131వ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ చేసిన వీరోచిత పోరాటాన్ని,ఆమె ధైర్యసాహసాలను స్మరించుకున్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ,సమానత్వం కోసం కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, సర్పంచులు, కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం వారు ప్రతిపాదించిన నూతన పోలింగ్ స్టేషన్ ల ఏర్పాటు పై జరిగిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**

చిలకలూరిపేట పురపాలక సంఘం వారు ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన 48 వార్డులకు చెందిన 96 పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించిన డ్రాఫ్ట్ జాబితాను శుక్రవారం అధికారులు విడుదల చేయడం జరిగింది. డ్రాఫ్ట్ జాబితాపై తమ అభిప్రాయాలను వెల్లడించి, ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని రాజకీయ పార్టీ ప్రతినిధులతో పురపాలక సంఘం కమీషనర్ పి. శ్రీ హరిబాబు గారి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కమీషనర్ ఛాంబర్ లో జరిగిన సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని పలు వార్డులకు సంబంధించిన పోలింగ్ స్టేషన్ల మార్పులపై చర్చించడం జరిగింది. ప్రతి వార్డుకు ఏర్పాటు చేసిన 2 పోలింగ్ స్టేషన్లు సాధ్యమైన మేరకు ఒకే చోట ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. తెలుగు దేశం పార్టీ ప్రతినిధులు మురకొండ మల్లిబాబు, అజహారుద్దీన్ లు 4,5,14,17,31,32,33 వార్డుల పోలింగ్ స్టేషన్ల ఏర్పాటులో మార్పులను ప్రతిపాదించగా, వైస్సార్సీపీకి చెందిన ప్రతినిధులు విడదల శ్రీనివాసరావు, కోటా నాయక్ లు 33,40 వ వార్డులకు సంబంధించిన పోలింగ్

## బద్ది పోచమ్మ ఆలయంలోపల మొదలైన నూతన నిర్మాణ పనులు





**- శ్రీ బద్ది పోచమ్మ ఆలయంలితెలంగాణ గ్రామదేవతా సంప్రదాయానికి ప్రతీకగా నిలిచిన ప్రముఖ పుణ్యక్షేత్రం.**
**- ఈ ఆలయం గురించి ముఖ్యమైన విషయాలు**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**

ప్రాచీన ఆలయం: బద్ది పోచమ్మ ఆలయాన్ని రాష్ట్రకూట రాజు బద్దిగ భూపతి నిర్మించినట్లు పర్యాటక వనరులు పేర్కొంటున్నాయి.ఇదిప్రాచీనశీతలాదేవి ఆలయంగా.కూడా పేర్కొనబడుతుంది. గ్రామదేవతగా విశేషమైన స్థానం: పోచమ్మ తల్లిని స్థానికంగా గ్రామదేవతగా భక్తులు ఆరాధిస్తారు. ఆరోగ్యం రక్షణ, సౌభాగ్యం కోసం అమ్మవారిని ప్రార్థించడం భక్తుల **విశ్వాసంలో ముఖ్యమైన భాగం బోనాల సంప్రదాయం:**

బద్ది పోచమ్మ ఆలయంలో బోనాలు ఘనంగా నిర్వహించడం ప్రత్యేకత. రామనవమి తదితర సందర్భాల్లో రాజన్న ఆలయం నుంచి భక్తులు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకోవడం స్థానిక ఆధ్యాత్మిక సంప్రదాయంలో ముఖ్యమైనది.

**రాజన్న ఆలయానికి సమీపం:** శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సుమారు అర కిలోమీటరు దూరంలోనే బద్ది పోచమ్మ ఆలయం ఉంది. అందువల్ల వేములవాడకు వచ్చిన భక్తులు ఈ బద్ది పోచమ్మను దర్శించుకుంటారు

**చారిత్రకసాంస్కృతిక ప్రాధాన్యం:**

**భక్తుల విశేష ఆదరణ:** బద్ది పోచమ్మ బోనాల సమయంలో వేలాది మంది భక్తులు తరలివచ్చిన సందర్భాలు నమోదయ్యాయి. వేములవాడ రాజన్న క్షేత్రానికి సమీపంలో కొలువైన శ్రీ బద్ది పోచమ్మ తల్లి ఆలయం భక్తి, సంప్రదాయం, చరిత్రకు ప్రతీకగా నిలుస్తోంది. గ్రామదేవతగా కొలిచే పోచమ్మ తల్లిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. బోనాల ఉత్సవాలు, స్థానిక ఆచారాలు ఈ ఆలయానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి

## బీరం హర్షవర్ధన్ రెడ్డిని పరామర్శించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి రోజా

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గశీ సింగోటం లో పితృవియోగంతో బాధలో ఉన్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గారిని శనివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (YSRCP) నగిరి మాజీ మంత్రి ఆర్కే రోజా పరామర్శించారు.కొల్లాపూర్నియోజకవర్గం, సింగోటంలోని బీరం హర్షవర్ధన్ రెడ్డి గారి ఇంటికి వెళ్లి వారి తండ్రి దివంగత బీరం లక్ష్మారెడ్డి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు



ఉన్నారు.

## నరసరావుపేటలో జెడ్పీ కార్యాలయం ప్రారంభం

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**



జిల్లా ప్రజా పరిషత్ నిధులతో జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధిలోకి తీసుకువెళ్తామని జిల్లా కలెక్టర్, జెడ్పీ ప్రత్యేక అధికారి కృతిక శుక్ల ప్రకటించారు.నూతన జిల్లాలకు జిల్లా ప్రజా పరిషత్ ఏర్పాటు కాగా, పల్నాడు జిల్లా లోనూ జిల్లా ప్రజా పరిషత్ శుక్రవారం ఏర్పాటైంది. నూతనంగా ఏర్పాటైన పల్నాడు జిల్లా ప్రజా పరిషత్ కు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ప్రత్యేక అధికారిగా నియమితులయ్యారు. ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల కాగానే స్థానిక ఎండిఓ కార్యాలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ప్రజా పరిషత్ నూతన జిల్లా కార్యాలయాన జెడ్పీ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారు. కార్యక్రమంలో అధికారులు, ఉమ్మడి కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్.టి.సి బస్టాండ్ రూపురేఖలు మార్చే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. ప్రత్తిపాటి



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**

తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘమైనటువంటి కార్మిక పరిషత్ యూనియన్ టి.యన్.టి.యు.సి. ఆధ్వర్యంలో చిలకలూరిపేట ఏపీ.ఎస్.ఆర్.టి.సి. బస్టాండ్ లో 20 సీలింగ్ ఫ్యాన్లు 30 పూల కుండీలను మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా బస్ స్టాండ్ డి.యం కి అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా డి.యం కార్యాలయంలో సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ చిలకలూరిపేట బస్టాండ్ రూపురేఖలు మార్చటానికి ప్రత్తిపాటి ఎంతో దోహదం చేస్తున్నారని యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, రాష్ట్ర టి.యన్.టి.యు.సి. ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు, కార్మిక పరిషత్ టి.యన్.టి.యు.సి. యూనియన్ డిపో సెక్రటరీ అద్దంకి వరప్రసాదరావు, డి.యం వేణు, కమిటీ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## తొలిసారి రాజమహేంద్రవరంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు-మంత్రి కందుల దుర్గేష్

**-సెప్టెంబర్ 27న రాజమండ్రితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల నిర్వహణ**
**-ఏఐ టెక్నాలజీతో ఏపీ టూరిజంలో కొత్త శకం..**
**2027 గోదావరి పుష్కరాలే లక్ష్యంగా 'ది గోదావరి కాల్స్' ప్రచారం**
**-సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, క్రియేటర్లతో.. ఏపీ టూరిజంపై ప్రత్యేక ప్రచారం**
**-కేరళ కోవాళం తరహాలో ఏపీ తీరంలో వెల్ నెస్ సెంటర్లు - ఆయుర్వేదం, యోగాలకు పెద్దపీట**
**-పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదాతో ఊతం..**
**సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల చొరవతో ఏపీలో క్యూ కడుతున్న ఇన్వెస్టర్లు..వారి నాయత్వంలో మారుతున్న ఏపీ పర్యాటక రూపురేఖలు**
**-కేంద్రంతో సత్సంబంధాలు, భారీ ప్రాజెక్టుల సాధన..**
**తిరుపతి, విశాఖలను గ్లోబల్ టూరిజం హబ్‌లుగా మారుస్తున్నామని పేర్కొన్న మంత్రి దుర్గేష్**

**అమరావతి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 26:**

రాజమహేంద్రవరం వేదికగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. రాజమహేంద్రవరంలోని హుకుంపేట కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ అంతర్జాతీయ పర్యాటక దినోత్సవ వేడుకల వివరాలను వెల్లడించారు. కేవలం రాజమండ్రిలోనే కాకుండా రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలోనూ ఈ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంజీరా హోటల్ వేదికగా జరగనున్న ఈ అంతర్జాతీయ పర్యాటక దినోత్సవ వేడుకలకు జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని అన్నారు.. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల దిశానిర్దేశంలో పర్యాటక రంగానికి సంబంధించి కొత్త కార్యాచరణతో 'రాజమండ్రి డిక్లరేషన్'ను ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

**సాంకేతికతతో పర్యాటకాభివృద్ధి - ఏఐ టెక్నాలజీ జోడంపు**

ఇప్పటివరకు సాంప్రదాయ పద్ధతుల్లో సాగిన పర్యాటకాభివృద్ధిని, ఇకపై పూర్తిగా సాంకేతిక ఆధారితంగా మారుస్తున్నట్లు మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు.

**ఎక్స్ ప్లర్జర్ సంస్థతో ఒప్పందం:**

రాష్ట్రంలోని 130 పర్యాటక ప్రాంతాల్లో 130 భాషల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ ద్వారా ఆయా ప్రాంతాల సమాచారాన్ని, ప్రాశస్త్యాన్ని పర్యాటకులకు అందుబాటులోకి తెస్తున్నట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఆదివారం శ్రీకారం చుట్టనున్నట్లు పేర్కొన్నారు.

**ఇన్ఫ్లుయెన్సర్లు, క్రియేటర్ ల ద్వారా ప్రచారం:**

పర్యాటక ప్రాంతాలకు వచ్చే యాత్రికులు ఒకటి రెండు రోజులతో సరిపెట్టకుండా, మూడు నాలుగు రోజులు అక్కడే ఉండేలా ఆకర్షించేందుకు క్రియేటర్లతో, ఇన్ఫ్లుయెన్సర్లతో ప్రత్యేక డాక్యుమెంటరీలు చేయించి ప్రదర్శించనున్నామన్నారు. ఈ నేపథ్యంలో మంత్రి దుర్గేష్ పర్యాటకశాఖాధికారులతో కలిసి రాజమహేంద్రవరం నుండి హాఫ్ ఆన్ హాఫ్ ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సులను అధికారికంగా జెండా ఊపి ప్రారంభించారు. ఆ బస్సుల్లో ఇన్ఫ్లుయెన్సర్లు రాజమహేంద్రవరం సమీపంలోని వివిధ పర్యాటక ప్రాంతాలను సందర్శించి మంచి రీల్స్ తయారు చేసి విశ్వవ్యాప్తం చేస్తారని తెలిపారు. పర్యాటక ప్రాంతాల ప్రచారంలో సోషల్ ఇన్ ఫ్లూయెన్సర్ల పాత్ర కీలకం అన్నారు. ఈ ప్రాంతంలో జరిగే పర్యాటకాభివృద్ధి ప్రతి ఒక్కరికీ తెలియజేయాలన్నారు. అంతేగాక గోదావరి మాతకు ఇచ్చే హారతిని తిలకించాలన్నారు.

**క్రూజ్,కారవాన్ టూరిజం:**

సముద్రంలో కార్డెలియా క్రూజ్ ను విశాఖ-చెన్నై-పాండిచ్చేరి మధ్య ఇప్పటికే ప్రారంభించామన్నారు. అలాగే కాకినాడ తీరం నుండి హోప్ ఐల్యాండ్, కోరింగ, గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో మరో రివర్ క్రూజ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కారవాన్ టూరిజం,



హోమ్ స్టేలు, టెంట్ సిటీలతో వినూత్నంగా ముందుకు వెళ్తున్నామన్నారు.

**రూ.430 కోట్లతో కేంద్ర ప్రభుత్వ సహకార ప్రాజెక్టులు**

కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్రానికి 8 పర్యాటక ప్రాజెక్టులకు రూ.428 కోట్ల నిధులు మంజూరయ్యాయని అన్నారు. వాటిలో స్వదేశీ దర్శన్ 2.0 క్రింద సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ. 97.52 కోట్లు,బొర్రా గుహలకు రూ. 29.87 కోట్లు,సాస్కి క్రింద అఖండ గోదావరి పునరుద్ధరణకు రూ. 94.44 కోట్లు, గండికోట అభివృద్ధికి రూ. 77.91 కోట్లు, ప్రసాద్ స్కీమ్ కింద అన్నవరం దేవస్థానానికి రూ. 25.32 కోట్లు, సింహాచలంకు రూ. 54.04 కోట్లు, అదే విధంగా సీబీడీడీ క్రింద అహోబిలం స్పిరిచువల్ ఒడిస్సీకి రూ. 24.96 కోట్లు, నాగార్జున సాగర్ బౌద్ధ సర్క్యూట్‌కు రూ. 25 కోట్లు మంజూరు అయ్యాయని, యుద్ధప్రాతిపదికన పర్యాటక అభివృద్ధి చేస్తున్నామన్నారు.బొర్రా గుహల్లో లైట్ అండ్ సౌండ్ షోలు, పర్యాటక ప్రాంతాల్లో 3, 5, 7 స్టార్ హోటళ్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు.ఇవే గాక ప్రసాద్ స్కీం క్రింద అరసవిల్లి దేవాలయాన్ని కేంద్ర సహకారంతో మరింత అభివృద్ధి చేయడానికి చర్యలు ప్రారంభించామన్నారు. తిరుపతి, విశాఖపట్నంను అంతర్జాతీయ స్థాయి ప్రధాన పర్యాటక గమ్యస్థానాలుగా తీర్చిదిద్దడానికి కేంద్రం అంగీకరించిందని స్పష్టం చేశారు.కేరళ కోవాళం బీచ్ తరహాలో ఏపీలోని సుదీర్ఘ సముద్ర తీరంలో వెల్ నెస్ సెంటర్ల (ఆయుర్వేదం, యోగా) ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

**రుషికొండ ప్యాలెస్ వినియోగంపై త్వరలోనే తుది నిర్ణయం**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల ఆమోదంతో రుషికొండ ప్యాలెస్ వినియోగంపై త్వరలోనే తుది నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. కేబినెట్ సబ్ కమిటీ నివేదిక ఆధారంగా, సీఆర్‌జెడ్ (జ=) నిబంధనలకు లోబడి విశాఖలో గ్రామసభ నిర్వహించిన అనంతరం భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందన్నారు. తాజ్ గ్రూప్, లీలా హోటల్ గ్రూప్, అట్మాస్ఫియర్ కోర్ వంటి ప్రతిష్టాత్మక గ్రూప్ హోటల్స్ ముందుకు వచ్చాయని, పెట్టుబడిదారుల ఆసక్తి మేరకు తగిన నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. గత పాలకులు రుషికొండ ప్యాలెస్‌ను ఇష్టారీతిన నిర్మించారని, వ్యక్తిగత వినియోగం కోసం అత్యంత విలాసవంతంగా నిర్మించారని విమర్శించారు. వీలైనంత త్వరగా రుషికొండ ప్యాలెస్‌లు వినియోగానికి తెస్తామని స్పష్టం చేశారు.. రుషికొండ ప్యాలెస్ ను ఆతిథ్యరంగానికి వినియోగించేలా చర్యలు చేపడతామన్నారు. గతంలో రుషికొండ రిసార్టు ద్వారా ఏటా రూ.15 కోట్లు ఆదాయం వచ్చేదని, గత ప్రభుత్వ నిర్వాకం వల్ల పర్యాటకశాఖ ఆదాయం కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు..రుషికొండపై ఉన్న 9 ఎకరాల్లో 7.5 ఎకరాలు సీఆర్‌జెడ్‌లో ఉండగా, కేవలం 1.5 ఎకరాల్లోనే నిర్మాణాలు చేపట్టే అవకాశం ఉందని స్పష్టం చేశారు..

**2027 గోదావరి పుష్కరాల ఘన నిర్వహణ**

2027లో జరగబోయే గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా, అద్భుతంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు.పుష్కరాలకు కర్టెన్ రైజర్‌గా అంతర్జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా 'ది గోదావరి కాల్స్' కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రాళ్లబండి సుబ్బారావు, రాజరాజనరేంద్రుడు, ఆదికవి నన్నయ్య తదితరుల స్మరణతో తెలుగు కళా వైవిధ్యాన్ని ప్రదర్శించబోతున్నట్లు చెప్పారు. బ్రిడ్జిలంకలో టెంట్ సిటీలు, వాటర్ ఫ్రంట్ గేమ్స్, మరియు పోలవరం ప్రాజెక్టు సమీపంలోని గిరిజన ప్రాంతాల్లో ఎకో టూరిజంను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**త్వరలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక రోడ్ షోలు..**

సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడం వల్ల ఇన్వెస్టర్లు ముందుకు వస్తున్నారని, ల్యాండ్ అలాట్ మెంట్ పాలసీ ద్వారా పారదర్శకంగా భూములు కేటాయిస్తున్నామని మంత్రి దుర్గేష్ తెలిపారు. త్వరలోనే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక రోడ్ షోలు నిర్వహించి పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం కల్పిస్తామన్నారు.

రాజమహేంద్రవరం సమీపంలోని పిచ్చుకలంకలో ఒబెరాయ్ హోటల్ ఏర్పాటు చేసేందుకు సుముఖంగా ఉందని తెలిపారు. అలాగే అనపర్తికి చెందిన వ్యక్తి ఫిల్మ్ స్టూడియో, స్టార్ హోటల్, రిసార్ట్ ఏర్పాటుకు ముందుకు రాగా.. చైతన్యరాజు, గండి భాస్కర్ రావు సొంత స్థలంలో రిసార్ట్ ఏర్పాటు చేస్తున్నారని వెల్లడించారు.

**ఎకో టూరిజం ఎంఓయూలు**

ఎకో టూరిజంను మరింత అభివృద్ధి చేసే దిశగా వివిధ శాఖలతో ప్రత్యేకంగా అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంటున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు.

ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన ఇండియన్ టూర్ ఆపరేటర్స్ అసోసియేషన్ కార్యక్రమం వల్ల దేశవ్యాప్తంగా పలువురు ఇన్వెస్టర్లు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారని, కొత్తగా ఎంఓయూలు కూడా చేసుకుంటున్నామని పేర్కొన్నారు..

**కళారంగానికి పునరుజ్జీవం - నంది అవార్డుల ప్రదానోత్సవం**

నిరాదరణకు గురైన కళారంగానికి కూటమి ప్రభుత్వం పూర్వవైభవం తెస్తోందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. డిసెంబర్‌లో విజయవాడ లేదా అమరావతిలో నంది ఫిల్మ్ అవార్డులు, తిరుపతిలో నంది టీవీ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.జనవరిలో తెనాలిలో నంది నాటకోత్సవాలను వైభవంగా నిర్వహించడంతో పాటు నాటకరంగ కళాకారులకు కందుకూరి పురస్కారాలు అందిస్తామన్నారు.ఇప్పటికే చాలామంది కవులు, కళాకారులను ఉగాది పురస్కారాలతో పాటు బోయి భీమన్న, గుర్రం జాషువా, గిడుగు రామమూర్తి పంతులు వంటి మహానుభావుల పేరిట అవార్డులు అందజేసి సత్కరించమన్నారు.

కూటమి ధర్మం పాటిస్తూనే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ

కూటమి ధర్మాన్ని పాటిస్తూనే అక్టోబర్‌లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తామన్నారు. ఇప్పటికే పార్టీలకు విడిగా, కూటమికి విడిగా సమన్వయ కమిటీలు ఏర్పాటయ్యాయని, తరుచూ ఆ భేటీల్లో పాల్గొని బలబలాలు చర్చిస్తున్నామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు.

వివాదాలపై స్పష్టత:

ఉండ్రాజవరంలో వంగవీటి మోహనరంగా విగ్రహ ఏర్పాటుపై స్పందిస్తూ, అందరికీ ఆమోదయోగ్యమైన మెరుగైన స్థలాన్ని గుర్తించామని, ఇందులో ఎలాంటి వివాదం లేదని తేల్చిచెప్పారు.

రాజమహేంద్రవరంలో రిజర్వ్ దళాల శిక్షణ పూర్తి

రాజమహేంద్రవరంలో 138 మందితో కూడిన ఇండియన్ రిజర్వ్ దళానికి కఠినమైన శిక్షణ పూర్తయిందని మంత్రి దుర్గేష్ తెలిపారు. సైబర్ క్రైమ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతిక అంశాలతో పాటు, చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మానవ విలువలపై శిక్షణ పొందారని, రేపటి నుండే వారు విధుల్లోకి చేరతారని వెల్లడించారు.

## రఘుపతి పేటలో పేరుకు మాత్రమే గ్రామసభ హాజరు కానీ గ్రామ సర్పంచ్.

**- ప్రజలకు అందుబాటులో లేని సర్పంచ్...**
**- ఇందుకేనా ఏకగ్రీవంగా ఎన్నుకున్నది..?**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**

కల్వకుర్తి మండలం రఘుపతి పేట గ్రామంలో గ్రామ సభ అని వార్డు సభ్యులకు సమాచారాన్ని అందించి గ్రామ సర్పంచి ఈ సభకు హాజరు కాకపోవడం చర్చనీ అంశంగా జరిగింది. గ్రామానికి ఎన్నిసార్లు అధికారులు వచ్చినా గ్రామ సర్పంచి ప్రజలకు అందుబాటులో లేకుండా తమ సొంత పనులకు విలువ ఇవ్వడం జరుగుతున్నది. గ్రామంలో ఉన్న సమస్యలన్నీ పట్టించుకునే నాధులు లేరని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సభ అని వార్డు సభ్యులు అడగగా మా ఇష్టం వచ్చినప్పుడు పెట్టుకుంటాం మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి ఐదు సంవత్సరాల వరకు మా ఇష్టం ఏం చేస్తారో చేసుకోండి ఎవరు ఏం చేయలేరు. వార్డు సభ్యులను భయాందోళనకు గురి చేస్తున్నారు. గ్రామానికి సంబంధించిన ఏ సమస్యలు కూడా అడగకూడదని ఒక వార్డ్ సభ్యులు గ్రామ సర్పంచ్



కి వత్తాసు పలుకుతూ ఎవరికీ చెప్పుకో ఎవరు ఏం చేయలేరు అన్ని విమర్శించడం జరిగింది. గ్రామంలో ఉన్న సమస్యలన్నీ వార్డు సభ్యులు మరియు గ్రామ యువకులు గ్రామ అభివృద్ధి కొరకు అడుగుతే ఒక నాయకుడిని అండదండతో గ్రామపంచాయతీకి వచ్చిన నిధులను అన్ని గ్రామానికి ఖర్చు చేయకుండా వాళ్ళ సొంత అవసరాల కొరకు గ్రామపంచాయతీ నిధులు వాడుకోవడం జరుగుతున్నది. గ్రామ ప్రజలు యువకులు అడుగుతే మేము చెయ్యం ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని ఒక గ్రామ సర్పంచికి ఒక వార్డు సభ్యుడు వత్తాసు పలుకుతూ



జరుగుచున్నది. ప్రజల సమస్యలు అడగాలన్న ఇక్కడ సర్పంచ్ ఉన్నారా లేరా అని ప్రజలు మండిపడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. నెల రోజుల కింద వనమహోత్సవ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ అధికారులు ఈ కార్యక్రమానికి హాజరైన ఇక్కడ ఒక గ్రామ సర్పంచి అయి ఉండి కూడా పాల్గొనకపోవడం చాలా బాధాకరమైన విషయం అధికారులు వెంబడే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఆత్మకూరు(ఎం)మండలంలో పోషణ మాసం కార్యక్రమం

**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు26/ట్రైనెట్ న్యూస్:**
యాదాద్రిభువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో " పోషణ మాసం" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా ఆత్మకూరు (ఎం)సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్,మాట్లాడుతూ గర్భిణీలు ప్రతిరోజు ఆకుకూరలు, గుడ్డు, పాలు క్యారెట్ అన్ని రకాల కూరగాయలు తినాలని చెప్పారు.అందులోనే అధిక పోషకాపదార్థాలు ఉంటాయాని తల్లులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో భాగంగా అన్నప్రాసన చేసినారు.మోత్కూరు సిడిపిఓ వి.నాజీ,సూపర్ వైజర్, సీహెచ్ఓ,హెచ్ వి,ఏపీఓ,



అంగన్వాడీ టీచర్స్, ఆశాకార్యకర్తలు,అంగన్వాడీ ఆయాలు,తల్లులు,తదితరులు పాల్గొన్నారు.

## సామర్లకోట రైల్వే స్టేషన్ లో 'స్వచ్ఛత హి సేవా' కార్యక్రమం



**'ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**
భారతీయ రైల్వే ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవా - 2026 కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 15 వరకు జరగనున్నాయి. ఇందులో భాగంగా శని వారం సామర్లకోట జంక్షన్ రైల్వే స్టేషన్ లో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు మరియు గేమ్స్ ఆడించారు.ఈ కార్యక్రమంలో సుమారు 20 మంది పాల్గొన్నారు. డాక్టర్ శ్రీలక్ష్మి, స్టేషన్ మేనేజర్ రమేష్, హెల్త్ ఇన్స్పెక్టర్ కళ్యాణి, సీనియర్ నర్సింగ్ సూపరిడేంట్, డిపార్ట్మెంట్ల స్టాఫ్, మరియు కాంట్రాక్ట్ స్టాఫ్ పాల్గొని స్టేషన్ ను శుభ్రం చేశారు.

## జగన్మోహన్ రెడ్డి గారు సర్ ప్రక్రియపై మాట్లాడిన మాటలపై విరుచుకుపడిన శాసనమండలి సభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ గారు...



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**
జగన్మోహన్ రెడ్డి గారు ఈరోజు మీ ఆ ఖాతాలో సర్ ప్రక్రియలో అధికారంలో ఉన్న పార్టీ అధికార దుర్వినియోగం చేసిందని పోస్ట్ చేశారు. సర్ ప్రక్రియలో అధికార పార్టీ దుర్వినియోగం చేసిందని చెప్పిన మీరు మాట్లాడిన మాటలు ఎంత సత్య దూరమో మీరు మీ పార్టీ కి సంబంధించిన ఎమ్మెల్సీ అప్పిరెడ్డి గారి చేత సర్ ప్రక్రియ ప్రకారం తయారు చేసిన ఓటర్ లిస్ట్ ప్రకారమే లోకల్ బాడీ ఎన్నికలు జరపాలని చెప్పి హైకోర్టులో రిట్ వేశారు. అక్కడేమో సర్ ప్రక్రియ ప్రకారం తయారు చేసిన ఓటర్ లిస్ట్ ప్రకారం ఎన్నికలు జరపాలని హైకోర్టులో రిట్ వేయించి మరలా ఇప్పుడు అధికార పార్టీ అధికారం దుర్వినియోగం చేసిందని చెప్తున్నారు. దీని మీద మీకు ఒక క్లారిటీ లేదా అని అడుగుతున్నాను అన్నారు .
గత ఎన్నికలప్పుడు మీరు ఆడింది ఆట,పాడింది పాటగా ఉంటదని ఆరోజు సపోర్ట్ ఇచ్చారా . ఈరోజు బండి తిరగబడే సరికి మరలా ఇంకొక రకమైన స్టాండ్ తీసుకుంటున్నారా?
చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాని కమిటీ లోనుండి తొలగిస్తూ లోక్ సభలో, రాజ్యసభలో పరీక్ష రాసే వాడే ఇన్విజిలేటర్ ని నియమించు కుంటున్నాడు అనే విషయం మీకు తెలిసే ఆ రోజు మద్దత్తు ఇచ్చారు కదా . మరి ఈరోజు ఆ మాట ఇప్పుడు ఎందుకు అంటున్నారు.ఇప్పుడు కొత్తగా ఏమైందని ఎప్పటికి ఏది అవసరమైతే అదేనా మాట్లాడేది అని ప్రశ్నించారు .
మీరు ఎప్పుడూ కూడా ప్రజలకు ఏది మేలు జరుగుతుందో అది చేయరు.మీ స్వప్రయోజనాలు నెరవేర తాయనే ఉద్దేశంతో ఆరోజు మీరు సపోర్ట్ ఇచ్చారు.ఈరోజు సర్ ప్రక్రియలో అధికార దుర్వినియోగం జరిగిందని కొత్త పల్లవి అందుకున్నారు కోర్టులోనేమో సర్ ప్రక్రియ ప్రకారం ఎన్నికలు జరుపమంటారు. బయటకు వచ్చేమో అధికార పార్టీ అధికార దుర్వినియోగం చేశారని అంటారు దీనికి మీరు సమాధానం చెప్పాలని అన్నారు.?
ఇంతకు పూర్వం ఓటర్ లిస్టు ప్రకారం కాకుండా సర్ ప్రక్రియతో తయారు చేసిన ఓటర్ లిస్ట్ ప్రకారం ఎన్నికలు జరపాని హైకోర్టులో అడుగుతున్నారు కదా దాని భావం ఏంటి ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం సర్ ప్రక్రియ చాలా చక్కగా నిర్వహించిందని ఎలక్షన్ కమిషన్ కి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిందని మీ ఉద్దేశం ఆ ఉద్దేశంతోనే కోర్టులో రిట్ వేశారు.
మీరు గందరగోళం లో ఉన్నారు ప్రజలను కూడా గందరగోళం లో పడవేయాలని చూస్తున్నారు మీ తప్పులను కప్పిపుచ్చుకోవడం కోసం ఈ రకమైన మాటలు మాట్లాడుతూ ఉన్నారు ఇది కరెక్ట్ కాదు అని హితవు పలికారు.

## విద్యార్థుల్లో పర్యాటక రంగంపై అవగాహన పెంపొందించాలి

## ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి పోటీలు







**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**
ప్రపంచ పర్యాటక దినోత్సవం–2026ను పురస్కరించుకుని నిర్మల్ జిల్లాలోని యువ పర్యాటక సంఘం విద్యార్థులకు జిల్లా స్థాయి వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలు శనివారం నిర్వహించారు.
"డిజిటల్ ఎజెండా అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టు రీడిజైన్ టూరిజం" అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీల్లో జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి ఎంపికైన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.
పర్యాటక రంగంలో డిజిటల్ సాంకేతికత, కృత్రిమ మేధస్సు వినియోగంతో చోటుచేసుకుంటున్న మార్పులు, నూతన అవకాశాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడం, వారిలో సృజనాత్మకతను వెలికితీయడం పోటీల ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. విద్యార్థులు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖన పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు.
ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, జిల్లా పర్యాటక నోడల్ అధికారి శ్రీకాంత్ రెడ్డి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు పర్యాటకం, సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మకతపై ఆసక్తి పెంపొందించుకోవాలని అధికారులు సూచించారు. భవిష్యత్తులో పర్యాటక రంగ అభివృద్ధిలో యువత చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.
కార్యక్రమంలోసంబంధితపాఠశాలలప్రధానోపాధ్యాయులు, యువ పర్యాటక సంఘం సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిగ్మా' ట్రైలర్ చాలా ఎంటర్టైనింగ్‌గా ఉంది. సందీప్ కిషన్ సినిమాలు వెరైటీగా ఉంటాయి. సంజయ్ వాళ్ల నాన్నగారిలా గొప్ప స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నాను. 'సిగ్మా' ఖచ్చితంగా సూపర్ హిట్ అవుతుందని నమ్ముతున్నాను: ప్రీరిలీజ్ ఈవెంట్‌లో మెగాస్టార్ చిరంజీవి

**'ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**
సందీప్ కిషన్ యాక్షన్-అడ్వెంచర్ హీస్ట్ కామెడీ ఎంటర్టైనర్ 'సిగ్మా'. ఈ సినిమాతో జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఫారియా అబ్దుల్లా హీరోయిన్. ప్రతిష్టాత్మక లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన ఈ చిత్రంపై ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. కోస్తాంధ్ర, తెలంగాణలో మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ లిమిటెడ్ ఈ చిత్రాన్ని విడుదల చేస్తుండగా, సీడెడ్ ప్రాంతంలో ఎస్వీసీ సినిమా విడుదల చేస్తుంది. అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది.
ప్రీరిలీజ్ ఈవెంట్ లో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ...అందరికీ నమస్కారం. నేను నేరుగా కాకా షూటింగ్ నుంచి వస్తున్నాను. ఏడు గంటల వరకు షూటింగ్ అయింది. త్వరగా ఫినిష్ చేయండి, ఈవెంట్‌కి వెళ్లాలని చెప్పాను. అక్కడ అందరూ రెస్ట్ తీసుకోవచ్చు కదా అని అన్నారు. వాళ్ల పాయింట్ ఆఫ్ వ్యూలో అది కరెక్టే. కానీ నేను మాత్రం ఒక వేడుకకు రావడం బాధ్యతగా ఫీల్ అవుతాను. ఇలాంటి యువ ప్రతిభావంతులు సినిమా చేసిన అది ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేటప్పుడు ఎంతోకొంత వాళ్లకి ఉపయోగపడాలని, వాళ్లకు ఉత్సాహాన్ని ఇచ్చే నాలుగు మాటలు చెప్పాలనే భావన నాకు కలుగుతుంది. నాకు ఎప్పుడూ కూడా ఒక వేడుకకు రావడం శ్రమ కాదు, అది ఒక బాధ్యత అనిపిస్తుంది. సందీప్ నన్ను చాలా ఇష్టపడతాడు. తను మా కుటుంబ సభ్యుడిలాంటివాడే. తనతో నాకు చాలా అనుబంధం ఉంది. నాకు సంజయ్, సందీప్ పట్ల ఇష్టం ఉంది. సంజయ్ తాతగారు నాకు 'చట్టానికి కళ్లులేవు', 'దేవాంతకుడు' లాంటి అద్భుతమైన చిత్రాలు ఇచ్చారు. ఆయన మనవడు డైరెక్ట్ చేస్తున్నాడు అంటే కచ్చితంగా ఈ వేడుకకు రావాలనిపించింది. అలాగే విజయ్ సినిమాలకు కూడా మేము ముహూర్తానికి వెళ్లడం జరిగింది. అలాంటి కుటుంబంలో ఒక పిల్లవాడు ఒక సినిమా చేస్తున్నాడు అంటే ఆ వేడుకకు రావడం నాకు చాలా సంతోషం. సంజయ్‌ని చూస్తే విజయ్‌ని చూసినట్టుగా ఉంటుంది. తను ఎందుకు హీరో కాకూడదు అని అడిగినప్పుడు, నాకు దర్శకత్వం, రచన అంటే ఇష్టం అని చెప్పాడు. అది వాళ్ల తాతగారు, నాన్నమ్మ ద్వారా వచ్చుంటుంది. సంజయ్ తాతగారు, గారి లాగే సంజయ్ కూడా తన ప్యాషన్ తో డైరెక్షన్‌లో ఉన్నత స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నాను. దానికి ఈ రోజు నాంది అని భావిస్తున్నాను. అక్టోబర్ 2న రిలీజ్ అవుతున్న ఈ సినిమా అద్భుతంగా విజయం సాధించాలని కోరుకుంటున్నాను. ఈ మధ్యకాలంలో కంటెంట్ బాగుంటే ప్రతి సినిమాని ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. ఈ మధ్యకాలంలో 'బరువుడి' గొప్ప విజయాన్ని సాధించింది. అదే పరంపరలో 'సిగ్మా' కూడా చాలా పెద్ద విజయం సాధిస్తుందని నమ్ముతున్నాను. సందీప్ చాలా వెరైటీ సినిమాలు చేస్తుంటాడు. తనని చూస్తుంటే యంగర్ డేస్‌లో నన్ను నేను చూసుకున్నట్టుగా అనిపిస్తుంది. తను కంటెంట్‌ని సెలెక్ట్ చేసుకోవడంలో చూపే శ్రద్ధ చాలా బాగుంటుంది. ప్రతి ఒక్కరూ తమ ప్రత్యేకతను నిరూపించుకోవాలి. అప్పుడే గుర్తింపు వస్తుంది. 'సిగ్మా' అంటే తనకు నచ్చింది చేసే వ్యక్తి. బహుశా ఇందులో హీరోది అలాంటి క్యారెక్టర్. అందుకే ఆ జెన్-జీ జనరేషన్ కి అర్థమయ్యేలా, వాళ్ల భాషలోనే అలాంటి ఒక యంగ్ డైరెక్టర్ సినిమాకి 'సిగ్మా' అనే టైటిల్ పెట్టారని నేను అనుకుంటున్నాను. ఇది చాలా కొత్త ఆలోచన. ట్రైలర్ చూస్తుంటే చాలా ఎంటర్టైనింగ్‌గా ఉంది. చాలా హుషారుగా ఉంది. ఈ సినిమా ఫస్ట్ కాపీ నాకు చూపించాలని కోరుకుంటున్నాను.ఫరియా ఒక సందర్భంలో స్టేజ్ మీద నాతో డాన్స్ చేయించింది. ఆ వీడియో ప్రేక్షకులకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది. లైకా ప్రొడక్షన్స్‌కి కంగ్రాచులేషన్స్. మైత్రి మూవీ మేకర్స్ ఒక సినిమా చేస్తే అది సూపర్ హిట్. ఈ సినిమా కూడా హిట్ చేసి నిర్మాతలకు మంచి డబ్బులు వచ్చేలాగా చూడాలని కోరుకుంటున్నాను. తమన్ ఎప్పుడు కూడా నా మనసులో ఉంటాడు. కాక ఆల్రెడీ ఫస్ట్ ఆఫ్ అయిపోయింది. సెకండ్ హాఫ్ కూడా 30 శాతం అయిపోయింది. మంచి జోష్‌తో ఉన్నాడు. తమన్ ప్రామిస్ చేసినట్టుగా ఈ సంక్రాంతి మనది. సిగ్మాలో పనిచేసిన ప్రతి ఒక్కరికీ, టెక్నీషియన్స్‌కి అందరికీ పేరుపేరునా ఆల్ ది బెస్ట్. పరిశ్రమకి కొత్తవాళ్లు రావాలి. పరిశ్రమ కొత్త పుంతలు తొక్కాలి. తెలుగు పరిశ్రమలో ఎవరైనా సరే మంచి కంటెంట్ ఇస్తే వాళ్లకి స్వాగతం చెప్తాం. సంజయ్ చేసిన సినిమాని తెలుగు ప్రేక్షకులు ఖచ్చితంగా ఆదరిస్తారు, సూపర్ హిట్ చేస్తారని నమ్ముతున్నాను. అందరికీ ఆల్ ది బెస్ట్. జైహింద్.
హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ.. తెలుగు పరిశ్రమలో మా జనరేషన్‌కి, మా తర్వాత వచ్చే జనరేషన్‌కి గురువు మెగాస్టార్ చిరంజీవి గారు. ఆయన చూడని బాక్సాఫీస్ రికార్డులు లేవు. ఆయన మా అందరికీ ఎంతో స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఇండస్ట్రీ ఇంటర్నేషనల్ స్థాయికి



వెళ్తుందంటే దానికి పునాది వేసింది మెగాస్టార్ చిరంజీవి గారే. నా 16 ఏళ్ల కెరీర్‌లో 22 తెలుగు సినిమాలు, 9 తమిళ్ సినిమాలు చేశాను. రెండు హిందీ ప్రాజెక్ట్ చేశాను. ఫస్ట్ టైం నా ఈవెంట్‌కి ఇంత పెద్ద స్టార్ రావడం. నేను ఎప్పుడూ ఎవరినీ ఏమీ అడగలేదు. నాకు వచ్చింది నా ఫైల్‌లో వేసుకుంటూ వెళ్లాను. ఫస్ట్ టైం నేను ఆయనని అడిగాను, ఆయన నా కోసం రావడం చాలా ఆనందంగా ఉంది. చిరంజీవి గారు చాలా స్వీట్ అండ్ క్యూట్. ఆయన నుంచి మాకు దీపావళి గిఫ్ట్స్ వస్తుంటాయి. వాట్సాప్‌లో స్టిక్కర్ పంపిస్తుంటారు. అది మాటల్లో చెప్పలేని ఆనందం. లైకా సంస్థకి థాంక్యూ. సంజయ్ డ్రీమ్‌ని నమ్మి నాతో సినిమా తీసినందుకు వారికి ధన్యవాదాలు. సంజయ్ నాకు కథ చెప్పాడని ఒక ఫ్రెండ్ ఫోన్ చేసినప్పుడు నిజంగా నేను నమ్మలేదు. నిజంగానే తను వచ్చి నాకు చెప్పాడు. చాలా సర్ప్రైజ్ అయ్యాను. ఈ సినిమాకి కథ ఎవరికైనా ముందే చెప్పావా అని అడిగాను. తనకు దుల్కర్‌కి చెప్పానని చెప్పాడు. కానీ అక్కడ ఉన్న బిజీ వల్ల అతనికి కుదరలేదు. మరి నాకెందుకు? నేనే ఎందుకు? అని అడిగితే అప్పుడు తను ఇచ్చిన సమాధానం.. నా 16 ఏళ్ల కెరీర్‌లో నేను పడిన కష్టానికి తగిన ఫలితం అనే ఆనందంగా అనిపించింది. తను నాకు ఒక తమ్ముడిలాంటి వాడు. 'సిగ్మా' ఫన్, యాక్షన్, కామెడీ. అలాగే యాక్షన్ కూడా చాలా బాగుంటుంది. యాక్షన్ రెగ్యులర్‌గా ఉండదు. చాలా యూనిక్‌గా ఉంటుంది. ఓవర్ బిల్డప్ ఉండదు. 70 రోజుల్లో తీస్తానని చెప్పి 63 రోజుల్లోనే తను అనుకున్నది అనుకున్నట్టుగా పూర్తి చేశాడు. ప్రొడ్యూసర్లు ఆల్రెడీ టేబుల్ ప్రాఫిట్‌లో ఉన్నారు. తమన్ గారు చాలా బాగా డ్యూటీ చేశారు. మీరు థియేటర్‌లో చాలా ఎంజాయ్ చేస్తారు. స్పీకర్లు పగులుతాయి. ఇది నా సినిమా లేదా విజయ్ గారి అబ్బాయి సినిమా అని కాదు. స్వయంకృషితో, తన కష్టం మీద తానే నిలబడతానని ఒక 24 ఏళ్ల దర్శకుడి కల తప్పకుండా ఈ సినిమా మీరందరూ థియేటర్‌లో చూడండి. ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు.
డైరెక్టర్ జేసన్ సంజయ్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మా సినిమాకి సపోర్ట్ చేయడానికి వచ్చిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఇది సినిమా యాక్షన్ అడ్వెంచర్ ఫిల్మ్ హీస్ట్, ట్రెజర్ హంట్ లాంటి కొత్త ఎలిమెంట్స్ ఉన్నాయి. ప్రతి ఒక్కరూ సినిమాకి కనెక్ట్ అవుతారు. 'సిగ్మా' టీమ్ అందరికీ థాంక్యూ. నన్ను నమ్మి ఈ సినిమా చేసిన సందీప్‌కి థాంక్యూ. ఫారియాకి ఈ సినిమా తమిళ్‌లో మొదటిది అవుతుందని నమ్ముతున్నాను. అలాగే ఈ సినిమాలో పనిచేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు. తెలుగులో రిలీజ్ చేస్తున్న మైత్రి మూవీ మేకర్స్‌కి థాంక్యూ. అక్టోబర్ 2న మీ అందరి ఫీడ్‌బ్యాక్ కోసం ఎదురుచూస్తున్నాను.
తమన్ గారికి థాంక్యూ. చాలా అద్భుతమైన, కొత్త ఆల్బమ్ ఇచ్చారు. ఇది చాలా మెమొరబుల్ ప్రాజెక్ట్ అవుతుంది. మెగాస్టార్ చిరంజీవి గారికి కృతజ్ఞతలు. ఆయన ఎంత బిజీ షెడ్యూల్‌లో ఉన్నప్పటికీ మా కోసం సమయం తీసుకుని, నా లాంటి డెబ్యూ ఫిలిం మేకర్‌ని సపోర్ట్ చేయడానికి వచ్చారు. ఆయన మా అందరికీ ఇన్స్పిరేషన్. ఆయన ఈ సినిమా చూడాలని కోరుకుంటున్నాను.
మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ముందుగా లైకా ప్రొడక్షన్స్‌కి థాంక్యూ. ఈ సినిమా నాకు చాలా స్పెషల్ ఫిలిం. విజయ్ గారితో నేను 'వారిసు' సినిమా చేశాను. ఇప్పుడు సంజయ్ సినిమాకి మ్యూజిక్ చేయడం హ్యాపీగా ఉంది. ఇది నాకు చాలా పెద్ద బాధ్యత. తను చాలా అనుభవం ఉన్న దర్శకుడిలా సినిమా తీశాడు. ఈ సినిమాలో బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ చాలా అద్భుతంగా ఉంటుంది. సంజయ్‌లో చాలా క్లారిటీ ఉంది. చాలా డౌట్ ఎంత పర్ఫెక్ట్. తనలో చాలా వాల్యూస్ ఉన్నాయి. తను మనిషిగా నాకు చాలా ఇష్టం. మెగాస్టార్ తో ఒక మంచి కమర్షియల్ సినిమాకి పనిచేయడం ఎప్పటినుంచో ఉంది. అది కాకాతో తీరబోతుంది. 'బ్రూస్ లీ'లో నాకు ఒక పది నిమిషాలు చేసే అవకాశం వచ్చింది. ఇప్పుడు పూర్తి సినిమా చేసే అవకాశం దక్కింది. మెగాస్టార్ అభిమానులందరికీ మాట ఇస్తున్నాను.. మాట నిలబెట్టుకుంటాను. ఈరోజు కూడా ఉదయం నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు షూటింగ్ చేసి ఆయన ఈ వేడుకకు వచ్చారు. ఆయన కమిట్‌మెంట్‌కి హ్యాట్సాఫ్ చెప్పాలి. మా గుండెల్లో ఉన్న ప్రేమను జనవరిలో చూస్తారు.
నిర్మాత నవీన్ ఎర్నేని మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ వేడుకకు వచ్చిన చిరంజీవి గారికి ధన్యవాదాలు. ట్రైలర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. టీమ్ అందరికీ గుడ్ లక్. డెఫినెట్‌గా ఈ సినిమా చాలా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను.
హీరోయిన్ ఫారియా అబ్దుల్లా మాట్లాడుతూ.. చిరంజీవి గారిని ఎప్పుడు కలిసినా నాలో ఉన్న డాన్సర్ బయటికి వస్తుంది. అంతగా ఇన్స్పైర్ చేసిన చిరంజీవి గారికి థాంక్యూ. ఆయన ఈ వేడుకకు రావడం చాలా ఆనందంగా ఉంది. 'సిగ్మా' యాక్షన్–అడ్వెంచర్ కమర్షియల్ ఎంటర్టైనర్. మీరందరూ ఫ్యామిలీతో కలిసి చూడొచ్చు. సినిమా కోసం నేను చాలా ఎక్సైటెడ్‌గా ఎదురుచూస్తున్నాను. ఈ సినిమాతో తమిళ్ ఇండస్ట్రీలోకి వెళ్లడం చాలా ఆనందంగా ఉంది. సంజయ్ సినిమాని చాలా అద్భుతంగా తీశాడు. అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. అక్టోబర్ 2న సినిమా రిలీజ్ అవుతుంది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుందని నమ్ముతున్నాను.
హోటల్ కె. నాయుడు మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. చిరంజీవి గారు ఈ వేడుకకు రావడం చాలా ఆనందంగా ఉంది. సందీప్‌ని ఎప్పుడు కలవడానికి వెళ్లినా కొత్త కాన్సెప్ట్‌లు, కొత్త కొత్త ఐడియాలు చెప్తుంటాడు. తను సినిమా తప్పితే ఇంకేమీ మాట్లాడడు. తను ఇంత ప్యాషన్ గా పని చేయడం నిజంగా చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాకి పనిచేసిన మిగతా టెక్నీషియన్స్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. తొలిసారి డైరెక్షన్ చేస్తున్న సంజయ్‌కి ఆల్ ది బెస్ట్. ఈ సినిమా చాలా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను.
ఎస్వీసీ మాట్లాడుతూ.. చిరంజీవి గారు ఎన్నో సినిమాలకి సపోర్ట్ చేస్తూ విజయంలో భాగస్వామి అయ్యారు. ఆయన ప్రత్యేకంగా సినిమాలను సపోర్ట్ చేయడానికి అంటూ కొన్ని డేట్స్‌ను కేటాయించుకుంటారు. సందీప్ కిషన్ గారు టాలెంట్ ఉన్న దర్శకులను ప్రోత్సహించడంలో ముందుంటారు. అలాగే ఆయన అప్‌కమింగ్ టాలెంట్‌కి ఎప్పుడూ సపోర్ట్ చేస్తారు. ఆయన మంచి మనసుకు ఈ సినిమా రెండు భాషల్లో చాలా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను. జేసన్ అనుకుంటే వందో మెట్టు నుంచి ఆయన జర్నీ స్టార్ట్ చేయగలరు. కానీ ఆయన మొదటి అడుగు నుంచి దర్శకత్వంతో మొదలుపెట్టడం చాలా గొప్ప విషయం. అక్కడే ఆయన మనసులు గెలిచారు. విజయ్ గారి స్థాయికి జేసన్ కూడా వెళ్లాలని కోరుకుంటున్నాను.
సాయి రాజేష్ మాట్లాడుతూ.. చిరంజీవి గారు ఈ వేడుకకు రావడం చాలా సంతోషంగా ఉంది. సందీప్ గారు కష్టపడే వాళ్లకి ఇప్పుడు సపోర్ట్‌గా ఉంటారు. మా 'హృదయ కాలేయం' సినిమాకి ఆయనే గెస్ట్‌గా వచ్చారు. సందీప్ గారి విషయంలో నాకు ఎప్పుడూ కృతజ్ఞతలు ఉంటాయి. సంజయ్ గారి దర్శకత్వాన్ని చూడటం నాకు చాలా సంతోషకరం. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను.
మిర్చి సంపత్ మాట్లాడుతూ.. చిరంజీవి గారు ఈ వేడుకకు రావడం చాలా ఆనందంగా ఉంది. సందీప్ కిషన్ అద్భుతమైన నటుడు. జేసన్ ఈజీగా హీరో అయిపోవచ్చు. కానీ తను కష్టమైన దర్శకత్వం వైపు వచ్చాడు. ఈ సినిమాని చాలా అద్భుతంగా డైరెక్ట్ చేశాడు. బౌండ్ స్క్రిప్ట్ రాసుకున్నాడు. ఆ స్క్రిప్ట్ నుంచి బయటికి వెళ్లలేదు. ఈ సినిమా అక్టోబర్ 2న వస్తుంది. తప్పకుండా థియేటర్‌లో చూసి పెద్ద విజయం చేయాలని కోరుకుంటున్నాను.
యాక్షన్ కొరియోగ్రాఫర్ వెంకట్ మాట్లాడుతూ.. జేసన్ అందరితో ఎంతో మర్యాదగా, ప్రేమగా ఉంటారు. నేను దర్శకత్వం చేస్తున్న సినిమా సెట్‌కి వచ్చి నాకు బెస్ట్ విషెస్ అందించాడు. తనకు చాలా సహనం ఎక్కువ. నా ఫస్ట్ హిట్ సందీప్ కిషన్ 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్'తోనే వచ్చింది. 'సిగ్మా' తప్పకుండా మీ అందరినీ అలరిస్తుంది.
కృష్ణ చైతన్య మాట్లాడుతూ..'సిగ్మా' సినిమాలో పాట రాయడం చాలా ఆనందంగా ఉంది. సంజయ్ చాలా క్లారిటీ ఉన్న దర్శకుడు. సందీప్ సినిమాలు చాలా యూనిక్‌గా ఉంటాయి. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. తప్పకుండా ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను.
రాకేందు మౌళి మాట్లాడుతూ.. ఈ సినిమా రెండు పాటలు రాశాను. జేసన్ దర్శకత్వం వైపు రావడం చాలా హ్యాపీగా ఉంది. సందీప్ నాకు ఎంతో మంచి స్నేహితుడు. తమన్ గారు అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ట్రైలర్ చాలా ఆసక్తికరంగా ఉంది. అక్టోబర్ 2న తప్పకుండా ఈ సినిమా మీ అందరినీ ఎంటర్టైన్ చేస్తుంది.
తమిళ్ కుమరన్ మాట్లాడుతూ...అందరికీ నమస్కారం. 'సిగ్మా' మాకు చాలా స్పెషల్ మూవీ. జేసన్ చాలా మంచి విజన్‌తో తీశాడు. సినిమా విషయంలో చాలా హ్యాపీగా ఉన్నాము. సంజయ్ మీ అందరి ప్రేమ, ఆదరణ కావాలి. ఈ సినిమాని తెలుగులో రిలీజ్ చేస్తున్న మైత్రి మేకర్స్, ఎస్వీసీ ప్రసాద్ గారికి ధన్యవాదాలు. తప్పకుండా ఈ సినిమా మీ అందరినీ అలరిస్తుంది. ఈ వేడుకలో సినిమా యూనిట్ అందరూ పాల్గొన్నారు.

## ఘనంగా అంగన్వాడి మాసోత్సవాలు

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**
పోషణ మాసోత్సవాలు అంగన్వాడీ ఉత్సవాలు పోషణ మాసోత్సవాలు మరియు అంగన్వాడీ ఉత్సవాల సందర్భంగా గూడూరు మండలం, చెన్నూరు సెక్టార్ పరిధిలోని ఆర్లట అంగన్వాడీ కేంద్రంలో శనివారం అంగన్వాడీ ఉత్సవాలు నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ ఎస్.కె. మహబూబీ పాల్గొని పిల్లలకు, తల్లులకు స్వాగతం పలికారు. అనంతరం తల్లులకు పిల్లల ఆరోగ్యం, ఎదుగుదలకు అవసరమైన సమతుల్యమైన, ఆరోగ్యకరమైన ఆహారం గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ ముడి ఆహార పదార్థాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లను ప్రదర్శనగా ఏర్పాటు చేసి, వాటి పోషక విలువలను తల్లులకు వివరించడం జరిగింది. అదేవిధంగా చిన్నారుల ఆరోగ్యం, పరిశుభ్రత మరియు టీకాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొని తల్లులకు ఆరోగ్య సంబంధిత సూచనలు అందించారు.ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ ,అండ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలకు సంబంధించిన విద్యా సామగ్రిని ప్రదర్శించి, చిన్నారుల ప్రారంభ విద్య, మానసిక, శారీరక అభివృద్ధిలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర గురించి తల్లులకు,పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది. అంగన్వాడీ కేంద్రాలకు తమ పిల్లలను క్రమం తప్పకుండా పంపిస్తూ, అంగన్వాడీ కార్యక్రమాలకు సహకరిస్తున్న తల్లులను సన్మానించడం జరిగింది. అలాగే పిల్లల అభివృద్ధి కోసం తల్లిదండ్రులను నిరంతరం ప్రోత్సహిస్తూ, చక్కగా అవగాహన కల్పిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలను తల్లులు కూడా అభినందించి సన్మానించడం జరిగింది.



ఈ కార్యక్రమంలో టీడీపీ సభ్యులు మాధవి, ఎం.వి. శ్యామల, ఎం. శ్రావంతి, సూపర్‌వైజర్ శివజ్యోతి, అలాగే చెన్నూరు సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న విడుదల కానున్న 'ప్రేమనే ఊరిలో' చిత్రం



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**

మహారత్న ప్రొడక్షన్స్, ఎస్కే పిక్చర్స్, వనిల్లా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లపై చందు శ్రీనివాస్, సురేష్ కొండేటి, మమత దేవేంద్ర ఎం సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'ప్రేమనే ఊరిలో'. ఈ సినిమాకి మనోజ్ కుమార్ కథ, కథనం, దర్శకత్వం వహించారు. శ్రీరామ్, రమిక శివు, తపస్విని పూనాచ, రంగాయణ రఘు తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఖ+ఖీ, కాంతారా వంటి చిత్రాలకు డైలాగ్స్ అందించిన హనుమాన్ చౌదరి ఈ చిత్రానికి సంభాషణలు రాయగా ప్రముఖ గేయ రచయిత రాంబాబు గోసాల పాటలను రచించారు. సునద్ గౌతమ్ సంగీతం అందిస్తుండగా, రాజ్‌కాంత్ ఎస్.కె సినిమాటోగ్రఫీ, హర్షిత్ ప్రభు ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించారు.

సెప్టెంబర్ 25న కన్నడలో విడుదలైన ఈ చిత్రానికి అనూహ్య స్పందన లభించగా గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2వ తేదీన తెలుగులో విడుదలకు సిద్ధమవుతుంది. కర్ణాటకలో హౌస్ ఫుల్ అవుతున్న ఈ ప్రేమ కథ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు కూడా అదేవిధంగా ఆదరిస్తారని మేకర్స్ చెబుతున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుండి విడుదలైన పాటలకు, టీజర్ ఇంకా ట్రైలర్ అద్భుత స్పందన రావడంతో మేకర్స్ ఈ చిత్రం మంచి విజయం సాధిస్తుందని అంటున్నారు.

# సహాయక, పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం

**నష్టం అంచనాల్లో ఏ రైతుకూ అన్యాయం జరగకూడదు**
**రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్య పునరుద్ధరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**
**ప్రజారోగ్య పరిస్థితిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి**
**వ్యాధుల వ్యాప్తి నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలి**
**వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేయాలి**

**అమరావతి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 26:**

తీవ్ర వాయుగుండం ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు, తదనంతర వరదల మూలంగా పిఠాపురం నియోజకవర్గంలో తలెత్తిన పరిస్థితులపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారు. భారీ వర్షాలు, వరదల ప్రభావంపడిన ప్రాంతాల్లో ప్రజలకు వెంటనే సహాయం అందించడంతోపాటు, రహదారులు, విద్యుత్ వ్యవస్థలకు జరిగిన నష్టాన్ని త్వరగా పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. పంట నష్టంపై సమగ్ర నివేదికను సిద్ధం చేసే ప్రక్రియను తక్షణం చేపట్టాలని
స్పష్టం చేశారు. శనివారం అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ,

వ్యవసాయం, రోడ్లు--భవనాలు, విద్యుత్, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో ముందుకు వెళ్లి సహాయక చర్యలను వేగవంతం చేయాలని చెప్పారు. ముఖ్యంగా పంట నష్టాన్ని వెంటనే అంచనా వేసి, రైతులకు ఎదురవుతున్న సమస్యలను తగ్గించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వీలైనంత త్వరగా సాధారణ పరిస్థితులు నెలకొల్పేలా అధికారులు ప్రణాళికాబద్ధంగా పనులు చేయాలన్నారు.

ప్రతీ ఒక్క రైతు నష్టాన్నీ నమోదు చేయాలి

తీవ్ర వాయుగుండం ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా పిఠాపురం, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో పంటలు నీటమునిగి దెబ్బతిన్న విషయాన్ని వ్యవసాయ శాఖ అధికారులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. వరి, పత్తి, మినుము, మొక్కజొన్న తదితర పంటలకు జరిగిన నష్టాన్ని గ్రామాల వారీగా అంచనా వేస్తున్నట్లు అధికారులు వివరించారు. పంట దశ, నీటమునక తీవ్రత, దెబ్బతిన్న విస్తీర్ణం, నష్టం స్థాయిని క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను నమోదు చేస్తున్నట్లు తెలిపారు. దీనిపై స్పందించిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు రైతులకు జరిగిన పంట నష్టాన్ని వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా, సమగ్రంగా అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రైతుకు జరిగిన నష్టాన్ని క్షేత్రస్థాయిలో నమోదు చేసి, ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరగకుండా పూర్తి వివరాలతో నివేదికలను సత్వరమే ప్రభుత్వానికి సమర్పించాలని దిశా నిర్దేశం చేశారు.

# ఎస్ఐఆర్ ను వెంటనే రద్దు చేయాలి: ఎస్పీ తెలంగాణ చీఫ్..



**సికింద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 26 :**

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) పేరుతో జరుగుతున్న ప్రక్రియను వెంటనే రద్దు చేసి, జనవరి 2025 ఓటర్ జాబితా ఆధారంగా భవిష్యత్ ఎన్నికలు నిర్వహించాలని సమాజ్‌వాది పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎస్. సింహాద్రి యాదవ్ డిమాండ్ చేశారు. తార్నాకలోని సమాజ్‌వాది పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పెద్ద సంఖ్యలో ఓటర్ల పేర్లు తొలగిస్తున్నారని ఆరోపించిన సింహాద్రి యాదవ్, ఇది ప్రజల రాజ్యాంగ హక్కులపై ప్రభావం చూపే అంశమని అన్నారు. తెలంగాణలో 21.7 శాతం ఓటర్ల పేర్లు పరిశీలనకు గురయ్యాయని పేర్కొంటూ, పేదలు, దళితులు, మహిళలు, వెనుకబడిన వర్గాలు, ముస్లింలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు హక్కుతో పాటు సంక్షేమ పథకాలపై కూడా దీని ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన అన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్న నేపథ్యంలో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ పై సమాజ్‌వాది పార్టీ గతంలో ఎన్నికల కమిషన్ కు ఆధారాలతో అఫిడవిట్లు సమర్పించినప్పటికీ స్పందన రాలేదని తెలిపారు. ఇటీవల ఇద్దరు ఎన్నికల కమిషనర్లు ఎస్ఐఆర్ కు సంబంధించిన పలు అంశాలపై అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వచ్చిన వార్తలను ప్రస్తావిస్తూ సింహాద్రి యాదవ్ విమర్శలు చేశారు. అయితే, ఎన్నికల కమిషన్ మాత్రం అంతర్గతంగా భిన్నాభిప్రాయాలు, సూచనలు సాధారణ ప్రక్రియలో భాగమని, తుది నిర్ణయాలు ఏకగ్రీవంగానే తీసుకున్నామని స్పష్టం చేసింది..ఈ సమావేశంలో సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీరాముల శ్రీనివాస్, శ్రీహరి ముదిరాజ్, మహమ్మద్ రిజ్వాన్ హుస్సేన్, మహమ్మద్ వజీద్ సిద్ధికి, రవికుమార్ భగెల్ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ లెక్చరర్ నియామకాల్లో పాత విధానమే కొనసాగించాలి:అస్మా..





**సికింద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 26 :**

డిగ్రీ లెక్చరర్ నియామక పరీక్షలను గతంలో అనుసరించిన విధానంలోనే నిర్వహించాలని డిగ్రీ లెక్చరర్ అభ్యర్థుల సంఘం, నిరుద్యోగ జేఏసీ నాయకురాలు అస్మా డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద నిరుద్యోగ జెఏసి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. డిగ్రీ లెక్చరర్ నియామకాల్లో జీఓ–4ను రద్దు చేసి, రాత పరీక్షకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2013లో డిగ్రీ లెక్చరర్ పోస్టులను భర్తీ చేసిన అనంతరం, తెలంగాణ ఏర్పడిన తర్వాత 2022 డిసెంబర్ 31న 491 అధ్యాపకులు, 24 లైబ్రేరియన్లు, 29 ఫిజికల్ డైరెక్టర్లతో కలిపి 544 పోస్టులకు నోటిఫికేషన్ జారీ అయింది. అయితే యూజీసీ మార్గదర్శకాలు, విద్యార్హతలకు సంబంధించిన అభ్యంతరాలతో ఆ నియామక ప్రక్రియ నిలిచిపోయింది. తాజాగా టీజీపీఎస్సీ ఆ నోటిఫికేషన్‌ను రద్దు చేసి కొత్త నోటిఫికేషన్ జారీకి సన్నాహాలు చేస్తోంది. 2026 ఫిబ్రవరి 12న జారీ చేసిన జీఓ–4 ప్రకారం అకడమిక్ స్కోర్‌కు 50, రాత పరీక్షకు 40, ఇంటర్వ్యూకు 10 మార్కులు కేటాయించడంపై అభ్యర్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అకడమిక్ స్కోర్‌లో పీహెచ్‌డీకి అధిక వెయిటేజీ ఇవ్వడం వల్ల నెట్, సెట్, జెఆర్ఎఫ్ అర్హతలు సాధించిన అభ్యర్థులకు నష్టం జరుగుతుందని అస్మా పేర్కొన్నారు. ఇంటర్వ్యూ విధానాన్ని తొలగించి, నెట్, సెట్, జెఆర్ఎఫ్, పిహెచ్డి అర్హతలున్న అభ్యర్థులందరికీ సమాన ప్రాధాన్యం కల్పించాలని, ఖాళీ పోస్టుల సంఖ్య పెంచి కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో ఉదయ్ కుమార్, జక్కుల వెంకటేష్, బానోత్ ప్రేమ్ కుమార్, టి. సురేందర్, లింగం పల్లి కృష్ణం రాజు, సతీష్, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హీరో ఆకాష్ జగన్నాథ్ అతిథిగా ఘనంగా "చకోర -- Lunar Love Bird" సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్

**అక్టోబర్ 9న వరల్డ్ వైడ్ రిలీజ్ కాబోతున్న "చకోర -- Lunar Love Bird" మూవీ**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 26:**

High Joy Commercials బ్యానర్ పై డా. చింతాడ హేమారావు నిర్మాతగా, VIP -- Vintage Iconic Pictures నిర్మాణ సారథ్యంలో మంగా శ్రీనివాస్ రచన– దర్శకత్వంలో రూపొందిన మాస్ పోయెట్రీ మ్యూజికల్ లవ్ స్టోరీ "చకోర -- ాబఋఖుతీ ాశీజవ దీఱతీ". శ్రవణ్, మలైకా టి. వాసుపల్ ను సరికొత్త ప్రేమ జంటగా పరిచయం చేస్తూ తెరకెక్కిన ఈ ప్రేమ కథ చిత్రం శ్రీ లక్ష్మి పిక్చర్స్ ద్వారా అక్టోబర్ 9న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు హీరో ఆకాష్ జగన్నాథ్ అతిథిగా ఈ సినిమా ట్రైలర్ ను హైదరాబాద్ లో జరిగిన గ్రాండ్ ఈవెంట్ లో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో

డైరెక్టర్ మంగా శ్రీనివాస్ మాట్లాడుతూ – నాకు జీవితంలో పోరాటం నేర్పిన నా తండ్రికి, నాకు స్ఫూర్తిగా నిలిచిన మా అమ్మకు, నా ఇండస్ట్రీ గురువు పూరి జగన్నాథ్ గారికి థ్యాంక్స్. ఈ సినిమా రూపకల్పనలో నాకు అండగా నిలబడిన మా ప్రొడ్యూసర్ చింతాడ హేమారావుకు థ్యాంక్స్. ఇండస్ట్రీలో నాకున్న అనుభవంతో వీలైనంత తక్కువ బడ్జెట్ లో హై క్వాలిటీలో ఈ సినిమాను రూపొందించాను. పేరున్న హీరోలను అప్రోచ్ అయి వారితో సినిమా చేయడం సులువుకాదు. అందుకే కొత్త వాళ్లకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించుకుని శ్రవణ్, మలైకా టి.వాసుపల్ ను హీరో హీరోయిన్స్ గా పరిచయం చేస్తున్నాం. వీరిద్దరు నేను అనుకున్న విజన్ కు తగినట్లు మంచి పర్ ఫార్మెన్స్ ఇచ్చారు. మా సినిమా అక్టోబర్ 9న థియేటర్స్ లోకి రాబోతోంది. ఇప్పటికే ఇండస్ట్రీ నుంచే కాక మీడియాలోని ఫ్రెండ్స్ కు కూడా సినిమా చూపించాం. అందరూ బ్యూటిఫుల్ మూవీ చేశావని ప్రశంసించారు. ప్రేక్షకుల ఆదరణ కూడా మా సినిమా పొందుతుందని నమ్ముతున్నాం. అన్నారు.

హీరో శ్రవణ్ మాట్లాడుతూ – ఈ చిత్రంలో హీరోగా నటించే అవకాశం కల్పించిన మా ప్రొడ్యూసర్, డైరెక్టర్ గారికి థ్యాంక్స్. ఈ సినిమా కోసం సెలెక్ట్ అయినప్పుడు నేనొక రాయిలా ఉన్నాను. నన్ను ఈ పాత్రకు తగినట్లు శిల్పంలా చెక్కిన ఘనత మా డైరెక్టర్ గారికే దక్కుతుంది. మా మ్యూజిక్ డైరెక్టర్ ప్రిన్స్ హెన్రీ బ్యూటిఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్,



రొమాంటిక్ ఎంటర్ టైనర్ చూడాలనుకుంటే మీరు మా సినిమాకు రావొచ్చు. ఈ చిత్రంలో తండ్రీ కొడుకు మధ్య బాండింగ్, తల్లీ కొడుకు మధ్య అనుబంధం, స్నేహితుల మధ్య ఉంటే బాండింగ్, ప్రేమ జంట మధ్య ఉండే లవ్ మీ అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. అన్నారు.

డిస్ట్రిబ్యూటర్ బాపిరాజు మాట్లాడుతూ – అన్నం ఉడికింది అని తెలియడానికి ఒక్క మెతుకు ముట్టుకుంటే చాలు. అలాగే సినిమా బాగుందని చెప్పేందుకు ఒక్క సీన్ చూస్తే చాలు. ఈ సినిమాలోని ప్రతి సీన్ ను బ్యూటిఫుల్ గా తెరకెక్కించారు మా డైరెక్టర్ మంగా శ్రీనివాస్. అక్టోబర్ 9న థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న ఈ చిత్రాన్ని మీరంతా ఆదరించాలని కోరుకుంటున్నా. అన్నారు.

హీరోయిన్ మలైకా టి. వాసుపల్ మాట్లాడుతూ – ఈ రోజు మా మూవీ ఈవెంట్ కు అతిథిగా వచ్చిన హీరో ఆకాష్ గారికి థ్యాంక్స్. హీరోయిన్ గా నా మొదటి తెలుగు సినిమా ఇది. ఈ చిత్రంలో నటించే అవకాశం రావడం సంతోషంగా భావిస్తున్నా. ఈ సినిమాలో ఇంద్రజ గారు, సుమన్, బ్రహ్మాజీ వంటి పేరున్న ఆర్టిస్టులతో కలిసి పనిచేసే అవకాశం లభించింది. ఈ సినిమా యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ కు నచ్చే ఒక మంచి ఎంటర్ టైనర్ గా ఆకట్టుకుంటుంది. అన్నారు.

ప్రొడ్యూసర్ డా. చింతాడ హేమారావు మాట్లాడుతూ – చిత్ర పరిశ్రమలో మాకు చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ వంటి హీరోలు స్ఫూర్తినిస్తారు. వారి ఇన్స్పిరేషన్ తో కొత్త వాళ్లకు అవకాశం కల్పించాలని ప్రొడక్షన్ లోకి వచ్చాం. ఈ చిత్రంలో మీరు ఇప్పటిదాకా తెలుగు తెరపై చూడని ఒక కొత్త తరహా ప్రేమ కథను చూస్తారు. ఈ లవ్ స్టోరీ మీకు సరికొత్త అనుభూతిని కలిగిస్తుంది. ఫస్ట్ కాపీ వచ్చిన రోజే మేము సక్సెస్ అయ్యాం అని నమ్మకం కుదిరింది. సినిమా చూసిన వాళ్లంతా చాలా మంచి మూవీ అంటూ అప్రిషియేట్ చేస్తున్నారు. అక్టోబర్ 9న థియేటర్స్ లో మా మూవీ చూడండి. మీ అందరికీ ది బెస్ట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందివ్వబోతున్నాం. అన్నారు.

హీరో ఆకాష్ జగన్నాథ్ మాట్లాడుతూ – ఈ సినిమా చూశాను చాలా చాలా బాగుంది. ప్రతి ఫ్రేమ్ చాలా బాగుంది. క్వాలిటీలో చూస్తే ప్రతి క్రాఫ్ట్ అద్భుతంగా ఉంది. ఈ చిత్రంలో హీరో శ్రవణ్, హీరోయిన్ మలైకా ను చూస్తే ఈ కథకు వీళ్లు తప్ప మరెవరూ యాప్ట్ కాదు అనిపించింది. అంత బాగా నటించారు. డైరెక్టర్ మంగా శ్రీనివాస్ గారికి ఈ సినిమా పెద్ద విజయాన్ని అందించాలి. అలాగే ఇలాంటి యంగ్ టీమ్ ను ఎంకరేజ్ చేస్తూ సినిమా నిర్మించిన హేమారావు గారిని అభినందిస్తున్నా. ఆయన లాంటి ప్యాషనేట్ ప్రొడ్యూసర్స్ ఉండటం వల్లే ఇలా అందరికీ అవకాశాలు వస్తాయి. మ్యూజిక్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణ. ఒక కొత్త తరహా ప్రేమ కథతో వస్తున్న ఈ సినిమా మీ అందరినీ ఎంటర్ టైన్ చేస్తుందని నమ్ముతున్నా. అన్నారు.

నటీనటులు – శ్రవణ్, మలైకా టి వాసుపల్, అనుష్క లూహార్, యామిని, ఎల్ బి శ్రీరామ్, సుమన్, బ్రహ్మాజీ, ఇంద్రజ, మణి చందన, నెల్లూరు సుదర్శన్, ప్రభావతి, మాధవి ప్రసాద్, జనార్ధన్, ఆకెళ్ళ గోపాల కృష్ణ, వంగపండు,వంశీ, సుమంత్, భాను, సూర్య మాకిరెడ్డి, తదితరులు

టెక్నీషియన్స్

-------------

లొకేషన్స్ & ప్రమోషనల్ ఆఫీసర్ : సనపల చిన్నబాబు
క్యాషియర్ : హరీష్
లైన్ ప్రొడ్యూసర్: కపర్ది
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : లాలం కన్నాజీ
ఎస్ఎఫ్ఎక్స్ : రఘునాథ్ కేమిశెట్టి
వీఎఫ్ఎక్స్ : చందు ఆది
డీటీఎస్ సౌండ్ ఇంజనీర్ : రాధాకృష్ణ
పాటలు : రామ జోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్
యాక్షన్ కొరియోగ్రఫీ – రామ్ కిషన్
పీఆర్ఓ – సురేష్ (ఎస్ కే మీడియా)
ప్రొడక్షన్ డిజైనర్ – రామ్ చరణ్ తేజ్ లాభాని
డీవోపీ – రుప్ప గోపీకృష్ణ
ఎడిటర్ : మార్తాండ్ కె వెంకటేష్
మ్యూజిక్ డైరెక్టర్ – ప్రిన్స్ హెన్రీ
నిర్మాత – డా. చింతాడ హేమారావు
రచన, దర్శకత్వం – మంగా శ్రీనివాస్

# ఐక్య పోరాటంతోనే బీసీల హక్కులు సాధ్యం

## రజకులు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో హక్కుల కోసం పోరాడాలి: మంత్రి వివేక్ వెంకటస్వామి

**జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ కృష్ణయ్య, ఎమ్మెల్యే శంకర్, వి.హెచ్, బీసీ సంఘాల నేతలు**

**హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 26:**

బీసీలంతా ఐక్యంగా పోరాడితే తమ హక్కులను సాధించుకోవచ్చని మైనింగ్, కార్మిక శాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి అన్నారు. చాకలి ఐలమ్మ భూస్వాముల ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఎలా పోరాడారో.. అదే స్ఫూర్తితో రజకులు తమ హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో అనేక వార్డుల్లో బీసీల జనాభా, ఆధిపత్యం ఉన్నప్పటికీ.. స్థానిక ఎన్నికలకే పరిమితం కాకుండా చట్టసభల ఎన్నికల్లోనూ బీసీలు విజయం సాధించాల్సిన అవసరం ఉందన్నారు. శనివారం రవీంద్రభారతిలో తెలంగాణ ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ 131వ జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. గతంలో ఎంపీగా ఉన్న సమయంలో పెద్దపల్లిలో మూడు విగ్రహాలను ఏర్పాటు చేయించానని వివేక్ వెంకటస్వామి తెలిపారు. గోదావరిఖని, చెన్నూరు ప్రాంతాల్లో రజక సంఘాల నాయకులు కమ్యూనిటీ భవనాలు, ప్లాట్‌ఫామ్‌లు నిర్మించాలని కోరగా నిధులు కేటాయించినట్లు చెప్పారు. రజక సోదరులు తమ సమస్యలు, హక్కుల కోసం గొప్పగా పోరాడుతున్నారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలపై ఎన్నో ఏళ్లుగా కొనసాగిన వివక్ష కారణంగానే వారికి చట్టపరమైన రిజర్వేషన్లు వచ్చాయని అన్నారు. ప్రస్తుతం బీసీల్లోనూ మంచి నాయకత్వం, పెద్ద నాయకులు ఉన్నారని, వారంతా కలిసికట్టుగా ముందుకు సాగాలని సూచించారు. బీసీల కోసం ఆర్.కృష్ణయ్య నిరంతరం పోరాడుతున్నారని, బీసీల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న వి.హనుమంతరావు వంటి నాయకుల పట్టుదల



అభినందనీయమన్నారు. బసవరాజు సారయ్య తమ కుటుంబంపై ఎప్పుడూ ప్రత్యేకమైన ప్రేమ చూపిస్తారని పేర్కొంటూ.. బీసీల హక్కుల కోసం అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

కేంద్ర కులగణనలో బీసీల లెక్క తేలాలి

తెలంగాణలో సమగ్ర కులగణన నిర్వహించామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర శాసనసభ తీర్మానం ద్వారా బీసీ జనాభా లెక్కల అంశాన్ని కేంద్రానికి పంపించామని చెప్పారు. కేంద్రం గతంలో బీసీ జనాభా వివరాలను సేకరిస్తామని ప్రకటించినప్పటికీ.. జనగణన సర్వే ఫారంలో ఎస్సీ, ఎస్టీ వివరాలకు మాత్రమే ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. దేశంలో అధిక సంఖ్యలో ఉన్న బీసీలకు న్యాయం జరగాలంటే వారి జనాభాపై స్పష్టమైన లెక్కలు అవసరమన్నారు. కేంద్రం ఇచ్చిన హామీ మేరకు రాబోయే జనాభా లెక్కల్లో బీసీ జనాభా వివరాలను తప్పనిసరిగా చేర్చాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసి బీసీ జనాభా లెక్కలను కేంద్ర జనగణనలో చేర్చాలని ఐక్యంగా తీర్మానించినట్లు తెలిపారు.

**విద్యతోనే రజక సమాజం అభివృద్ధి**

రజకుల్లో పుట్టుకతోనే ధైర్యం, నాయకత్వ లక్షణాలు ఉన్నాయని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో అన్యాయాన్ని ఎదిరించిన చరిత్ర రజకుల సొంతమన్నారు. ప్రొఫెసర్ కంచె ఐలయ్య రచనలను ప్రస్తావిస్తూ.. రజకులు తొలినాటి శాస్త్రవేత్తలుగా ఆయన పేర్కొన్న



విషయాన్ని గుర్తుచేశారు. రజక సమాజం అభివృద్ధి చెందాలంటే విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

నిరంకుశ నిజాం పాలన, దేశ్‌ముఖ్‌ల ఆధిపత్యానికి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ వీరోచితంగా పోరాడారని షాద్‌నగర్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ అన్నారు. విద్య లేకపోయినా భూమి, విముక్తి, పీడిత వర్గాల వెట్టిచాకిరీ నిర్మూలన కోసం ఆమె పోరాటం చేశారని గుర్తుచేశారు. ఐలమ్మ పోరాటం తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆమె కీర్తిని స్మరించుకుంటూ మహిళా కళాశాలకు చాకలి ఐలమ్మ పేరు పెట్టిందన్నారు. రజకుల ఆత్మగౌరవ భవనం, స్థలం కేటాయింపు సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా.. ఉప్పల్ భగాయత్‌లో రజక సమాజానికి స్థలం కేటాయించేందుకు సానుకూలంగా స్పందించారని తెలిపారు. రజక సంఘాలు, ప్రజాసంఘాలు చిన్నచిన్న విభేదాలు, స్వార్థాలను పక్కనపెట్టి ఐక్యంగా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లు బస్వరాజు సారయ్య, బల్మూరి వెంకట్ , బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, టీపీసీసీ మహిళా నాయకురాలు ఇందిరా శోభన్, బీసీ వెల్ఫేర్ సెక్రటరీ బాలామాయాదేవి, తదితరులు పాల్గొన్నారు

# సర్ పై ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

**న్యూ ఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 26:**

ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) ప్రక్రియకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ ) కీలక నిర్ణయం తీసుకుంది సర్ కు సంబంధించి నోటీసులు అందుకున్న ఓటర్లు ఇకపై తప్పనిసరిగా బూత్ లెవల్ అధికారులను స్వయంగా కలవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఓటర్లకు మరింత సౌకర్యంగా ఉండేలా ప్రక్రియను సులభతరం చేస్తున్నట్లు తెలిపింది.

నోటీసులు అందుకున్న ఓటర్ల ఇళ్లకే బిఎల్వో లు వెళ్లి అవసరమైన వివరాలు, పత్రాలను సేకరిస్తారని సీఈసీ వెల్లడించింది. ఓటర్లు కార్యాలయాలు లేదా బీఎల్వో



ల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇంటి వద్దే ప్రక్రియను పూర్తి చేసుకునే అవకాశం కల్పించింది. అంతేకాకుండా, ఓటర్లు సమర్పించే అవసరమైన డాక్యుమెంట్లను
బీఎల్ వో లే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారని సీఈసీ తెలిపింది. దీంతో పత్రాల సమర్పణ, అప్‌లోడ్ విషయంలో ఓటర్లపై అదనపు భారం ఉండదని స్పష్టం చేసింది. సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల వివరాల పరిశీలన, అర్హతకు సంబంధించిన పత్రాల ధ్రువీకరణ వంటి అంశాలను
బీఎల్వో లు ఇంటింటికీ వెళ్లి చేపట్టనున్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు తమకు అందుబాటులో ఉన్న సంబంధిత పత్రాలను
బీఎల్వోలకు అందిస్తే సరిపోతుందని ఎన్నికల సంఘం పేర్కొంది.ఈ నిర్ణయం ద్వారా సర్ ప్రక్రియలో ఓటర్లకు ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించడంతో పాటు, పత్రాల సమర్పణ ప్రక్రియను మరింత సులభతరం చేయాలని సీఈసీ భావిస్తోంది.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక



## 500 అర నిమిషం కథలు గొప్ప ప్రయోగం
## చొక్కాపు వివాహ స్వర్ణోత్సవ వేడుకల్లో డా.కె.ఐ. వరప్రసాదరెడ్డి



**రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 26:**
చొక్కాపు వెంకట రమణ బాల సాహిత్యమే కాకుండా వ్యక్తిత్వ వికాస సాహితీ సృష్టిలో సిద్ధ హస్తులని, ఆయన రూపొందించిన 500 అర నిమిషం కథల 5 పుస్తకాలు ఆయన 50 ఏళ్ళ స్వర్ణోత్సవ వేడుక సందర్భంగా ఆవిష్కరించి నాకు అంకితం ఇవ్వడం సంతోషంగా ఉందని
డా. కె.ఐ. వరప్రసాద రెడ్డి అభినందించారు . సాధన సాహితీ స్రవంతి, ఆనందలహరి సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ సారస్వత పరిషత్ లో జరిగిన వేడుకలకు డ శాంతావసంత ట్రస్ట్ వ్యవస్థాపకులు డా. వరప్రసాద రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణ చారితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 100 వినోదం కథలు పుస్తకాన్ని ఆవిష్కరించి చొక్కాపు దంపతులను సత్కరించారు. మిగతా విజ్ఞానం కథలు, వికాసం కథలు, విశేషం కథలు, విజయం కథలు పుస్తకాలను ఆచార్య వంగపల్లి విశ్వనాథం, డా. వెల్దండ నిత్యానందరావు, మణికొండ వేదకుమార్, డా. ఎస్.మనోహర రావులు ఆవిష్కరించారు. నేషనల్ బుక్ ట్రస్ట్ దక్షిణ ప్రాంత అధికారి డా. పత్తిపాక మోహన్ సభాధ్యక్షులుగా వ్యవహరించారు. సాధన నరసింహాచార్య, మల్లం రమేష్, వసంత్ సభానిర్వహణను పర్యవేక్షించారు. సభకు ముందు ఇమిటేషన్ రాజు వెరైటీ మిమిక్రీ, "పేరజీ ప్రవీణ' గురుస్వామి స్టాండప్ పేరడీ అందరినీ అలరించింది.

## 'ఏ రాగమో... ఇది ఏ తాళమో' సంగీత విభావరి
## ఘనంగా శ్రీ స్వర సంకీర్తన ఫైన్ ఆర్ట్స్ క్రియేషన్స్ 5వ వార్షికోత్సవం




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 26:**
శ్రీ స్వర సంకీర్తన ఫైన్ ఆర్ట్స్ క్రియేషన్స్ 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సాయంత్రం చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభలో తెలుగు--హిందీ సినీ సంగీత విభావరి ఘనంగా నిర్వహించారు. 'ఏ రాగమో... ఇది ఏ తాళమో' పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమం సంగీతాభిమానులను విశేషంగా ఆకట్టుకుంది.
సంస్థ వ్యవస్థాపకురాలు, గాయని శ్రీమతి రేణుకాదేవి శ్రీపాద ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు ప్రముఖ గాయనీ గాయకులు పాల్గొని తెలుగు, హిందీ చిత్రాల్లోని మధుర గీతాలను ఆలపించారు. పాతతరం సినీ పాటలతో పాటు ప్రజాదరణ పొందిన పలు గీతాలను కళాకారులు శ్రావ్యంగా వినిపించడంతో సభా ప్రాంగణం సంగీతమయంగా మారింది.
సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కొనసాగిన సంగీత విభావరిలో గాయకుల ప్రదర్శనలకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. కళాకారులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. సంగీతాభిమానులు, కళాకారులు, సంస్థ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్**
అనుముల: మండల పరిధిలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.
ఈసందర్భంగామండలవిద్యాధికారి రమావత్ రామచంద్రయ్య, మండల అభివృద్ధి అధికారి ముజీబ్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించే బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తోందని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి తెలిపారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘ బాధ్యులు, అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి చింతపల్లి రవీందర్, ఎస్కే సయ్యద్ మియా, సీనియర్ నాయకులు మద్దెల ప్రసాద్, ప్రశాంత్, వెంకట్ రెడ్డి, శ్యామ్, మహేష్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దాస వెంకన్న, ప్రకాష్, మండల వనరుల కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన జేఎల్ సంగీత నృత్య అకాడమీ సంగీత విభావరి
## గాయనీ గాయకుల మధుర గీతాలకు ప్రేక్షకుల ప్రశంసలు




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 26:**
తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జేఎల్ సంగీత నృత్య అకాడమీ నిర్వహించిన సంగీత విభావరి శనివారం ఘనంగా జరిగింది. చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ కళా దీక్షితుల కళావేదికపై మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కార్యక్రమం కొనసాగింది.అకాడమీ నిర్వాహకురాలు లావణ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు గాయనీ గాయకులు తెలుగు చిత్రసీమలోని మధురమైన పాత, కొత్త పాటలను ఆలపించి ప్రేక్షకులను అలరించారు. శ్యామ్‌సుందర్, శ్రీనివాస్‌రెడ్డి, రవితేజ, ప్రవీణ్, మన్నెం సింగ్, విశ్వప్రసాద్, రామ్, గిరి, సుధాశాస్త్రి, చిత్ర, సరిత, శైలజ, చంద్రకళ, రాథ్రేయి, పద్మ, శోభ తదితరులు తమ గాన ప్రతిభను ప్రదర్శించారు.కార్యక్రమానికి డాక్టర్ జానయ్య అధ్యక్షత వహించారు. ఎన్.కృష్ణమోహన్, బీజేపీ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రవి వర్మ తదితరులు అతిథులుగా హాజరయ్యారు.కళలను, కళాకారులను ప్రోత్సహిస్తూ ఇటువంటికార్యక్రమాలునిర్వహించడం అభినంద నీయమని వారు పేర్కొన్నారు.
గాయకుల ప్రదర్శనలకు సంగీతాభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమం అనంతరం పాల్గొన్న కళాకారులను నిర్వాహకులు అభినందించి సత్కరించారు

## ఆసియా క్రీడల పతక విజేత తరుణ్ మానేపల్లికి సన్మానం
## తెలంగాణ క్రీడా ప్రతిభకు ఆసియా వేదికపై మరో ఘనత



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 26:**
ఆసియా క్రీడలు--2026లో పురుషుల బ్యాడ్మింటన్ విభాగంలో కాంస్య పతకం సాధించి తెలంగాణతో పాటు దేశానికి గర్వకారణంగా నిలిచిన యువ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు తరుణ్ మానేపల్లిని తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (సాట్జీ) వైస్ చైర్‌పర్సన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ. సోనీబాలా దేవి, ఐఎఫ్ఎస్ శనివారం ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా డాక్టర్ సోనీబాలా దేవి మాట్లాడుతూ, ఆసియా క్రీడల్లో పతకం సాధించడం తరుణ్ మానేపల్లి కృషి, అంకితభావం, పట్టుదలకు నిదర్శనమని పేర్కొన్నారు. సరూర్‌నగర్ స్టేడియంలో తనశీ క్రీడా ప్రస్థానాన్ని ప్రారంభించిన తరుణ్, నేడు ఆసియా క్రీడల పతక విజేతగా ఎదిగి తెలంగాణకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం గర్వకారణమని అన్నారు.
తెలంగాణ యువ క్రీడాకారులు అంతర్జాతీయ వేదికలపై సాధిస్తున్న విజయాలు రాష్ట్రంలో ఉన్న అపారమైన క్రీడా ప్రతిభకు నిదర్శనమని ఆమె తెలిపారు. క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో మరింత రాణించేలా ప్రపంచ స్థాయి శిక్షణ, ఆధునిక క్రీడా మౌలిక వసతులు, అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలను అందించేందుకు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ నిరంతరం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా తరుణ్ మానేపల్లికి తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.

## అన్నమాచార్య కీర్తనలతో మార్మోగిన త్యాగరాయ గానసభ
## వాగ్గేయకారుల కీర్తనలు, భక్తి గీతాలతో ఆకట్టుకున్న గాయకులు




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 26:**
లలిత ప్రియ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో శనివారం చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ కళా లలిత కళావేదికపై అన్నమాచార్య కీర్తనలు, వాగ్గేయకారుల కీర్తనలు, భక్తి గీతాలతో సంగీత కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.
శ్రీ నేదునూరి శ్యామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ గాయనీ గాయకులు శ్రీ హృషీకేశ్, శ్రీమతి ఎం. కృష్ణవేణి, శ్రీమతి పి. ఉమాదేవి తమ గానంతో సంగీతాభిమానులను అలరించారు. భక్తిరసాన్ని పంచే కీర్తనలు, ఆధ్యాత్మిక గీతాలతో కార్యక్రమం ఆద్యంతం ఆహ్లాదకరంగా సాగింది.కళాకారులకు కీబోర్డుపై బి. సత్యదేవ్, తబలాపై పి. శివరామకృష్ణ సహకారం అందించారు. సంగీత ప్రియులు పెద్ద సంఖ్యలో హాజరై గాయనీ గాయకుల ప్రదర్శనలను ఆస్వాదించారు.

## ఏఎన్నార్--ఎస్పీబీ స్మృతిలో అలరించిన సినీ సంగీత విభావరి
## నవ హృదయ రాగం, శ్రీ గీతాలయ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 26:**
తెలుగు సినీ రంగంలో తమదైన ముద్ర వేసిన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, నటసామ్రాట్ డా. అక్కినేని నాగేశ్వరరావు, గానగంధర్వుడు, పద్మవిభూషణ్ డా. ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం స్మృతిలో నిర్వహించిన సినీ సంగీత విభావరి సంగీత ప్రియులను విశేషంగా అలరించింది.
నవ హృదయ రాగం, శ్రీ గీతాలయ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం చిక్కడపల్లిలోని
శ్రీ త్యాగరాయ గానసభ కళా సుబ్బారావు కళావేదికలో 'ఆర్కెస్ట్రా మీకే ఆర్కెస్ట్రా...' పేరుతో తెలుగు--హిందీసినీసంగీతవిభావరినిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సాగిన ఈ కార్యక్రమంలో కళాకారులు ఆలపించిన పలు మధుర సినీ గీతాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.
కార్యక్రమానికి ప్రముఖ గాయకుడు, స్వరకర్త డా. కొమాండూరి రామాచారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ప్రత్యేక ఆహ్వానితుడిగా శ్రీ చింతలపాటి మూర్తి పాల్గొన్నారు. సంగీతం తరతరాలను కలిపే గొప్ప సాధనమని, అక్కినేని నాగేశ్వరరావు, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వంటి మహనీయుల కళాసేవ చిరస్మరణీయమని వక్తలు పేర్కొన్నారు.ఏఎన్నార్ నటించిన చిత్రాల్లోని చిరస్మరణీయగీతాలతోపాటుఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఆలపించిన పలు మధుర గీతాలను కళాకారులు వినిపించడంతో సభా ప్రాంగణం సంగీతమయంగా మారింది. కార్యక్రమానికి సంగీతాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కళాకారులను అభినందించారు.







Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136